B.Com. - II Year - III & IV Semesters
Common core syllabus of
all A.P. Universities

CBCS




# BANKING THEORY AND PRACTICE

Dr. C. Brahmaiah
Md. Abdul Gaffar

BANKING THEORY AND PRACTICE
DR. C. BRAHMAIAH & MD. ABDUL GAFFAR

NATIONAL BANK FOR AGRICULTURE AND RURAL DEVELOPMENT




9 789353 826437

# బ్యాంకింగ్ సిద్ధాంతము మరియు ఆచరణ

# (Banking Theory and Practice)

B.Com, రెండవ సంవత్సరము సెమిస్టరు III మరియు IV

(ఆంధ్రప్రదేశ్ లో ని విశ్వ విద్యాలయాల్లో నూతన CBCS సిలబస్ ప్రకారం)

**డాక్టర్ చల్లా బ్రహ్మయ్య** M.Com., Ph.D.

Assistant Professor in Commerce

V.S.R Govt. Degree & P.G. College

Movva, Krishna Dt. A.P

**మహ్మద్ అబ్దుల్ గఫార్**M.Com.,M.B.A., (Ph.D.)

Assistant Professor in Commerce

V.S.R Govt. Degree & P.G. College

Movva, Krishna Dt. A.P

Sri Vijayalakshmi Offset Printers

Rajeev Gandhi Complex, Opp. Syndicate Bank, Bandar Road

Challapalli - 521126

సర్వ హక్కులు గ్రంథ కర్తలవి

ప్రథమ ముద్రణ : 2019

Copy right ©by VRL Publishers

ISBN No: 978-93-5382-643-7

<u>Copyright</u>

All rights reserved. No part of this Publication may be reproduced or copied In any material from including photocopying or storing it in any medium in from of graphics, electronic or mechanical Means and whether or not transient or incidental to some other use of this Publication without written permission of this copyright owner. Any breach of this will entail legal action and prosecution without further notice.

Price:` 150/-

# ముందుమాట

ఈ పుస్తకము మీ ముందు ఉంచినందుకు మాకు ఎంతో ఆనందంగా ఉంది. ఆంధ్రప్రదేశ్లో ఉన్న విశ్వవిద్యాలయాల నూతన CBCS సిలబస్ ప్రకారం వ్రాయబడినది. ఈ పుస్తకం విద్యార్థులకు ఎక్కువగా ఉపయోగపడాలని ఉద్దేశంతో ప్రతి అధ్యాయంలో తగినంత వివరణ, లఘు ప్రశ్నలు, దీర్ఘ సమాధాన ప్రశ్నలుమరియు ఉదాహరణలతో ఇవ్వడం జరిగింది.

ఈ పుస్తకం వ్రాయడంలో తన అమూల్యమైన సహాయ సహకారాలు అందించిన శ్రీ అనిల్ కుమార్ (కంప్యూటర్ సైన్సు విభాగం అధ్యాపకులు) గారికిమా ప్రత్యేక ధన్యవాదాలు.

విద్యార్థులకు ఉత్తమంగా ఉపయోగపడునట్లు ఈ పుస్తకం వెలువడడంలో తమ అమూల్యమైన సూచనలు సలహాలు అందించిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు మా కృతజ్ఞతలు మరియు ఎంతో శ్రద్ధతో సకాలంలో ఈ పుస్తక ముద్రణ గావించిన VRL publishers వారికి మా ధన్యవాదములు

మొవ్వ

**డా||చల్లా బ్రహ్మయ్య**
**మహ్మద్ అబ్దుల్ గఫార్**

# విషయసూచిక

## బ్యాంకింగ్ సిద్ధాంతము మరియు ఆచరణ

UNIT – I: **పరిచయం**

బ్యాంకు అర్థం మరియు నిర్వచనం, వాణిజ్య బ్యాంకుల విధులు, బ్యాంకుల రకాలు. కేంద్ర బ్యాంకింగ్ Vs. వాణిజ్య బ్యాంకులు

UNIT – II: **బ్యాంకింగ్ వ్యవస్థ**

యూనిట్ బ్యాంకింగ్, బ్రాంచి బ్యాంకింగ్, పెట్టుబడి బ్యాంకింగ్, బ్యాంకింగ్ లో నవకల్పనలు, E- బ్యాంకింగ్, ఆన్ లైన్ మరియు ఆఫ్ షోర్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఎల్ల వేళల, అన్ని ప్రదేశాల బ్యాంకింగ్, ATMs – RTGS.

**UNIT – III: బ్యాంకింగ్ అభివృద్ధి**

దేశీయ బ్యాంకర్లు, సహకార బ్యాంకింగ్, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, SIDBI, NABARD, EXIM బ్యాంకు.

**UNIT – IV: బ్యాంకరు మరియు ఖాతాదారు**

బ్యాంకరు మరియు ఖాతాదారు అర్థము మరియు నిర్వచనము, ఖాతాదారుల రకాలు. బ్యాంకరు మరియు ఖాతాదారు మధ్య గల సాదారణ మరియు ప్రత్యేక సంబంధం – KYC – ప్రామాణికాలు.

**UNIT – V: వసూలు బ్యాంకరు మరియు చెల్లింపు బ్యాంకరు**

వసూలు బ్యాంకరు భావనలు, విధులు మరియు భాద్యతలు విలువ నిమిత్తం పత్రం పొందిన వారిగా, కాలక్రమేణ holder, వసూలు బ్యాంకరు చట్ట రక్షణ, చెల్లింపు బ్యాంకరు భాద్యతలు, చెల్లింపు ముఖద్వారాలు ( Payment Gateways)

V

# INDEX


| S.NO. | CHAPTERS | PAGE NO. |
|---|---|---|
| | **UNIT – 1 పరిచయం** | |
| 1.1 పరిచయం | | 2 |
| 1.2 వాణిజ్య బ్యాంకింగ్ | | 3 |
| 1.3 వివిధ రకాల బ్యాంకులు | | 17 |
| 1.4 భారతీయ రిజర్వ్ బ్యాంకు | | 23 |
| 1.5 భారతీయ రిజర్వ్ బ్యాంకు అనుసరించే పరపతి నియంత్రణ పద్ధతులు | | 27 |
| | **UNIT – 2 బ్యాంకింగ్ వ్యవస్థ** | |
| 2.1యూనిట్ బ్యాంకింగ్ | | 36 |
| 2.2 బ్రాంచి బ్యాంకింగ్ | | 49 |
| 2.3 పెట్టుబడి బ్యాంకు | | 45 |
| 2.4 బ్యాంకింగ్ లో నవకల్పనలు | | 47 |
| 2.5 RTGS మరియు NEFT కుమధ్య గల వ్యత్యాసాలు | | 52 |
| 2.6 ఆఫ్ షోర్ బ్యాంకింగ్ | | 53 |

## UNIT – 3 బ్యాంకింగ్ అభివృద్ధి


3.1 దేశీయ బ్యాంకర్లు 56

3.2 సహకార బ్యాంకులు 60

3.3 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు 64

3.4 నాబార్డ్ లక్ష్యాలు మరియు విధులను 67

3.5 భారతీయ చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు 74

3.6 భారతీయ ఎగుమతి - దిగుమతి బ్యాంకు 77


## UNIT – 4 బ్యాంకరు మరియు ఖాతాదారు


4.1 బ్యాంకరు మరియు ఖాతాదారు మధ్యగల సాధారణ సంబంధము 83

4.2 బ్యాంకర్ మరియు ఖాతాదారు మధ్య గల ప్రత్యేక సంబంధం 87

4.3 బ్యాంకరుకు సంబంధించిన వివిధ ఖాతాదారులు 94

4.4 మైనర్ పేరుతో ఖాతాను తెరిచినప్పుడు బ్యాంకర్ తీసుకోవలసిన జాగ్రత్తలు 101

4.5 గా ర్నిషి ఆర్డరు 106

4.6 బ్యాంకర్ ఏ పరిస్థితులలో చెక్కులను అనాదరించవచ్చును 108

4.7 కస్టమర్ గురించి తెలుసుకో 111


## UNIT – 5 వసూలు బ్యాంకరు మరియు చెల్లింపు బ్యాంకరు


5.1 వసూలు బ్యాంకరు 116

5.2 వసూలు బ్యాంకరుకు గల చట్టబద్ధమైన రక్షణ 120

5.3 చెల్లింపు బ్యాంకరు 123

5.4 అన్యాక్రాంత యోగ్యత పత్రాల చట్టం 127

5.5 వివిధ రకాల ఎండార్స్ మెంట్ లు 129

5.6 బ్యాంకరు ఏ పరిస్థితులలో చెక్కులను అనాధరించవచ్చును 133

5.7 కాలక్రమ గ్రహీతకు ఉండే హక్కులు 135

5.8 **చెక్కును అనాదరించుట** 136

5.9 పేమెంట్ గేట్వే అను భావన 137

# UNIT – I

## పరిచయం

## 1.1. పరిచయం:

### బ్యాంకు అర్థం:

బ్యాంకింగ్ అనేది ఒక విశిష్టమైన వ్యాపారం ఉత్పాదక సంస్థల వస్తువులను ఉత్పత్తి చేసి అమ్మి లాభాలను సంపాదిస్తారు, వ్యాపార సంస్థలు వస్తువులను కొని, అమ్మి లాభాలను సమకూర్చుకుంటాయి, కానీ బ్యాంకులు వ్యాపారం చేసే సరుకు ద్రవ్యం పొదుపు చేసే వారి నుండి పొదుపురూపంలోఉన్న ద్రవ్యాన్ని కొని (వడ్డీ చెల్లించి)దానిని పెట్టుబడిగా ఉపయోగించేవారికి అమ్మడం అంటే రుణంగా ఇవ్వడం. ఇలాంటి ద్రవ్యంతో వ్యాపారం సాగించి లాభాలను సంపాదించే సంస్థలు బ్యాంకులు.

### బ్యాంకింగ్ పుట్టుక:

బ్యాంక్ అనే పదం మధ్యయుగంలో ఇటలీలోని వెనిస్ బ్యాంక్ ప్రారంభించినప్పుడే మొదటిసారిగా వాడుకలోకి వచ్చినది. క్రీస్తు శకం 1157 లో బ్యాంక్ ఆఫ్ వెనిస్ ప్రభుత్వరంగ సంస్థగా రూపుదిద్దుకొంది. తర్వాత 1694 లో ఇంగ్లండ్ దేశం లో బ్యాంకు అఫ్ ఇంగ్లండ్ ప్రారంభంచినపుడు ఆధునిక బ్యాంకింగ్ కు అంకురార్పణ జరిగింది.

### బ్యాంకు నిర్వచనం:

a. **బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం లోనే సెక్షన్ 5 (b)** బ్యాంకింగ్ ను ఈ క్రింది విధంగా నిర్వచించినది''ఖాతాదార్లు డిమాండ్ పై చెక్కు ద్వారా గాని డ్రాఫ్ట్ ద్వారా గాని మరేదైనా పత్రం ద్వారా గాని తిరిగి వారికి చెల్లించే షరతు మీద డిపాజిట్లు స్వీకరించి ఆ సొమ్మును రుణాలు ఇవ్వడానికి గాను పెట్టుబడి కోసం గాను ఉపయోగించడాన్ని బ్యాంకింగ్ వ్యాపారం అంటారు''

b. **క్రౌథర్ మహాశయుని ప్రకారం**"మిగులు ద్రవ్యం కలిగిన వ్యక్తులు లేదా సంస్థలు నుండి డిపాజిట్ల రూపంలో ద్రవ్యన్ని సేకరించి అవసరమైన వ్యక్తులకు గాని లేదా సంస్థలకు గాని రూణం రూపంలో అందజేసే వ్యక్తి లేదా సంస్థను బ్యాంక్ అని అంటారు"

c. **సేయర్స్ మహాశయుని ప్రకారం** "ఏ సంస్థ వద్ద గల డిపాజిట్లను తన ఖాతాదారుల రుణాలు వసూళ్ల మరియు చెల్లింపులు కోసం ఉపయోగిస్తారో ఆ సంస్థను బ్యాంక్ "అంటారు

**బ్యాంకు లక్షణాలు:**

a) ఇది పరపతిని సృష్టిస్తుంది

b) ఇది ద్రవ్యాన్ని డిపాజిట్ల రూపంలో స్వీకరించి అవసరమైనవారికి రుణాల రూపంలో అందజేస్తుంది

c) చెక్కుల పద్ధతిని ప్రవేశపెట్టి డిపాజిట్లను నగదు లోకి వ్యక్తుల మధ్య మార్పు చేస్తుంది

d) ఇది లాభాన్ని ఆర్జించాలనే ధ్యేయ్యం తో స్థాపితమైన వాణిజ్య సంస్థ

e) ఇది డిమాండ్ డిపాజిట్లను సృష్టించి చెల్లింపులు మార్పిడికి సహాయకారిగా వ్యవహారిస్తుంది

## 1.2. వాణిజ్య బ్యాంకుల విధులు:

**పరిచయం:**

బ్యాంకులు ఆర్థిక సంస్థలు దేశ ఆర్థిక ప్రగతికి బ్యాంకులు పునాది లాంటివి ఆధునిక ఆర్థిక వ్యవస్థలో బ్యాంకులు ముఖ్యమైన పాత్ర నిర్వహిస్తున్నాయి. వర్తక

వాణిజ్య పరిశ్రమల అభివృద్ధికి అవి ఇతోధికంగా తోడ్పడుతున్నాయి. దేశ సౌభాగ్యానికి ఆర్థిక పురోగతికి, సంక్షేమానికి బ్యాంకులు పట్టుకొమ్మలు. ఇవి ఎన్నో రకాల విధులను నిర్వహిస్తున్నాయి. ఎన్నో తరహా సేవలను అందిస్తున్నాయి అంతేకాకుండా ఈనాడు బ్యాంకింగ్ వ్యవస్థ లో ఎన్నో మార్పులు వస్తున్నాయి మారుతున్న సామాజిక వ్యవస్థకు అనుగుణంగా బ్యాంకింగ్ వ్యవస్థలో అనుక్షణం మార్పులు వస్తున్నాయి. అందుచే బ్యాంకు లేదా బ్యాంకింగ్ అనే పదాన్ని సమగ్రంగా నిర్వహించడం చాలా కష్టం. చాలామంది శాస్త్రవేత్తలు వేరు వేరు నిర్వచనాలను ఇచ్చినారు. బ్యాంకింగ్ వ్యాపారంచేయు సంస్థలను స్థూలంగా బ్యాంక్ అంటారు

**వాణిజ్య బ్యాంకులు విధులు**:

దేశంలోని అన్ని రకాల బ్యాంకులలో వాణిజ్య బ్యాంకులు ప్రధానమైనది. వీటిని "జాయింట్ స్టాక్ బ్యాంకులు' అని 'డిపాజిట్ బ్యాంకులు' అని కూడా అంటారు. వాణిజ్య బ్యాంకులు నిర్వహించే వివిధ విధులు ద్వారా వాటి ప్రాముఖ్యతను తెలుసుకోవచ్చు.

వాణిజ్య బ్యాంకు నిర్వహించే విధులను స్థూలంగా రెండు రకాలుగా విభజించవచ్చును అవి.

1 ప్రాథమిక విధులు

2 అనుషంగిక విధులు లేదా సేవలు

## I. ప్రాథమిక విధులు

ప్రజల నుండి డిపాజిట్లను స్వీకరించడం అవసరమైన వారికి రుణాలు ఇవ్వడం ద్రవ్యమును సృష్టించడం బ్యాంకు యొక్క ప్రధానమైన విధులు. వాటిని క్రింద వివరించడమైనది.




a. **డిపాజిట్లును స్వీకరించడం:**

బ్యాంకు ప్రజలు లేదా వర్తకులు వద్ద మిగులు డబ్బును డిపాజిట్ల రూపంలో స్వీకరించి తిరిగి అ సొమ్మును పరపతి రూపంలో ఎక్కువ వడ్డీకి అవసరమైన వ్యక్తులకుఅందజేసి వాటి ద్వార లాభం సంపాదించడానికి ప్రయత్నిస్తుంది. అయితే సంఘంలోని అన్ని వర్గాల వ్యక్తుల నుండి వారి శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా డిపాజిట్లు సేకరించేందుకు బ్యాంకులు వివిధ రకాల డిపాజిట్ ఖాతాలను నిర్వహిస్తాయి. అవి

i. **ఫిక్స్ డ్ డిపాజిట్ ఖాతాలు:**

వీటిని టర్మ్ డిపాజిట్ లేదా టైండిపాజిట్లు అని కూడా అంటారు. నిర్ణీత కాలము ముగిసిన వెంటనే తిరిగి చెల్లించే

డిపాజిట్ లను ఫిక్స్ డ్ డిపాజిట్ అంటారు. డిపాజిట్ దారుల ఇష్టం పై మూడు నెలలు, ఆరు నెలలు ఒక సంవత్సరం లేదా ఇంకా ఎక్కువ కాలానికి చేయబడుతుంటాయి. ఈ డిపాజిట్లు నుంచి సొమ్మును నిర్ణీత కాలం పూర్తయిన తర్వాతనే తిరిగి తీసుకోవడానికి వీలు ఉంటుంది. అయితే ఈ డిపాజిట్ ను సెక్యూరిటీ గా వుంచి బ్యాంకు నుంచి అవసరమైతే అప్పు ను కూడా తీసుకోవచ్చు. బ్యాంకులకు ఫిక్స్ డ్ డిపాజిట్లు ఎక్కువగా ఉపయోగకరంగా ఉంటాయి కాబట్టి బ్యాంకులు వాటిమీద ఎక్కువ వడ్డీని చెల్లిస్తాయి. కాలపరిమితి ఎక్కువైనకొద్దీ వడ్డీ రేటు కూడా ఎక్కువగా ఉంటుంది. ఉదాహరణకు ఫిక్స్ డ్ డిపాజిట్ ఒక సంవత్సరానికి వేస్తే పది శాతం వడ్డీని మూడు సంవత్సరాలకు వేస్తే 15 శాతం అధిక వడ్డీని ఇవ్వవచ్చును. వడ్డీని పొందాలనుకునే వారికి ఫిక్స్ డ్ డిపాజిట్ అనుకూలంగా ఉంటాయి.

ii. **కరెంటు డిపాజిట్లు:**వీటిని డిమాండ్ డిపాజిట్లు లేదా కరెంటు ఖాతాలు అని కూడా పిలుస్తారు. ప్రతిరోజు ఎన్నోసార్లు బ్యాంకులో డబ్బులు డిపాజిట్ చేసి మరియు ఎన్నోసార్లు విత్ డ్రా చేసే వర్తకులు ఈ కరెంట్ ఖాతాలును తెరుస్తున్నారు. సొమ్మును తిరిగి తీసుకోవడంలో ఏ విధమైన ఆంక్షలు ఉండవు అందువల్ల ఈ డిపాజిట్లపై బ్యాంకులు వడ్డీ ని చెల్లించవు. ఈ డిపాజిట్లు వ్యాపారస్తులకు వారి వ్యాపారాలు చేయడానికి ఎక్కువగా ఉపయోగకరంగా ఉంటాయి. ఈ ఖాతాదారులు సరైన హామీ ఇస్తే

ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం కూడా దొరుకుతుంది. జపాన్, బ్రిటన్, అమెరికా దేశాలలో కరెంటు డిపాజిట్లు ఎక్కువగా ఉంటాయి.

iii. **సేవింగ్ డిపాజిట్ ఖాతాలు:** ప్రజల లో పొదుపు అలవాట్లు పెంపొందించడం కోసం ఈ డిపాజిట్లు ప్రవేశపెట్టబడినవి. వృత్తిదారులకు ఉద్యోగస్తులకు చిన్న చిన్న వర్తకులకు తక్కువ రాబడి గల వ్యక్తులకు ఈ డిపాజిట్లు చాలా అనుకూలంగా ఉంటుయి. ఈ డిపాజిట్లలో చిన్న చిన్న మొత్తాలలో సొమ్మును ఎప్పుడైన చేయవచ్చును అయితే సొమ్మును తిరిగి తీసుకోవడంలో కొన్ని అంక్షలు ఉంటాయి. ఉదాహరణకు ఒక నెలకు కొంత గరిష్ట మొత్తాన్ని మించకుండా సొమ్ము తీసుకోవలెను. ఈ డిపాజిట్లపై బ్యాంకులు 5 శాతం వడ్డీని చెల్లిస్తాయి. సేవింగ్ ఖాతాలు వలన ప్రజలకు బ్యాంకులకు, దేశానికి ఎంతో మేలు కలుగుతుంది. సేవింగ్ డిపాజిట్ల లో రెండు రకాలు ఉన్నాయి. అవి.

1 చెక్కువసతి కలిగిన డిపాజిట్లు.

2 చెక్కు వసతి లేని డిపాజిట్లు.

iv. **రికరింగ్ డిపాజిట్ ఖాతాలు:** తక్కువ ఆదాయాన్ని పొందేవారు చిన్న మొత్తాలను పొదుపు చేసేందుకు ఈ డిపాజిట్లు చాలా అనుకూలం, ఈ డిపాజిట్లలో కొంత కాల వ్యవధిలో (ప్రతి వారానికి గాని లేదా ప్రతి నెలకు గాని) నిర్ణయించిన మొత్తాలలో నిర్ణీత కాలము పూర్తయ్యేవరకు సొమ్ము జమ చేస్తూ ఉండాలి నిర్ణీత కాలం పూర్తి అవగానే వడ్డీతో సహా మొత్తం సొమ్ము

డిపాజిట్ దారులకు తిరిగి చెల్లించబడుతుంది. ఈ డిపాజిట్లపై వడ్డీ రేటు సేవిం గ్స్ డిపాజిట్ లలో కంటే ఎక్కువగా ఉంటుంది.

v. **Home సేఫ్ అకౌంట్:** ప్రజల లో పొదుపు అలవాట్లను పెంపొందించే లక్ష్యంతో రూపొందించిన మరొక పథకం home సేఫ్ అకౌంట్. ఈ పథకం కింద డిపాజిట్ దారుడికి ఒక పెట్టె (safe ) ఇవ్వబడుతుంది. అ పెట్టను డిపాజిట్ దారుడు తన ఇంటిలో ఉంచి తన చిన్నపొదుపు మొత్తాలను అందులో వేయవలెను. కాలానుగుణంగా ఆ పెట్టె ను బ్యాంకు వద్దకు తీసుకు వెళితే బ్యాంకు వారు అందులోని సోమ్మును తీసుకొనిడిపాజిట్ దారిని ఖాతాలోజమ చేస్తుంది.

పై ఐదు రకాల డిపాజి ట్లే కాక వివిధ వృత్తులు అభిలాషలు గల ప్రజల నుండి డిపాజిట్లు ఆకర్షించేందుకు వివిధ బ్యాంకులు వివిధ రకాల పథకాలను ప్రవేశపెడుతున్నాయి. కల్పతరువు డిపాజిట్లు, సంక్షేమ డిపాజిట్లు, కిడ్డి బ్యాంకు డిపాజిట్లు, గృహలక్ష్మి డిపాజిట్లు, పెన్షన్ ఆధారిత డిపాజిట్లు మొదలైన డిపాజిట్ పథకాలను బ్యాంకులు ప్రవేశపెట్టి నిద్రానంగా ఉన్న పొదుపు మొత్తాలను సమీకరిస్తున్నారు.

## B. ఋణాలు మంజూరు చేయడం:

వివిధ రూపాలలో పరపతిని మంజూరు చేయడం వాణిజ్య బ్యాంకుల మరో ప్రాథమిక విధి ప్రజల నుంచి డిపాజిట్ల రూపంలో సేకరించిన సొమ్మును పారిశ్రామిక, వ్యాపార, వ్యవసాయ రంగాలలోని ప్రజలకు, సంస్థలకు ఋణాలుగా, అడ్వాన్సుగా బ్యాంకులు

ఇస్తాయి. ప్రతి బ్యాంకు కనిష్ట రిజర్వ్ నిల్వలను రిజర్వ్ బ్యాంకు వద్ద డిపాజిట్ చేసిన తర్వాత మిగిలిన మొత్తాన్ని రుణాల రూపంలో అందజేస్తుంది. వివిధ రకాల రుణాలు ఈ క్రింద చర్చించడమైనది.

1. **ప్రత్యక్ష రుణాలు( లోన్స్):**

సెక్యూరిటీ ల మీద, బంగారం, వెండి, స్థిర, చరాస్తుల మీద బ్యాంకులు రుణాలు, అడ్వాన్సు ఇస్తాయి. కొన్ని సమయాలలో వ్యక్తిగత హామీల మీద కూడా రుణాలను ఇస్తాయి. రుణాల మీద వడ్డీ రేటు ఎక్కువగా ఉంటుంది. వాణిజ్య బ్యాంకులు స్వల్పకాలానికి మాత్రమే రుణాలు ఇవ్వగలవు.అవి దీర్ఘ కాలానికి రుణాలను ఇవ్వ లేవు. బ్యాంకుల ఆదాయం రుణాలు అడ్వాన్సులు మీద ఆధారపడి ఉంటుంది. బ్యాంకు ఎంత ఎక్కువగా రుణాలు మంజూరు చేస్తే అంత ఎక్కువగా లాభం సంపాదించ గలుగుతుంది.

౨. **పిలుపు ద్రవ్య రుణం:**

కోరిన వెంటనే తిరిగి చెల్లించే షరతు పైన ఒక బ్యాంకు మరొక బ్యాంకుకు ఇచ్చే రుణం ను 'పిలుపుద్రవ్యం' అంటారు. రుణం కేవలం ఒక రోజు నుండి 14 రోజులు వరకు మాత్రమే మంజూరు చేయవచ్చు. బ్యాంకరు ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు వసూలు చేసుకుంటాడు. ఈ రుణాన్ని ఇతర బ్యాంకులు మరియు ద్రవ్య సంస్థలకు మాత్రమే అందజేయబడుతుంది.

**3. ఓవర్ డ్రాఫ్ట్ లు :**

బ్యాంకులు వ్యాపారస్తులకు పెట్టుబడిదారులకు ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం కల్పించడం ద్వారా రుణాన్ని ఇస్తాయి. ఓవర్ డ్రాఫ్ట్ అంటే ఒక ఖాతాదారుడు తన ఖాతాలో ఉన్నసొమ్ము నిల్వ కంటే ఎక్కువ మొత్తాన్ని తీసుకునే సౌకర్యం ఉంటుంది. ఇది తీసుకున్న కాలానికి తీసుకున్న మొత్తానికి వడ్డీ చేల్లిస్తే సరిపోతుంది ఇలా ఎక్కువ తీసుకున్న మొత్తం మీద ఆ తేదీ నుంచి ఖాతాదారు వడ్డీని బ్యాంకు కు చెల్లించాలి. ఓవర్ డ్రాఫ్ట్  పరపతిని వస్తువుల సెక్యూరిటీ మీద గాని, వ్యక్తిగత సెక్యూరిటీ మీద గాని బ్యాంకులు మంజూరు చేస్తాయి. సాధారణంగా కరెంట్ ఖాతా దారులకు ఈ సౌకర్యం కల్పించడం జరుగుతుంది.

**4. క్యాష్ క్రెడిట్:**

వర్తకులు సాధారణంగా క్యాష్ క్రెడిట్ రూపంలో బ్యాంకుల నుంచి రుణ సహాయం పొందుతారు వ్యాపారస్తుల పేరిట ఒక కరెంట్ ఖాతా తెరచి అందులో అంగీకరించిన రుణమొత్తాన్ని క్రెడిట్ చేస్తారు. ఆ ఖాతా మీద అప్పు దారు నిర్ణీతమైన మొత్తానికి సొమ్మును స్వీకరించవచ్చును. ఆ సొమ్మును ఒకేసారి గాని లేదా అవసరం ఉన్నప్పుడు గాని స్వీకరించవచ్చు. వాస్తవంగా తీసుకున్న మొత్తం పైన వడ్డీ విధించడం జరుగుతుంది. అందుచే వ్యాపారస్తులు పెద్ద మొత్తాలను ఒకేసారి తీసుకోరు. తమకు అవసరమైన సందర్భాలలో తీసుకుంటారు. ఈ రకం అప్పు ఇచ్చేటప్పుడు బ్యాంక్ సరుకును గాని, ఇతర ఆస్తినిగాని హామీ

కోరుతుంది. మొదట స్కాట్లండులో ప్రవేశపెట్టిన తర్వాత ఈ అప్పు పద్ధతి మనదేశంలో ఎంతో ప్రాచుర్యంలో ఉంది.

**5. వినిమయ బిల్లులను డిస్కౌంట్ చేయడం:**

ఈనాటి వ్యాపారం పరపతి మీద ఆధారపడి ఉన్నది. పరపతి సాధనాలలో హుండీలు ప్రధానమైనవి. పరపతి వ్యవహారం జరిగినప్పుడు అమ్మకందారు వ్యవహారం తాలూకు నగదు గడువు తేదీన చెల్లించవలసిందని కొనుగోలు దారు పై " హుండీ " అనే పత్రాన్ని వ్రాస్తాడు దీనిని కొనుగోలుదారు అంగీకరించినట్లు సంతకం చేసి అమ్మకందారునికి పంపుతాడు గడువు తేదీన అమ్మకందారు ఈ హుండీని ఇచ్చికొనుగోలుదారు నుండి సొమ్ము వసూలు చేస్తాడు.

గడువు తేదీ వరకు ఆగనవసరం లేకుండా కూడా బ్యాంకులు వద్ద హుండీలను లేదా వ్యాపార బిల్లులను డిస్కౌంట్ చేయుట ద్వారా వ్యాపారస్తులకు రుణాలు ఇస్తాయి. వ్యాపారస్తులు తమకు రావలసిన సొమ్ము తాలూకు వర్తక బిల్లులను బ్యాంకులకు అప్పగించి సొమ్మును ముందుగా తీసుకోవచ్చు. ఇలాంటి బిల్లులపై బ్యాంకులు వడ్డీ కింద కొంత మొత్తాన్ని మినహాయించుకొని మిగిలిన సొమ్మును వ్యాపారస్తులకు వెంటనే చెల్లిస్తాయి. దీనినే హుండీ ని డిస్కౌంట్ చేయడం అంటారు. గడువు తేదీన హుండీని అంగీకరించిన వ్యక్తి నుంచి బ్యాంక్ పూర్తి మొత్తాన్ని వసూలు చేసుకుంటుంది. అతను చెల్లించకపోతే హుండీని ఎవరు

డిస్కౌంట్ చేసుకున్నారు ఆ వ్యక్తి హుండీ పూర్తిమొత్తాన్నిబ్యాంకుకు చెల్లించాలి.

6. **కాల పరిమితి రుణాలు**:

బ్యాంకులు ఖాతాదారుల అవసరాలను బట్టి మూడు రకాల రుణాలను మంజూరు చేస్తాయి. అవి స్వల్పకాలిక, మధ్యకాలిక మరియు దీర్ఘకాలిక రుణాలు. గృహనిర్మాణానికి, మన్నికగల వినియోగ వస్తువులు కొనడానికి బ్యాంకులు రుణాలనిస్తాయి.

C. **ద్రవ్య మును సృష్టించుట:**

రుణాలను ఇచ్చేవారికి (డిపాజిటర్లకు), రుణాలు తీసుకునే వారికి మధ్యవర్తి గా పనిచేసే బ్యాంకులు ద్రవ్యాన్నిఉత్పత్తి చేస్తాయి. అందువల్ల బ్యాంకులు ద్రవ్యాన్ని ఒకరి నుండి మరొకరికి మార్చే సమస్థ లే కాకుండా ద్రవ్యాన్ని సృష్టించగల సమస్థలని ఆర్. ఎస్. సేయర్స్ అంటాడు. దేశంలో చలామణిలో ఉండే ద్రవ్య ము లోఎక్కువ భాగం బ్యాంకులు సృష్టించిన ద్రవ్యమే ఈ శక్తి బ్యాంకులకు లేకపోతే వాటి యేడల ప్రజలకు ఆసక్తి ఉండేది కాదు.

D. **చెక్కు విధానాన్ని ప్రోత్సహించడం:**

ఖాతాదారులకు చెక్ బుక్ సౌకర్యాన్ని కల్పించి బ్యాంకులు వ్యాపార ప్రపంచంలో చెల్లింపుల సౌకర్యాన్ని సులభతరం చేశాయి. దృవ్య మార్కెట్లు లో చెక్కుఎంతో అభివృద్ధి చెందిన పత్రంగా పేర్కొనవచ్చు. ఆధునిక ప్రపంచంలో నగదు కంటే ఎక్కువ చెల్లింపులు చెక్కు ద్వారానే జరుగుతున్నాయి చెక్కుల పద్ధతిని ప్రవేశ పెట్టడం ద్వారా సౌకర్యవంతమైన చెల్లింపుల విధానాన్ని బ్యాంకులు

ప్రవేశపెట్టినాయి. ద్రవ్యాన్ని ఒక స్థలం నుండి మరొక స్థలానికి, ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి సులభంగా తరలించే సౌకర్యాన్ని బ్యాంకులు కలగజేస్తాయి.

## II. అనుషంగిక విధులు లేదా సేవలు:

ఖాతాదారుల నుంచి డిపాజిట్లను స్వీకరించడం ఉత్పాదక కార్యకలాపాలకు రుణాలను మంజూరు చేయడం బ్యాంకుల యొక్క ప్రాథమిక విధులు. ఈ విధులతోపాటు బ్యాంకులు అనేక ఇతర ఉపయోగకరమైన సేవలను ఖాతాదారులకు ప్రజలకు అందిస్తాయి. వీటిని బ్యాంకుల అనుషంగిక విధులు లేదా సేవలు అంటారు. అనుషంగిక సేవలను మూడు రకాలుగా విభజించవచ్చును అవి

1 ఏజెన్సీ సేవలు

2. సాధారణ సేవలు

3. నూతన సేవలు

### A. ఏజెన్సీ సేవలు:

ఈ సేవలు బ్యాంకులు ప్రాథమిక విధులు నిర్వహణ వలన ఏర్పడతాయి. ఈ సేవలు నిర్వహించేటప్పుడు బ్యాంకులు ఖాతాదారుల ప్రతినిధులుగా వ్యవహరిస్తాయి.

- **ఏజెంట్లుగా వ్యవహరించడం**: బ్యాంకులు ఖాతాదారుల ఏజెంట్లుగా కరస్పాండెంట్లుగా, ప్రతినిధులుగా వ్యవహరిస్తాయి.

- **చెక్కులను వసూలుచేయడం**: ఖాతాదారుల తాలూకు చెక్కులను, హుండీలను వసూలు చేసి వారి ఖాతాల్లో జమకడతాయి.
- **సెక్యూరిటీల వ్యవహారాలను చూడడం** : ఖాతాదారుల తరపున కంపెనీ వాటాలు, డిబెంచర్లు, బాండ్లు మొదలైన వాటిని బ్యాంకుల వద్ద ఉంచిన యెడల బ్యాంకులు వాటిపై రావల్సిన డివిడెండ్ ను , వడ్డీని, ఆదాయాలను వసూలు చేసి వారి ఖాతాల్లో జమకడతాయి. వాటాలు, డిబెంచర్లు కొనడం, అమ్మడంలో అనుభవజ్ఞానం లేని ఖాతాదారులకు బ్యాంకులు వాటిని కొనడం అమ్మడం చేస్తాయి.
- **బీమాప్రీ మియంలు లేదా చందాలు లేదా బిల్లులు చెల్లించడం**: ఖాతాదారుల తరపున బీమా ప్రీమియంలు, క్లబ్ చందాలు, టెలిఫోన్ బిల్లులు మొదలైన వాటిని నిర్ణీతకాలంలో చెల్లించ వలసినదిగా బ్యాంకులను ఆదేశిస్తే వాటిని బ్యాంకులు ఆసమయంలో చెల్లిస్తాయి. ఈవిధంగా చెల్లించిన సోమ్మును ఖాతాదారుల ఖాతాలలో ఖర్చుగా వ్రాస్తాయి.తమ ఖాతాదారులకు ఆదాయపు పన్ను ప్రణాళికలు రూపొందిస్తాయి.

B. **సాధారణ ప్రజా ఉపయోగ సేవలు**: వాణిజ్య బ్యాంకులు ఏజెన్సీ విధులతో పాటు ఈ క్రింది సాధారణ ఉపయోగత విధులను కూడా తమ ఖాతాదారుల తరపున నిర్వహిస్తాయి.

i. **విలువైన వస్తువుల భద్రతా ఏర్పాట్లు:**విలువైన వస్తువులు ఆభరణాలు మరియు పత్రాలను దాచుకొనుట కై సేఫ్ డిపాజిట్ లాకర్ల సౌకర్యం కల్గిస్తాయి.

ii. **నగదు బదిలీ సౌకర్యం** : దేశంలో ఒక చోట నుండి మరొక చోటికి, అలాగే ఒక దేశం నుంచి మరో దేశానికి డబ్బులు బదిలీ చేయడానికి బ్యాంకులు డ్రాఫ్ట్ ఇస్తాయి. ఈడ్రాఫ్ట్ ద్వారా ఎంత మొత్తమైనా భద్రంగా చౌకగా బదిలీ చేయవచ్చును.

iii. **పరపతి లేఖలను జారీ చేయడం**: ఖాతాదారులకు పరపతి లేఖలను జారీ చేస్తాయి వీటి ఆధారంగా ఖాతాదారులు అరువుపై వస్తువులను ఎగుమతి దిగుమతి చేసుకోగలరు ఈ విధంగా విదేశీ వర్తకానికి సహాయపడుతుంది.

iv. **ప్రయాణికులు చెక్కులు:** ప్రయాణికులకు చెక్కులను ఇస్తాయి. ఇందువల్ల ప్రయాణాల్లో పెద్ద మొత్తంలో నగదు తీసుకు వెళ్ళ వలసిన అవసరం ఉండదు.

v. **వ్యాపార సమాచారాన్ని అందజేయడం**: వర్తక, వాణిజ్య, వ్యాపార పనులకు సంబంధించిన సమాచారాన్ని గణాంక వివరాలను సేకరించి ఖాతాదారులకు తెలియపరుస్తాయి. ఈ సమాచారం వ్యాపార అభివృద్ధికి తోడ్పడుతుంది. దీనివలన ఆర్థిక పరిస్థితులను పూర్తిగా అవగాహన చేసుకోవడానికి ఖాతాదారులకు వీలు కలుగుతుంది.

vi. **విదేశీ వ్యవహారాల లో సహాయపడుట:** బ్యాంకులు విదేశీ మారకద్రవ్యాన్ని కొనడం అమ్మడం చేస్తాయి. విదేశీ వ్యాపార

వ్యవహారాలలో ఖాతాదారులకు ఎన్నో విధాలుగా తోడ్పడుతున్నాయి. దేశ విదేశాల్లో వస్తువులు, మార్కెట్ కు సంబంధించిన ప్రత్యేక నివేదికలను రూపొందించి వాణిజ్యవేత్తల కు అందిస్తున్నాయి.

vii. **చందా పూచీ ఇవ్వడం:** ప్రభుత్వం, పబ్లిక్ సంస్థలు కార్పొరేషన్లు జారీ చేసే సెక్యూరిటీలకు, రుణ పత్రాలు బ్యాంకులు చందాపూచీ కై బాధ్యత తీసుకుంటాయి. జాయింట్ స్టాక్ కంపెనీలు వాటాలను డిబెంచర్లను కమిషన్ పై గాని, చందా పూచీ పై గాని, అమ్మిపెడతాయి.

C. **నూతన సేవలు**: డిపాజిట్లు స్వీకరించడం, రుణాలను ఇవ్వడమే కాక ఆధునిక కాలంలో బ్యాంకులు వివిధ రకాల సేవలను అందిస్తున్నాయి. అవి

i. **కౌంటర్ సర్వీస్:** పూర్తిస్థాయిలో బ్రాంచ్ ని స్థాపించడం లాభదాయకం కాని చోట్ల, అయితే బ్యాంకింగ్ సేవలు అందించవలసిన అవసరమున్నసంస సంస్థలలో బ్యాంకులు కౌంటర్ సేవలను అందిస్తున్నాయి. ఈ ఎక్స్ టెన్షన్ కౌంటరు లో డబ్బు డిపాజిట్ చేయవచ్చు, విత్ డ్రా చేయవచ్చు ఇట్లాంటి సేవలు విద్యా సంస్థల లో ఎక్కువగా అందిస్తున్నారు.

ii. **మొబైల్ బ్యాంకింగ్:** మారుమూల గ్రామాలలో బ్యాంకింగ్ సేవలు అందించడానికి కార్లను బ్యాంకులు వినియోగిస్తున్నాయి. ఒక కారులో ఒకరు లేదా ఇద్దరు

గుమస్తాలు నిర్ణీత రోజులలో గ్రామానికి వెళ్లి డిపాజిట్లు సేకరించుట, రుణాలు మంజూరు చేయడం చేస్తారు.

## 1.3. వివిధ రకాల బ్యాంకులు:

పరిచయం: ఆధునిక కాలంలో బ్యాంకింగ్ వ్యవహారాలను నిర్వహించడానికి గాను వివిధ రకాల బ్యాంకులను మనం గమనిస్తున్నాం. ఆయా బ్యాంకులు నిర్వహించే కార్యకలాపాలు, బ్యాంకులు చేసే విధులను ,యజమాన్య తను బట్టి బ్యాంకులను వివిధ రకాల బ్యాంకులుగా విభజించగలం.

1. **వాణిజ్య బ్యాంకులు**: ఇవి ప్రజల నుండి విభిన్న రకాల డిపాజిట్లను స్వీకరిస్తాయి. బ్యాంకులు సేకరించిన డిపాజిట్లు స్వల్ప కాల వ్యవధికి కావడం వలన అవి వర్తకులకు, వాణిజ్యవేత్తల కు, వారి అవసరాలకు సరిపడా ఆర్థిక వనరులను స్వల్పకాల రుణాల ద్వారా మంజూరు చేయుచున్నారు. భారతదేశం ఎక్కువ శాతం బ్యాంకులు ప్రభుత్వ రంగ పరంగా ఉన్నాయి. ఉదాహరణకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రాబ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ మొదలగునవి.
2. **పారిశ్రామిక బ్యాంకులు:** మధ్య కాల, దీర్ఘకాల రుణాలను మంజూరు చేసిన బ్యాంకులను, పారిశ్రామిక బ్యాంకులు లేదా పెట్టుబడి బ్యాంకు అని అందురు. నిజానికి దీర్ఘకాల అవసరాలకు, వాణిజ్య బ్యాంకులు నగదును సరఫరా చేయలేదు. అందువలన ప్రత్యేక బ్యాంకులు, పెట్టుబడి బ్యాంకుల ఆవిర్భవించినవి.

**పారిశ్రామిక బ్యాంకుల యొక్క ప్రధాన విధులు**

- దీర్ఘ కాలానికి డిపాజిట్లను స్వీకరించుట.
- భారీ యంత్రాలు కొనుగోలు చేయుటకు, కర్మాగారం నిర్మించుటకు, అవసరమైన ధనమును దీర్ఘకాలిక రుణాలుగా మంజూరు చేయుట.
- పారిశ్రామిక సంస్థల యొక్క వాటాలను అమ్ముట మరియు వారి యొక్క వాటాలను అమ్ముతున్న ప్రక్రియలో పూచిదారునిగా వ్యవహరించుట.
- దేశ ఆర్థిక సమాచారమును పారిశ్రామికవేత్తలకు అందించుట.

పారిశ్రామిక బ్యాంకులు దీర్ఘకాలిక మూలధన అవసరాలను తీరుస్తాయి. అవి కొత్త పారిశ్రామిక యూనిట్లు కూడా అభివృద్ధి చేస్తాయి. ఆ బ్యాంకులు పరిశ్రమలు సమర్థవంతంగా పని చేయడానికి ఆర్థిక సహాయం అందివ్వడమే కాకుండా సాంకేతిక నిర్వహణ, మార్గదర్శక సూత్రాలను కూడా సమకూరుస్తున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలలో ముఖ్యంగా జర్మనీ, అమెరికా దేశాలలో ఈ బ్యాంకులు ఎంతో ప్రాముఖ్యాన్ని పొందుతున్నాయి. ఉదాహరణకు IFCI, IDBI, ICICI మొదలగునవి.

3. **వ్యవసాయక బ్యాంకులు:**వాణిజ్య బ్యాంకులు, పారిశ్రామిక బ్యాంకులు, వ్యవసాయదారు ల ఆర్థిక అవసరాలను తీర్చలేకపోతున్నాయి. వ్యవసాయానికి, స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు రెండు అవసరమవుతున్నాయి. సహకార బ్యాంకులు స్వల్పకాలిక రుణాలు సమకూరుస్తున్నాయి. భూమి, తనఖా బ్యాంకులు దీర్ఘకాలికరుణాలను సమకూరుస్తున్నాయి. వ్యవసాయదారులకు విత్తనాలు, రసాయనిక ఎరువులు మొదలైనవి కొనుక్కోవడానికి స్వల్పకాలిక రుణాలు అవసరం. బావులు

తప్పడం, క్షేత్ర యంత్రాంగాన్ని కొనుగోలు చేయడం, శాశ్వత స్వభావం గల పరికరాలను వంటి వాటి ఏర్పాటు చేసుకోవడానికి దీర్ఘకాలిక రుణాలు అవసరం. భూమి హామీ మీద వారికి దీర్ఘకాలిక రుణాలను ఇస్తారు. ఈ బ్యాంకులు ప్రధానంగా భూమి అభివృద్ధి పనులకు రుణాలను సమకూరుస్తున్నాయి. కాబట్టి వీటిని భూమి అభివృద్ధి బ్యాంకులు అని కూడా పిలుస్తారు.ఈ బ్యాంకులు ప్రభుత్వము నుండి నిధులు తీసుకోవచ్చు. బాండ్లు డిబెంచర్లు జారీ చేయడం ద్వారా అవి మూలధనాన్ని పెంచుకోవచ్చు. ఈ బ్యాంకులు ఇండియా, జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో ప్రాముఖ్యాన్ని పొందినాయి.

4. **సహకార బ్యాంకులు:** ఈ బ్యాంకులు సభ్యులకు సులభ వాయిదా ల్లో పరపతిని సప్లయి చేయడానికి రూపొందించబడ్డాయి. వీటి కార్యకలాపాలలోలాభం ఉద్దేశం ఉండదు. ఇవి వ్యవసాయ దారుల నుంచి డిపాజిట్లను ఆకర్షిస్తాయి. అవసరమైన వ్యవసాయదారులకు, చిన్న తరహా పారిశ్రామిక యూనిట్ల కు ఇవి సౌకర్యాలను సమకూరుస్తున్నాయి. భారతదేశంలో రాష్ట్రస్థాయి లో రాష్ట్ర సహకార బ్యాంకులు, జిల్లాస్థాయిలో కేంద్ర సహకార బ్యాంకు, గ్రామీణ స్థాయిలో ప్రాథమిక సహకార సంఘాలు ఉన్నాయి. భారతదేశంలో వ్యవసాయ క విత్తం సమకూర్చడంలో సహకార బ్యాంకులు ప్రముఖమైన బాధ్యత వహిస్తున్నాయి. సులభ పరపతిని సప్లై చేయడం ద్వారా ఇవి వడ్డీ వ్యాపారుల చేతుల్లో నుంచి వ్యవసాయదారులను రక్షిస్తున్నాయి.
5. **వినిమయ బ్యాంకులు:** ఇవి దేశంలోనే ఎగుమతి, దిగుమతి వర్తకానికి అవసరమైన ద్రవాన్ని అందించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతాయి.

అంతర్జాతీయ వర్తకము నకు ఆర్థిక సహకారం చేసిన బ్యాంకులు వినిమయ బ్యాంకులుగా పరిగణించబడును. ప్రపంచంలో ఓడరేవులు సదుపాయం ఉన్న ప్రాంతాలలో వారి యొక్క శాఖలను స్థాపించెదరు. ఎగుమతిదారులు మరియు దిగుమతి దారుల పరపతి సమాచారమును సేకరించుదురు. ఈ బ్యాంకులు ఎగుమతిదారులు నుంచి బిల్లులను కొని, దిగుమతి దారులకు అమ్ముతారు. ఈ బ్యాంకులు విదేశీ వర్తకం అభివృద్ధి పరచడానికి వినిమయ బిల్లు ల ను డిస్కౌంట్ చేస్తాయి.

6. **సేవింగ్ బ్యాంకులు:** ఈ బ్యాంకులు అల్ప, మధ్యతరగతి ఆదాయ వర్గం ప్రజల నుంచి చిన్న చిన్న మొత్తాలలో పొదుపు ను సేకరిస్తాయి.అల్ప ఆదాయ మధ్యతరగతి ప్రజల ను అభివృద్ధి పరచడమే ఈ బ్యాంకు లక్ష్యం. ఈ బ్యాంకులు చిన్న మొత్తాల డిపాజిట్లను స్వీకరిస్తాయి. ఉపసంహారణల ను పరిమితం చేస్తాయి. ఈ బ్యాంకులు డిపాజిట్ ల మీద కనిష్ట వడ్డీని ఇస్తాయి.

7. **సెంట్రల్ బ్యాంకులు లేదా కేంద్ర బ్యాంకులు:** కేంద్ర బ్యాంకు దేశానికి అధికార బ్యాంకు. ఇది మొత్తం ఆర్థిక, పరపతి విధానాలు నియంత్రణ చేయను . దేశంలోనే మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థను సెంట్రల్ బ్యాంక్ నియంత్రణ చేస్తుంది. ప్రధానమైన విధులు ఏమనగా

- నోట్ల జారీ అధికారము కలిగి ఉండుట
- బ్యాంకులకు బ్యాంకు గా మరియు ప్రభుత్వానికి సలహాదారుడిగా వ్యవహరించుట.
- దేశానికి, విదేశీ ద్రవ్య నిధులకు రక్షణ దారుగా ఉండుట
- పరపతి అవసర నిమిత్తం ఆపద్బాంధవుడిగా వ్యవహరించుట.

ఈ బ్యాంకు తన కార్యకలాపాల లో లభా ఉద్దేశ్యం లేకుండా దేశ అభ్యున్నతి కోసం పని చేస్తుంది.

8. **దేశీయ బ్యాంకులు:** ఇవి స్వల్పకాలిక అప్పులను సమకూర్చి వాటిపైన చాలా ఎక్కువ వడ్డీరేట్లను విధిస్తాయి. సెక్యూరిటీల మీద అవి చిన్న వర్తకులకు, వ్యవసాయదారులకు, వ్యాపారస్తులకు అప్పులు ఇస్తాయి. భారతీయ సెంట్రల్ బ్యాంకింగ్ కమిటీ డిపాజిట్లను స్వీకరించే హుండీలను నిర్వహించే లేదా ద్రవ్యాన్ని అప్పులు ఇచ్చే వ్యక్తిగత లేదా ప్రైవేటు సంస్థ అని దేశీయ బ్యాంకర్లదే అని బ్యాంక్ నిర్వచించినది.

9. **ప్రభుత్వ రంగ బ్యాంకులు:** భారతదేశంలో ప్రభుత్వ యాజమాన్యంలో ఉండి, నియంత్రించబడే బ్యాంకులను ప్రభుత్వ రంగ బ్యాంకులు అంటారు.ఈ వర్గీకరణ లోనికి జాతీయ బ్యాంకులు మరియు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు వచ్చును.

10. **ప్రైవేటు బ్యాంకులు:** ప్రైవేట్ యాజమాన్యంలో ఉండి, వారి నియంత్రణలోనే నిర్వహించబడే బ్యాంకులను ప్రైవేట్ బ్యాంకులు అని అంటారు. ప్రైవేట్ యాజమాన్యంలో నిర్వహించబడిన ప్పటికీ, వాటి కార్యకలాపాలు ప్రభుత్వం, R.B.I. నిర్దేశించిన సూచనలు, నియమ నిబంధనలకు అనుగుణంగానే ఉండాలి. ప్రస్తుతం మన దేశంలో 22 ప్రైవేటు బ్యాంకులు చలామణిలో ఉండి తమబ్యాంకింగ్ వ్యవహారాల ను కొనసాగిస్తున్నాయి.

11. **పెట్టుబడి బ్యాంకులు:** వీటిని పారిశ్రామిక బ్యాంకులు అని కూడా వ్యవహరిస్తారు. పరిశ్రమల కు కావలసిన దీర్ఘకాలిక మూలధనాన్ని సమకూర్చే నిమిత్తం ఏర్పాటు చేసే బ్యాంకులనే పెట్టుబడి బ్యాంకులు అంటారు. పరిశ్రమలకు కావలసిన నిర్వహణ మూలధనాన్ని వాణిజ్య బ్యాంకులు

కొంతమేరకు సప్లై చేయగలవు. స్థిర మూలధనాన్ని పెట్టుబడి బ్యాంకు సమకూరుస్తున్నాయి.

12. **ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు:** ఏ గ్రామీణ ప్రాంతాలలో అయితే వాణిజ్య బ్యాంకులు, సహకార బ్యాంకులు, తమ వ్యాపారం ను విస్త రింపచేయలేదో. ఆ ప్రాంతాలలో నెలకొల్పబడే బ్యాంకులే ఈ ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు. ఈ బ్యాంకుల ప్రధాన ధ్యేయం ఏమనగా, వ్యవసాయ కార్యకలాపాలకు ఆర్థిక సహాయం అందజేయడం, గ్రామీణ యువతకు ఉపాధిని కల్పించడం .

13. **షెడ్యూల్ బ్యాంకులు- నాన్ షెడ్యూల్ బ్యాంకులు:**భారతీయ జాయింట్ స్టాక్ బ్యాంకులను స్థూలంగా రెండు రకాలుగా విభజించవచ్చు. అవి

1.షెడ్యూల్ బ్యాంకులు

2. నాన్ షెడ్యూల్డ్ బ్యాంకులు

**A .షెడ్యూల్ బ్యాంకులు**:

భారతదేశంలో బ్యాంకులను, రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 రెండో షెడ్యూల్ లోచేర్చిన బ్యాంకులను షెడ్యూల్ బ్యాంకు లు గ పరిగణిస్తారు.ఈ చట్టం రెండో షెడ్యూలులో చేర్చడానికి రిజర్వ్ బ్యాంక్ కొన్ని షరతులను విధించింది. అవి

- భారతదేశం లో బ్యాంకింగ్ వ్యాపారం చేయటం..
- 1956 భారతదేశ కంపెనీల చట్టం క్రింద నమోదు కావడం లేదా రాష్ట్ర సహకార బ్యాంకుగా గాని లేదా కేంద్ర ప్రభుత్వంచే జారీ చేయబడిన ప్రత్యేక చట్టం నమోదు అయి ఉండవలెను లేదా విదేశీ బ్యాంక్ అయి ఉండాలి.

- చెల్లించిన వాట మూలధనం, నిధులు కలిసి కనీసం ఐదు లక్షలు గా ఉండాలి.
- డిపాజిటర్ల క్షేమానికిభంగం కలిగించే విధంగా కార్యకలాపాలులో పాల్గొనడం లేదని రిజర్వ్ బ్యాంక్ కి నమ్మకం ఏర్పడవలెను.

**B. నాన్ షెడ్యూల్డ్ బ్యాంకులు**: రిజర్వ్ బ్యాంక్ చట్టంలోని రెండవ షెడ్యూల్లో నమోదు కాని బ్యాంకులను నాన్ షెడ్యూల్డ్ బ్యాంకులు అంటారు. పెద్ద బ్యాంకుల్లో విలీనం చేయడం వల్ల వీటి సంఖ్య కాలక్రమేనా తగ్గిపోయింది .

14. **విదేశీ బ్యాంకులు:** విదేశీ మూలాలు కలిగి ఉండి, ప్రధాన కార్యాలయం కూడా విదేశాల్లో ఉండి బ్యాంకింగ్ వ్యవహారాల ను మాత్రం మనదేశంలో చేపట్టే బ్యాంకులను విదేశీ బ్యాంకులు అంటారు. కావున ఈ బ్యాంకులు విదేశీ చట్టాల ప్రకారం నమోదు కాబట్టి ఉంటాయి. కానీ వారు కొనసాగించే బ్యాంకింగ్ వ్యవహారాలు ఇక్కడి నిబంధనలకు లోబడి కొనసాగించాలి.

★★★★★★★★★★★

## 1.4. భారతీయ రిజర్వ్ బ్యాంకు:

**పరిచయం:** మనదేశంలో కేంద్ర బ్యాంకు రిజర్వ్ బ్యాంకు ఏప్రిల్ 1935 స్థాపించినారు. ఈ బ్యాంకు స్థాపన భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టం, 1934 ననుసరించి జరిగింది. ద్రవ్య వ్యవస్థను సక్రమంగా నడుపుతూ, ద్రవ్య స్థిరత్వాన్ని కాపాడుతూ, ప్రభుత్వం అవలంబించిన ఆర్థిక విధానాలకనుగుణంగా ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం రిజర్వ్ బ్యాంక్ ముఖ్య విధి అనిచెప్పవలె. నోట్లు ముద్రించి చలామణిలో పెట్టడం, బ్యాంకులకు బ్యాంకు గా వ్యవహరించడం, ప్రభుత్వానికి బ్యాంకర్ గా వ్యవహరించడం మొదలైన కేంద్ర బ్యాంకు విధులను రిజర్వ్ బ్యాంక్ నిర్వహిస్తుంది.

నిజానికి కేంద్ర బ్యాంకును నిర్వచించడం కష్టతరమైన పని.కానీ ఆచార్య డి-కాక్ అనే వ్యక్తి బ్యాంకింగ్ వ్యవస్థపై అవగాహన కలిగిన అథారిటీ కేంద్ర బ్యాంకు దిగువ విధంగా నిర్వహించినారు.

కేంద్ర బ్యాంకు అనగా “దేశంలో ద్రవ్య విధానమునకు మరియు బ్యాంకింగ్ విధానమునకు అధినేతగా వ్యవహరించిన సమగ్ర బ్యాంకు కేంద్ర బ్యాంక్ అని చెప్పవచ్చును”.

**కేంద్ర బ్యాంకు యొక్క ముఖ్య విధులు**

- కేంద్ర బ్యాంక్ ప్రభుత్వ బ్యాంకుగా వ్యవహరించడం
- బ్యాంకర్లకు బ్యాంకు గావ్యవహరించడం
- నోట్లను జారీ చేసే బ్యాంకు
- అంతర్జాతీయ ద్రవ్య నిధుల పరిరక్షణ
- పరపతి నియంత్రణ

a) **వాణిజ్య బ్యాంకుల నగదు రిజర్వు ల కష్టోడియన్ (Custodian) :** ప్రతి బ్యాంకు రిజర్వ్ బ్యాంకు వద్ద కొంత నగదు రిజర్వులను ఉంచవలసిన శాసనాత్మక బాధ్యతల ను కలిగి ఉంది. బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949 సవరణ ప్రకారం అన్నిషెడ్యూల్ బ్యాంకులు తమ మొత్తం డిపాజిట్లలో 3 శాతం కనీస నగదు రిజర్వుగా రిజర్వ్ బ్యాంకు వద్ద నిల్వ ఉంచవలే. అవసరమైనప్పుడు ఈ నగదు నిష్పత్తిని 15 శాతం వరకు రిజర్వ్ బ్యాంకు పెంచవచ్చు. ఇంగ్లాండ్ వంటి దేశాలలో వాణిజ్య బ్యాంకులు ఇష్టపూర్వకంగానే కేంద్ర బ్యాంకులలో రిజర్వులను ఉంచుతాయి.

b) **అంతిమ రుణదాత**: కేంద్ర బ్యాంకు అంతిమ రుణ దాతగా వ్యవహరిస్తుంది. వాణిజ్య బ్యాంకుల హుండీలను రీ డిస్కౌంట్ చేయడం ద్వారా ఆర్థిక సహాయాన్ని కేంద్ర బ్యాంక్ కలిగిస్తుంది. బ్యాంకు పరపతిని కేంద్ర బ్యాంక్ పర పతిగా మార్పిడి చేయడాన్నే రీ డిస్కౌంట్ అంటారు. రీ డిస్కౌంట్ వల్ల బ్యాంకింగ్ వ్యవస్థ లిక్విడిటి వ్యాకోచత వృద్ధి అవుతాయి. కొన్ని ఆస్తులను నగదు లోనికి మార్చుకొని, నగదు రిజర్వులను పెంచుకునే అవకాశము వాణిజ్య బ్యాంకులకు ఏర్పడుతుంది. ఒక బ్యాంకులో డిపాజిటర్లు ఎక్కువగా డబ్బు తీసుకోవడం ప్రారంభిస్తే , ఆ బ్యాంకు రీ డిస్కౌంట్ ద్వారా కొన్ని ఆస్తులను విధిగా నగదు లోనికి మార్చుకోవాల్సి వస్తుంది. వాణిజ్య బ్యాంకుల హుండీలను ఇతర పత్రాలను రీడిస్కౌంట్ చేయడం ద్వారా కేంద్ర బ్యాంక్ అంతిమ రుణ దాతగా వ్యవహరిస్తుంది .

**3.నోట్లను జారీచేసే బ్యాంకు:** నోట్లను జారీ చేయడంలో కేంద్ర బ్యాంకు గుత్తాధిపత్యం ఉంది. కరెన్సీని, పరపతిని క్రమబద్ధం చేయడం ద్వారా దేశంలో కేంద్ర బ్యాంకు ద్రవ్య సుస్థిరతను కాపాడుతుంది. అందుచేతనే కేంద్ర బ్యాంకు

నోట్లు జారీ చేసే అధికారాన్ని కట్ట బెట్టడం జరుగుతుంది. కేంద్ర బ్యాంకు నోట్లు జారీ చేయడం వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి. అవి

- ✓ నోట్ల జారీలో ఏకరూపత ఏర్పడుతుంది.
- ✓ కరెన్సీ పద్ధతికి వ్యాకోచత లభిస్తుంది. వర్తక, వ్యాపార అవసరాలకు అనుగుణంగా ద్రవ్య సప్లయినీ కేంద్ర బ్యాంక్ కంట్రోల్ చేస్తుంది .
- ✓ పరపతికి నగదు మూలాధారం కనుక, కేంద్ర బ్యాంకు నోట్లు జారీచేసే అధికారం ఉంటే పరపతి నియంత్రణ చేయగలదు.
- ✓ దేశంలో అమలులో ఉన్న కరెన్సీ సూత్రాలననుసరించి కేంద్ర బ్యాంకు నోట్లను జారీ చేస్తుంది. మనదేశంలోని రిజర్వ్ బ్యాంకు కనిష్ట రిజర్వు పద్ధతి కింద నోట్లను జారీ చేస్తుంది. అది 115 కోట్ల మేరకు తక్కువ కాని బంగారు రిజర్వులను 85 కోట్లకు విదేశీ మారక రిజర్వులను వుంచవలెను.

**4. అంతర్జాతీయ ధృవ్య నిధుల పరిరక్షణ:** దేశానికి ఉన్న బంగారు నిల్వలను, అంతర్జాతీయ ద్రవ్య నిధులను కేంద్ర బ్యాంక్ పరిరక్షిస్తుంది. అంతర్జాతీయ చెల్లింపుల పరిష్కారానికి కేంద్ర బ్యాంకు దగ్గర తగినంత విదేశీ మారక నిల్వలు ఉండవలె. ఆర్థిక పునర్నిర్మాణానికి పునర్వ్ వ్యవస్థీకరణ ఇతర దేశాల నుంచి భారీ యంత్రాలను,సాంకేతిక నైపుణ్యాన్ని దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది. అందుచేత విదేశీ మారకపు నిల్వలు కేంద్ర బ్యాంక్ ఆధీనంలో ఉండవలె. దేశ అవసరాల దృష్ట్యా ఈ నిల్వలను పంపిణి చేసే అధికారం కేంద్ర బ్యాంకుకు ఉంటుంది. సుస్థిరమైన మారకపు రేట్లను కాపాడే విధి కూడా రిజర్వ్ బ్యాంక్ మీద ఉన్నది.

**5.బ్యాంక్ ఆఫ్ క్లియరెన్స్ గా వ్యవహరించడం:** మామూలు బ్యాంకింగ్ వ్యవహారాల ద్వారా ఉత్పన్నమయ్యే పరస్పర రుణ భారాన్ని క్లియరింగ్ హౌస్

ద్వారా బ్యాంకులు పరిష్కారం చేసుకుంటాయి. ప్రతి బ్యాంక్, మరో బ్యాంకు కు ఎంతో కొంత బాకీ ఉంటుంది. అట్లాంటి బాకీలను కేంద్ర బ్యాంకు లో ఉన్న ఖాతాల సర్దుబాటు ద్వారా పరిష్కారం చేసుకుంటాయి. క్లియరింగ్ హౌస్ నియమ నిబంధనలను కేంద్ర బ్యాంకు రూపొందిస్తుంది. వాటి ప్రకారం సభ్యులైన బ్యాంకులు తమ క్లియరింగ్ వ్యవహారాలను పరిష్కారం చేసుకోవలె. క్లియరింగ్ హౌస్ ద్వారా వాణిజ్య బ్యాంకు స్థితిగతులు కేంద్ర బ్యాంకు కు తెలుస్తాయి. అప్పుడు కేంద్ర బ్యాంకు సకాలంలో వాణిజ్య బ్యాంకులకు హెచ్చరిక చేయవచ్చు. క్లియరింగ్ హౌస్ కార్యకలాపాలను కంట్రోల్ చేయడం ద్వారా బ్యాంకింగ్ వ్యవస్థ సుస్థిరతకు కేంద్ర బ్యాంకు పాటుపడవచ్చు. క్లియరింగ్ హౌస్ సౌకర్యాలు ఉండటం వల్లనే వాణిజ్య బ్యాంకులు తక్కువ నగదు రిజర్వు లతో వ్యవహారాలను సురక్షితంగా కొనసాగించ గలుగుతున్నాయి.

**6.పరపతి నియంత్రణ:**దేశంలోని కరెన్సీ పరపతి పరిమాణాన్ని నియంత్రణలో ఉంచి ద్రవ్య విలువను సు స్థిరత్వంలో ఉంచడం కేంద్ర బ్యాంకు యొక్క ప్రధాన ఉద్దేశ్యము. పరపతికి నగదు ప్రాతిపదిక కాబట్టి, కేంద్ర బ్యాంకుకు నోట్లను జారీ చేయడంలో గుత్తాధిపత్యాన్ని ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా పరపతి నియంత్రణ నిమిత్తం కేంద్ర బ్యాంకు కొన్ని సాధనాలను రూపొందించడం జరిగింది. వాటిలో ముఖ్యమైనవి బ్యాంకు రేటు, ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు, రిజర్వ్ నిష్పత్తుల మార్పు, ప్రత్యక్ష చర్యలు, పరపతి రేషనింగ్ మొదలైనవి.

★★★★★★★★★★★★★

## 1.5. భారతీయ రిజర్వ్ బ్యాంకు అనుసరించే పరపతి నియంత్రణ పద్ధతులు :

దేశంలో ద్రవ్యోల్బణ పరిస్థితులను నివారించుటకు రిజర్వ్ బ్యాంక్ అనేక పరపతి నియంత్రణ పద్ధతులను అనుసరించుచున్నది.పరపతి నియంత్రణ రెండు విధాలుగా చెప్పగలం.

**1.** పరిమాణాత్మక పరపతిని యంత్రణ పద్ధతులు

**2.** గుణాత్మక పరపతి యంత్రణ పద్ధతులు.

మొదటగా పరిమాణాత్మక పరపతి నియంత్రణ పద్ధతులకు, గుణాత్మక పరపతి నియంత్రణ పద్ధతులకు గల ముఖ్యమైన భేదం తెలుసుకుందాం. పరిమాణాత్మక పద్ధతులలో పరపతి నియంత్రణ జరిగినప్పుడు దాని యొక్క ప్రభావం మొత్తం అన్ని రంగాలకు వర్తించును. కానీ గుణాత్మక పరపతి నియంత్రణ పద్ధతులను వినియోగించినప్పుడు, అది కేవలం సంబంధించిన రంగంపై మాత్రమే ప్రభావితమై ఉండును.

## I. పరిమాణాత్మక పరపతి నియంత్రణ పద్ధతులు:

**1. బ్యాంకు రేటు**:అర్హత గల హుండీలను కేంద్ర బ్యాంకు రీ డిస్కౌంట్ చేసే అధికారానికి కనీసపు రేటును బ్యాంకు రేటు అంటారు. కొన్ని దేశాలలో అనుషంగిక సెక్యూరిటీ ల మీద కేంద్ర బ్యాంకు సభ్యులైన బ్యాంకులకు ఇచ్చే స్వల్పకాలిక రుణాల మీద వడ్డీ రేటును కూడా బ్యాంకు రేటు అంటారు. ద్రవ్య మార్కెట్లో లోఉన్న వడ్డీ రేట్లు అన్నీ బ్యాంకు రేటు తో ముడిపడి ఉంటాయి.

బ్యాంకు రేటు ననుసరించి ద్రవ్య మార్కెట్లోని వడ్డీ రేట్లు మారుతాయి. దేశంలోని ఆర్థిక స్థితిగతులు మీద బ్యాంకు రేటు ప్రభావం

రెండు రకాలుగా ఉంటుంది. బ్యాంకు పరపతి విస్తరణ వల్ల ధరలు పెరగవచ్చు. ద్రవ్యోల్బణ పరిస్థితులు నెలకొనవచ్చు. వాటిని తగ్గించడానికి బ్యాంకు రేటును పెంచుతారు. ద్రవం తక్కువగా ఉన్నప్పుడు, ప్రతి ద్రవ్యోల్బణ పరిస్థితులలోనూ బ్యాంకు రేట్లు తగ్గిస్తారు అందువల్ల ధరలు పెరుగుతాయి.

**2. ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు**: రిజర్వ్ బ్యాంక్ప్రభుత్వ సెక్యూరిటీలను, ట్రెజరీ బిల్లులు మరియు ఇతర ఆమోదిత సెక్యూరిటీల కొనుగోలు, అమ్మకం చేసే ప్రక్రియను ఓపెన్ మార్కెట్ వ్యవహారం అంటారు. ఓపెన్ మార్కెట్ వ్యవహారాల విధానం ద్వారా కేంద్ర బ్యాంక్, సెక్యూరిటీ లను కొనుగోలు చేసినప్పుడు, బ్యాంకుల వద్ద నగదు నిల్వలు పెరిగి పరపతి అందించగల శక్తి పెరుగుతుంది. అదేవిధంగా కేంద్ర బ్యాంకు సెక్యూరిటీలను అమ్మకము చేసినప్పుడు బ్యాంకుల వద్ద నగదు నిల్వలు తగ్గి పరపతి అందించగల శక్తి తగ్గుతుంది.

**3. నగదు నిల్వల నిష్పత్తి**: ఈ పరపతి నియంత్రణ విధానాన్ని మొదటిసారిగా 1960లో రిజర్వ్ బ్యాంకు ఉపయోగించినది. కొన్ని హద్దులకు లోబడి నగదు రిజర్వ్ నిష్పత్తిని మార్చడం ద్వారా కేంద్ర బ్యాంకు పరపతి నియంత్రణను సాధించవచ్చు.ఈ రిజర్వ్ నిష్పత్తిని 3 % నుంచి 15% వరకు మార్చే అధికారాన్ని ప్రభుత్వం 1962 లో రిజర్వ్ బ్యాంకుకు ఇచ్చింది. షెడ్యూల్డ్ బ్యాంకులు, అనగా రిజర్వ్ బ్యాంకు రెండవ షెడ్యూల్లో నమోదు చేయ బడినవి తమ మొత్తం డిపాజిట్లలో నిర్ణీత శాతంను రిజర్వ్ బ్యాంకు వద్ద చట్టరీత్యా నిల్వ చేయవలసి ఉంటుంది. ఆ రేటును నగదు నిల్వల నిష్పత్తి అందరు. రిజర్వ్ బ్యాంకు పరపతి నియంత్రణ చేయు ఉద్దేశ

సమయంలో ఈ నిష్పత్తిని తగ్గించడమ లేదా ఎక్కువ చేయడం అనే మార్పులు జరుగుట వలన బ్యాంకుల పరపతిని మంజూరు చేయగలిగే శక్తి పెరుగుట లేదా తరుగుట జరుగును.

**4. శాసనాత్మక ద్రవ నిష్పత్తి (ఎస్. ఎల్. ఆర్):** బ్యాంకింగ్ నియంత్రణ 1949 ప్రకారం ప్రతి వాణిజ్య బ్యాంకు తన మొత్తం డిమాండ్ (సేవింగ్స్, కరెంట్) మరియు టైమ్ డిపాజిట్లపై కనీసం 25 శాతం విలువకు రిజర్వ్ బ్యాంకు వద్ద నగదు, బంగారం మరియు సెక్యూరిటీల రూపంలోడిపాజిట్ చేయవలెను. ఇది బ్యాంకు రేటుకు అదనంగా విధించబడుతుంది. ఈ నిష్పత్తి పెంచడం వలన వాణిజ్య బ్యాంకులు పరపతి శక్తి తగ్గుతుంది. ఈ రిజర్వ్ తగ్గించడం వలన పరపతి శక్తి పెరుగుతుంది.

## II. గుణాత్మక పరపతి నియంత్రణ పద్ధతులు:

స్పెక్యులేషన్ కార్యకలాపాల నివారణకు, ద్రవ్యోల్బణ పరిస్థితుల నియంత్రణకు మరియు పరపతిని అభివృద్ధి దశకు మళ్లించటకు దిగువ తెలిపిన గుణాత్మక సాధనాలను రిజర్వ్ బ్యాంక్ అనుసరించును.

**1.మార్జిన్లు నిర్ణయించడం:** వస్తు నిల్వలు, సెక్యూరిటీలు మొదలైన వాటిని హామీగా పెట్టుకొని రుణాలు ఇచ్చేటప్పుడు బ్యాంకులు కొంత మార్జిన్ ను ఉంచుకుంటాయి. ఉదాహరణకు ఒక బ్యాంకు 20 రూపాయలు మార్జిన్ ను వుంచుకో దలిస్తే, 100 రూపాయలు విలువగల సెక్యూరిటీ కి 80 రూపాయల రుణాన్ని మంజూరు చేస్తుంది. ఈ మార్జిన్లు శాతాన్ని మార్పిడి చేస్తూ కేంద్ర బ్యాంకు పరపతి నియంత్రణ చేస్తుంది. పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఈ మార్జిన్లు ను కేంద్ర బ్యాంక్ అప్పుడప్పుడు మారుస్తూ ఉంటుంది.

**2.పరపతి రేషనింగ్** : వివిధ ప్రయోజనాలకు బ్యాంక్ పరపతిని పంపిణీ చేయడమే పరపతి రేసింగ్ లో ఉన్న ప్రధాన అంశము. ప్రణాళికబద్ధమైన ఆర్థిక వ్యవస్థలో ఇది సాధ్యపడుతుంది. ప్రణాళికల ప్రధాన్యతను బట్టి పరపతిని విస్తరింప జేయడం జరుగుతుంది. పరపతి రేషనింగ్ ను రెండు రకాలుగా అమలు జరపవచ్చు.

- వాణిజ్య బ్యాంకులు ఇచ్చే రుణాలు మొత్తానికి పరిమితి దాటకూడదని కేంద్ర బ్యాంక్ ఆదేశించవచ్చు
- వాణిజ్య బ్యాంకులకు ఉండే వివిధ ఆస్తులకు ఆ బ్యాంకుల పెట్టుబడులకు రిజర్వులకు ఉండాల్సిన కనీస నిష్పత్తిని నిర్ణయించడం.

3. **నైతికోద్బోదము:** కేంద్ర బ్యాంకు నుంచి రుణాలు ఇంక ముందు తీసుకోవద్దని, అంతకు ముందు తీసుకున్న రుణాలు తో స్పెక్యులేషన్ వ్యాపారం చేయవద్దని, అవసరం లేని ప్రయోజనాలకు ద్రవ్య సహాయం చేయవద్దని, కేంద్ర బ్యాంక్, వాణిజ్య బ్యాంకులకు ఇచ్చే సలహాను నై తికోద్బోదన అంటారు. కేంద్ర బ్యాంకు పట్ల వాణిజ్య బ్యాంకులకు గౌరవం ఉన్నప్పుడే ఈ విధానం విజయవంతం అవుతుంది. ఈ విధానాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ బాగా అమలు జరుప గలుగుతున్నది.

**4.వినియోగదారుల పరపతి నిబంధనలు**: వాయిదాల పద్ధతి మీద వినియోగదారులు వస్తువులు కొన్నప్పుడు బ్యాంకులు ఆర్థిక సాయం చేస్తూ ఉంటాయి. అట్లాంటి వ్యవహారాలను కేంద్ర బ్యాంకు క్రమబద్ధం చేయవచ్చు. మొదటిసారిగా చెల్లించవలసిన మొత్తాన్ని, తరుగుదల అలవెన్స్ మొదలైన వాటికి సంబంధించిన కొన్ని నిబంధనలను కేంద్ర బ్యాంకు విధించవచ్చు.

ద్రవ్యోల్బణ పరిస్థితులలో కేంద్ర బ్యాంకు వాయిదాల సంఖ్యను తగ్గిస్తుంది. మొదటిసారిగా చెల్లించవలసిన మొత్తాన్ని పెంచుతుంది. అప్పుడు వినియోగదారుల డిమాండ్ తగ్గుతుంది.

**5.రుణాలు అడ్వాన్సుల మీద నియంత్రణ:** ఈ పద్ధతి అమెరికాలో విజయవంతమైనది ద్రవ్య మార్కెట్ బాగా అభివృద్ధి చెందని దేశాలలో ఈ పద్ధతిని ఉపయోగించవచ్చు. రుణాలు ఇచ్చేటప్పుడు వాణిజ్య బ్యాంకులు అవలంబించే విధాన ము పై Control పెట్టడానికి కేంద్ర బ్యాంకు కు చట్టబద్ధంగా అధికారం ఉంటుంది. అధికారాన్ని వినియోగించడం ద్వారా కేంద్ర బ్యాంకు పరపతిని కంట్రోల్ చేస్తుంది. ఈ అధికారాన్ని బ్యాంకింగ్ కంపెనీల చట్టం 1949 మన రిజర్వ్ బ్యాంకు కు ఇచ్చింది. ఫలన వ్యవహారాలకు రుణాలు, అడ్వాన్సులు ఇవ్వవద్దని రిజర్వ్ బ్యాంకు ఏ బ్యాంకు నైనా ఆదేశించవచ్చు.

**6. ప్రత్యక్ష చర్య:** కేంద్ర బ్యాంకు ఆదేశాలను వాణిజ్య బ్యాంకులు పాటించకపోతే, కేంద్ర బ్యాంక్ ప్రత్యక్ష చర్యకు పూనుకోవచ్చు. ఈ ప్రత్యక్ష చర్య అనేక రకాలుగా ఉండవచ్చు. నిర్ణితమైన పరిమితిని మించి తీసుకొన్న రుణాలు నుండి అధిక వడ్డీని వసూలు చేయవచ్చు. బిల్లులు రీ డిస్కౌంట్ సౌకర్యాలను పరిమితం చేయవచ్చు.

**7.మార్గదర్శక సూత్రాలు:** 1956 వ సంవత్సరం నుండి రిజర్వ్ బ్యాంక్ గుణాత్మక సాధనాలను అధికంగా ఉపయోగిస్తూ దిగువ మార్గదర్శక సూచనలు చేసింది. మొదటిసారిగా ధాన్యం మరియు బియ్యం కొరకై ఇచ్చే అడ్వాన్స్ ల విషయం లో జారీ చేయబడినది. ఆ తర్వాత సాధారణంగా ఉపయోగించే పదార్థాలు కూడా చేర్చబడినాయి. ప్రస్తుతం

ఈ దిగువ రకాల పదార్థాల కై ఇచ్చే అడ్వాన్స్ లు గుణాత్మక నియంత్రణకు లోబడి ఉన్నాయి. అవి ఆహార ధాన్యాలు, నూనె గింజలు, వంట నూనెలు, పంచదార మొదలైనవి.

**8.పరపతి అమోద పథకము:** దీనిని 1965లో రిజర్వ్ బ్యాంక్ ప్రవేశపెట్టినది. ఈ పథకం ప్రకారం ఎవరైనా ఒక పార్టీకి ఒక కోటిరూపాయలకు లేదా అంతకు మించిన రుణం ఇచ్చే ముందు రిజర్వ్ బ్యాంక్ అనుమతి పొందవలెను. ఈ పరపతిని 1983 లో 4 కోట్లకు. 1986 లో 6 కోట్లకు పెంచినారు.

ఈ పథకం కింద బ్యాంకు యొక్క రుణపరపతి స్వేచ్ఛ రిజర్వ్ బ్యాంకు చేతిలో ఉన్నది. రిజర్వ్ బ్యాంక్ సమంజసం అనుకున్నట్లయితే ఆమోదం తెలుపును లేదా తిరస్కరించాను.

## ప్రశ్నలు

### I. సంక్షిప్త సమాధాన ప్రశ్నలు

1. బ్యాంకు అర్థముమరియు నిర్వచనము తెలపండి.
2. వాణిజ్య బ్యాంకుల ప్రాథమిక విధులను తెలపండి.
3. వాణిజ్య బ్యాంకులఅనుషంగిక విధులు లేదా సేవల ను తెలపండి.
4. నగదు నిల్వల నిష్పత్తి అనగానేమి ?
5. శాసనాత్మక ద్రవ నిష్పత్తి అనగానేమి ?
6. పెట్టుబడి బ్యాంకులు అనగానేమి ?
7. పరిమాణాత్మక పరపతి నియంత్రణ పద్ధతుల గురించి వ్రాయండి.
8. గుణాత్మక పరపతి నియంత్రణ పద్ధతులు గురించి వ్రాయండి.

## II. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1. భారతీయ రిజ ర్వు బ్యాంకు అనుసరించే పరపతి నియంత్రణ పద్ధతులను చర్చించుము.
2. వివిధ రకాల బ్యాంకుల గురించి చర్చించుము
3. కేంద్ర బ్యాంకు అనగానేమి? కేంద్ర బ్యాంకు నిర్వర్తించే విధులను చర్చించుమ
4. వాణిజ్య బ్యాంకుల విధులను వివరింపుము.
5. కేంద్ర బ్యాంకు అనుసరించే పరపతి నియంత్రణ పద్ధతులను వ్రాయము.

# UNIT – II

## బ్యాంకింగ్ వ్యవస్థ

## 2.1. యూనిట్ బ్యాంకింగ్:

పరిచయం:బ్రాంచి బ్యాంకుకు విభిన్నమైన వ్యవస్థ అయిన యూనిట్ బ్యాంకింగ్అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఉన్నది. ఒక్కొక్క బ్యాంకింగ్ కు ఒకే కార్యాలయం ఉంటుంది. ఆ బ్యాంకులకు బ్రాంచీలు ఉండవు .ప్రతి బ్యాంకు కంపెనీ ప్రత్యేక కంపెనీ దానికి ప్రత్యేకమైన డైరెక్టర్ల బోర్డు ఉంటుంది. ఆ బ్యాంక్ కార్యకలాపాలు కొనసాగించే ప్రదేశం ఒకటే ఉంటుంది. బ్రాంచీలు ఉండవు.

యూనిట్ బ్యాంకింగ్ పద్ధతి అమెరికాలో పుట్టి అమెరికాలోనే ఎక్కువగా అభివృద్ధి చెందింది. యూనిట్ బ్యాంకింగ్ పద్ధతిలో ఒక బ్యాంకు ఒకే కార్యాలయంతో ఒకేస్థలంలో పనిచేస్తుంది. బ్రాంచీలు కలిగి ఉన్న బ్యాంకు తో పోల్చితే యూనిట్ బ్యాంకుల యొక్క వ్యాపారం మరియు పరిమాణం చాలా చిన్నదిగా ఉంటుంది.

షా పిరో, సాలమన్ మరియు విల్డ్ మహాశయుల ప్రకారం "ఒకే కార్యాలయంతో ఒకే స్థలంలో ఇతర బ్యాంకులతో సంబంధం లేకుండా మొత్తం నిర్వహణ మరియు నియంత్రణ ఓకే కార్పొరేషన్ ఆధీనంలో ఉండి వ్యాపార వ్యవహారాలు నిర్వహించే బ్యాంకును యూనిట్ బ్యాంకింగ్" ఉంటారు.

**యూనిట్ బ్యాంకింగ్ వల్ల లాభాలు ( లేదా) ప్రయోజనాలు:**

చిన్న తరహా సంస్థలకు చేకూరే ప్రయోజనాలు అన్ని యూనిట్ బ్యాంకింగ్ పొందుతుంది. బ్రాంచి బ్యాంకింగ్ నష్టాలన్నీ యూ నిట్ బ్యాంకింగ్ కు ప్రయోజనాలు అవుతాయి

1. **స్థానిక ప్రాంతాల అభివృద్ధి** :- యూనిట్ బ్యాంకులుఒకే ఒక ప్రాంతంలో కేంద్రీకృతమై ఉంటాయి. ఆ ప్రాంతం యొక్క ఆర్థిక కార్యకలాపాలు,

ఖాతాదారుల ఆర్థిక పరిస్థితుల పైసంపూర్ణ అవగాహన ఉండడం వల్ల స్థానికంగా సేకరించిన నిధులు స్థానిక అభివృద్ధికి వినియోగించవచ్చు.

2. **ఖాతాదారులతో వ్యక్తిగత సంబంధాలు**:- బ్రాంచి మేనేజర్ కు తన బ్యాంక్ పరిధిలోని ఖాతాదారులతో వ్యక్తిగత పరిచయాలు పెంపొందించుకునే అవకాశం ఎక్కువ. ఖాతాదారులతో స్నేహ సంబంధాలు పెంచుకుని వారి ఆర్థిక పుష్టి అంచనా వేయవచ్చు. ఈ ప్రయోజనం బ్రాంచి బ్యాంకింగ్ కు ఉండదు.
3. **నిర్వహణ సామర్థ్యం:-** చిన్న యూనిట్ బ్యాంకు నిర్వహణ , పర్యవేక్షణ సులభమవుతాయి. వనరులను అనైతిక కార్యకలాపాలకు మళ్లించడం, లంచాలు తీసుకోవడం లాంటి అవినీతి కార్యకలాపాలకు చోటు ఉండదు.
4. **గుత్తాధిపత్యం ధోరణులు లేకపోవడం**:- బ్యాంకుల తరహాచి న్నది కావడం వల్ల గుత్తాధిపత్యపు ధోరణుల కు అవకాశం ఉండదు.
5. **సామర్థ్య లోపం ఉన్న బ్రాంచీలు**:- సామర్థ్యం లోపించిన యూనిట్లు ఉండవు.
6. **పెద్ద తరహా యూనిట్ల నష్టాలు**:- పెద్ద తరహా సంస్థలకు ఏర్పడే నష్టాలు యూనిట్ బ్యాంకులకు ఉండవు.

**యూనిట్ బ్యాంకింగ్ వల్ల నష్టాలు (లేదా) లోపాలు:**

**1.పరిమితమైన ఆర్థిక వనరులు**:- యూనిట్ బ్యాంకులు ఒక పట్టణానికి లేదా ఒక చిన్న ప్రాంతానికి పరిమితమై ఉండటం వల్ల భారీ స్థాయిలో నిధులను సేకరించలేవు.

**2.నష్ట భయాన్ని తగ్గించే అవకాశం లేకపోవడం**:- బ్యాంకు కార్యకలాపాలు ఒక చిన్న ప్రాంతానికి పరిమితమై ఉండటం వల్ల నష్ట భయాన్ని తగ్గించుకునే అవకాశం ఉండదు. ఆ కేంద్రంలో ఉన్న పరిశ్రమలకు, ఇతర కార్యకలాపాలకు

మాత్రమే రుణసౌకర్యాలు అందించగలవు. వివిధ పరిశ్రమలు, వివిధ రకాలైన ఉత్పాదక వాణిజ్య కార్యకలాపాలకు రుణాలు ఇవ్వడం వల్ల నష్టభయం తగ్గుతుంది. 1929 లో అమెరికాలో వ్యవసాయ రంగంలో ఏర్పడిన ఆర్థిక మాంద్యం వల్ల చాలా యూనిట్ బ్యాంకులు నష్టపోయి మూతపడ్డాయి.

3. **స్థానిక ఒత్తిడిలు**:- యూనిట్ బ్యాంక్ మేనేజర్అందరికీ పరిచయస్తుడు అవడంవల్ల స్థానిక ఒత్తిడులను తట్టుకోవలసి వస్తుంది. బ్రాంచ్ బ్యాంక్ మేనేజర్ వల్లే రుణాలు ఇచ్చే బాధ్యతను హెడ్ ఆఫీసు పై నెట్టడానికి అవకాశం ఉండదు. రుణాలను తిరస్కరించడం వల్ల మేనేజర్ అపఖ్యాతి పాలువవచ్చు .

4. **నిధుల మళ్లింపు కష్టతరం**:- ఖాతాదారుల కోరిక మేరకు నిధులను ఒక కేంద్రం నుండి మరొక కేంద్రానికి తరలించే అవకాశం బ్రాంచి బ్యాంకులకు ఉన్నట్లు యూనిట్ బ్యాంకులకు ఉండదు. గొలుసు బ్యాంకింగ్ సామూహిక బ్యాంకింగ్ పద్ధతుల ద్వారా ఈ కష్టాన్ని అమెరికాలో చాలావరకు అధిగమించారు.

5. **వెనుకబడిన ప్రాంతాలలో బ్యాంకింగ్ సౌకర్యాలు లోపించడం**:- తక్కువ ద్రవ్య వనరులు, నిధులు ఉన్నయూనిట్ బ్యాంకులు చిన్న పట్టణాలలోనూ, గ్రామీణ ప్రాంతాలలోనూ పనిచేయవు కాబట్టి ప్రాంతీయ సంతులిత ఆర్థికాభివృద్ధికి తోడ్పడలేవు.

6. **ప్రత్యేకీకరణ అవకాశాలు లోపించడం**:- చిన్నయూనిట్లు గా ఉండే యూనిట్ బ్యాంకులు హెచ్చు జీతాలు చెల్లించి నిపుణులను నియమించలేవు ప్రత్యేకీకరణకు పెద్ద అవకాశం లేకపోవడం వల్ల వివిధ రకాల పనులు ఒకే వ్యక్తి నిర్వహించాల్సి వస్తుంది. ప్రత్యేకీకరణ కు ఉండే లాభాలుచేకూరవు.

౭. **వడ్డీరేట్లలో తేడాలు**:- బ్రాంచి బ్యాంకింగ్ వ్యవస్థలో వివిధ ప్రాంతాలలో ఉండే వడ్డీరేట్ల లో అసమానత ఉండదు. యూనిట్ బ్యాంకింగ్ వ్యవస్థలో తేడాలు ఉంటాయి.

8. **బ్యాంకుల మధ్య పోటీ:-** చిన్న చిన్న బ్యాంకులు పోటీ పడుతూ ఉండటం వల్ల నష్టభయం పెరుగుతుంది ఈ పోటీలు అనారోగ్యానికి కారణంమవుతాయి.

★★★★★★★★★★★★

## ౨.౨. బ్రాంచి బ్యాంకింగ్:

పరిచయం:బ్రాంచ్ బ్యాంకింగ్ కు ఇంగ్లాండ్ ప్రసిద్ధి వహించింది.బ్రాంచి బ్యాంకింగ్ కు ఒకే డైరెక్టర్ల బోర్డు ఉండి.ఒక సమూహానికి చెందిన వాటాదారులు కలిగి, నాయాత్మక వ్యక్తిత్వంలో, దేశమంతటా బ్రాంచీలను విస్తరింపజేసి బ్యాంకింగ్ కార్యకలాపాలను కొనసాగించడం.

బ్రాంచి బ్యాంకింగ్ పద్ధతి ఇంగ్లాండులో పుట్టి కెనడా, ఆస్ట్రేలియా, ఇండియా మొదలైన దేశాల్లో అభివృద్ధి చెందింది. ఈ పద్ధతి ప్రకారం, ఒక పెద్ద బ్యాంకు యాజమాన్యం క్రింద వివిధ స్థలాలలో బ్రాంచీలను స్థాపించి వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఈ బ్రాంచి బ్యాంకింగ్ కు ఒక కేంద్ర కార్యాలయం ఉంది, దేశ వ్యాప్తంగా బ్రాంచి ఆఫీసులుఉంటాయి. ఆఫీసులన్నీ కేంద్ర కార్యాలయం పర్యవేక్షణలో పనిచేస్తాయి.మన దేశంలో కూడా ఈ పద్ధతి కొనసాగుతున్నది. భారతదేశంలో భారతీయ స్టేట్ బ్యాంక్ మిగతా అన్ని బ్యాంకులు కన్నా ఎక్కువ బ్రాంచీలను కలిగి ఉన్నది.ఈ బ్యాంకు కేంద్ర కార్యాలయం ముంబాయిలో ఉంది.

**బ్రాంచి బ్యాంకింగ్ వల్ల లాభాలు:-**

1. **పెద్ద తరహా వ్యాపారం వల్ల కలిగే ఆదాయాలు** :- ఎక్కువ బ్రాంచీలు కలిగి ఉన్న బ్యాంకు వద్ద ద్రవ్య నిధులు ఎక్కువగా ఉండటం సహజం.పెద్ద తరహా కార్యకలాపాల వల్ల ఏర్పడే ఆదాయాలు బ్రాంచి బ్యాంకింగ్ వ్యవస్థకు చేకూరుతాయి అవి

- ❖ అనుభవం ఉన్న నిష్ణాతులైన సిబ్బందిని నియమించడం వల్ల వ్యవస్థాపన సామర్థ్యం పెరుగుతుంది.
- ❖ శ్రమ విభజన, ప్రత్యేకీకరణ ప్రవేశపెట్టే అవకాశం మెండుగా ఉండటం వల్ల బ్యాంకు పని లో ఆదాయాలు చేకూరుతాయి. ప్రతి కార్యకలాపానికి అనుభవజ్ఞుడైన వ్యక్తిని నియమించడం సాధ్యపడుతుంది.
- ❖ తక్కువ వడ్డీ రేట్లకు నిధులను సమకూర్చుకునే అవకాశం ఉంటుంది. పెద్ద బ్యాంకు పట్ల ప్రజలకు నమ్మకం ఎక్కువగా ఉంటుంది.
- ❖ విదేశీ మార్గంలో వ్యాపార వ్యవహారాలు నిర్వహించవచ్చు.
- ❖ అధిక స్థాయిలో విత్త వర్తకులు ఉండడం దేశంలో వివిధ ప్రాంతాలలో బ్రాంచీలు విస్తరించి ఉండడం వల్ల ప్రజలకు బ్యాంకు పట్ల నమ్మకం పెరుగుతుంది.

౨. **నష్టభయాన్ని భరించే శక్తి:** - బ్రాంచి బ్యాంకింగ్ వ్యవస్థకు నష్టభయం తక్కువగా ఉంటుంది. నష్టభయాన్ని ఎదుర్కొనే శక్తి ఎక్కువగా ఉంటుంది.

- ❖ వివిధ ప్రాంతాలలో ఉండే వివిధ రకాలైన వ్యాపార సంస్థలకు పరపతిని అందజేయడం వల్ల బ్యాంక్ పతనం చెందే అవకాశాలు బహు తక్కువగా ఉంటాయి.

- ❖ కొన్ని బ్రాంచీలు నష్టాన్ని పొందిన మిగిలిన బ్రాంచీలు పొందే లాభం ఆ నష్టాన్ని పూడ్చుకోవచ్చు.
- ❖ అధిక మొత్తంలో ద్రవ్య వనరులు ఉండడంవల్ల ఎట్లాంటి కష్ట నష్టాలనైనా ఎదుర్కొనే శక్తి ఉంటుంది.

**3.నగదు నిల్వలలో పొదుపు**:- ప్రతి బ్రాంచి ఎక్కువ నగదు నిల్వలను ఉంచవలసిన అవసరం ఉండదు. అవసరమైనదాని కన్నా నగదు నిల్వలు, ఉంచినట్లయితేలాభాలు తగ్గుతాయి.ఏ బ్రాంచి కై నా ఎప్పుడైనా నగదు నిల్వలు సరిపోక పోతే ఇతర బ్రాంచీల నుండి బదిలీ చేసుకోవచ్చు

**4.నిధుల బదిలీ సులభతరం:-** ఖాతాదారులు తమ వ్యాపార అవసరాల నిమిత్తం నగదును ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి తరలించమని సాధారణంగా కోరతారు. బ్రాంచీలు వివిధ ప్రాంతాలలో విస్తరించి ఉండడం వల్లఖాతాదారులు ఇతరులు డిమాండ్డ్రాఫ్ట్ ద్వారా ఆన్ లైన్ ద్వారా వేరొక ప్రాంతంలోని పట్టణాలకు ద్రవ్యాన్ని తరలించమని కోరినట్లయితే ఆ పనిని బ్రాంచి బ్యాంకింగ్ సులభంగా నిర్వహించగలదు . దీనివలన ద్రవ మార్పులకు కష్టం తో పాటు ఖర్చు కూడా తగ్గుతుంది.

**5.డిపాజిట్లు, రుణాలను వివిధ ప్రాంతాల మధ్య విభజించడం**:- వివిధ ప్రాంతాలలో బ్రాంచి ఆఫీసులు ఉండడం వల్ల పొదుపులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల నుండి నిధులను సమీకరించి రుణ సౌకర్యాలు ఎక్కువగా కలగ చేయవలసిన ప్రాంతాలకు ఆ నిధులను బదిలీ చేయవచ్చు.రుణాలకైపొందే హామీలు తన ఖాతాల లో ఎంపిక చేసుకోవడానికి సౌలభ్యం ఉంటుంది.

**6.వడ్డీ రేట్లు ప్రాంతీయ అసమానతల తొలగింపు**:- దేశంలో వివిధ ప్రాంతాలలో బ్రాంచి ఆఫీసులు ఉండడం వల్ల అధిక వడ్డీ ప్రాంతాల నుండి తక్కువ వడ్డీ ఉన్న

ప్రాంతాలకు నిధులను బదిలీ చేయవచ్చు ఫలితంగా వడ్డీ రేట్లు లో ఉండే అసమానతలను తగ్గించవచ్చు.

**7.బ్యాంకు నిధులను సక్రమంగా పంపిణీ చేయడం**:- బ్యాంక్ సేకరించిన డిపాజిట్లు మూలధనం సక్రమంగా ఉపయోగించు కోవచ్చు. పెట్టుబడులు పెట్టడానికి అవకాశాలు తక్కువగా ఉన్న ప్రాంతాల నుండినిధులను రుణసౌకర్యాలు ఎక్కువ కోరుకునే ప్రాంతాలకు తరలించిని ధులను సక్రమంగా ఉపయోగించి లాభాలను పెంచుకోవచ్చు.

**8.ఖాతాదారులకు గణనీయమైన సేవలు అందించటం**:- బ్రాంచి బ్యాంకింగ్ విధానంలో ఖాతాదారులకు విశిష్టమైన సేవలు అందించవచ్చు. ప్రస్తుత కాలంలో ATM సౌకర్యాలు, ఆన్ లైన్ సౌకర్యాలు, ఇతర బ్యాంకింగ్ సౌకర్యాలను బ్రాంచి బ్యాంకులు కలుగజేయడం వల్ల బ్యాంకులతోవ్యాపారం చేయడం సులభమైన పని అయింది.టెలి బ్యాంకింగ్ ఆన్ లైన్ బ్యాంకింగ్ వల్ల ఖాతాదారులు బ్రాంచి వద్దకు ఫోనక్కర లేకుండా తన అవసరాలను తీర్చుకుంటున్నరు.ఖాతాదారులు సులభంగా డబ్బును ఒక చోట నుండి మరొక చోటికి తరలించ గలరు.

**9.వెనుకబడిన ప్రాంతాలలో బ్రాంచీలు:-** భారతదేశం వంటి పెద్ద దేశంలో బ్యాంకింగ్ సౌకర్యాలను లోగడ నోచుకోని వెనుకబడిన ప్రాంతాలకు, మారుమూల గ్రామాలకు బ్యాంకింగ్ సౌకర్యాలను కలగజేసే సౌకర్యాన్ని ఈ పద్ధతి కలుగ జేసింది.గ్రామీణ ప్రాంతాలలో నిద్రాణంగా ఉన్నపొదుపు లనుసమీకరించటం,వ్యవసాయం, కుటీరపరిశ్రమలు, చేతివృత్తుల వారికి, స్వయం ఉపాధి కోసం కృషి చేసేవారికి రుణసౌకర్యాలు కలుగజేసే అవకాశం బ్యాంకులకు కలిగింది.

**10.పటిష్ఠమైన కేంద్ర బ్యాంక్ పర్యవేక్షణ:**-బ్రాంచి బ్యాంకింగ్ విధానంలో కేంద్ర బ్యాంకుకు బ్యాంకింగ్ వ్యవస్థ పై పటిష్ఠమైన నియంత్రణ, పర్యవేక్షణ ఉంటాయి. బ్యాంకుల కేంద్ర కార్యాలయాలకు తన విధానాలను, నియంత్రణా పద్ధతులను తెలపడం ద్వారా కేంద్ర బ్యాంకు బ్యాంకింగ్ వ్యవస్థ పై అజమాయిషీ చేయవచ్చు. ప్రతి బ్రాంచి తన విధానాలను తానుగా తెలపవలసిన అవసరం ఉండదు.హెడ్ ఆఫీసులు ఆ పనిని నిర్వహిస్తాయి.

**బ్రాంచి బ్యాంకింగ్ లోపాలు** :- బ్రాంచి బ్యాంకింగ్ పద్ధతిలోఈ క్రింది లోపాలు కలవు.

1. **నిర్వహణ,పర్యవేక్షణలో కష్టాలు**:-బ్రాంచి బ్యాంకింగ్ పద్ధతిలో నిర్వాహణ పర్యవేక్షణలో లోపాలు ఉండడం సహజం, హెడ్ఆఫీస్ డిల్లీలోనో ముంబాయిలోనో ఉండి బ్రాంచీలు దేశంలో వివిధ ప్రాంతాలలో విస్తరించి ఉండడం వల్ల కన్యాకుమారి లోని బ్రాంచి పైన కానీ షిల్లాంగ్లో ఉన్న బ్రాంచి పైన కాని పర్యవేక్షణ కష్టతరంగా ఉంటుంది. నిర్వహణ హెడ్ ఆఫీసులో కేంద్రీకృతమై ఉండడం వల్ల, నిర్వహణ లోపభూయిష్టంగానూ , నిధులు ఉపయోగంలో అనేక అక్రమాలు చోటు చేసుకొనిఉండడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.బ్రాంచి మేనేజర్ ప్రతి చిన్న విషయానికి కూడాహెడ్ ఆఫీసు నుండి అనుమతులు పొందాల్సి ఉండటం వల్ల రుణ సౌకర్యాలు కలుగజేయడంలో కాలయాపన ఎక్కువగా ఉంటుంది.
2. **బ్రాంచి మేనేజర్ల లలో చొరవ లోపం** :-బ్రాంచ్ మేనేజర్లు, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోనలేరు . ప్రాంతీయ కార్యాలయం లేదా పై అధికారులు పచ్చ జెండా చూపనిదే కార్యకలాపం పూర్తి అవ్వదు.

3. **గుత్తాధిపత్య ధోరణులు :-**అనేక బ్రాంచీలు ఉన్న పెద్ద బ్యాంకులలో గుత్తాధిపత్యధోరణులు ఎక్కువగా కనిపిస్తాయి. సాధారణంగా బ్యాంకు డైరెక్టర్లే పారిశ్రామిక సంస్థ డైరెక్టర్లుగా ఉండడం వల్ల వారి ఆధీనంలో ఉన్న సంస్థలకు నిధులను తరలించడం జరుగుతుంది. తక్కువ సంఖ్యలో ఉన్న పెద్ద బ్యాంకు లు బ్యాంకింగ్ వ్యవస్థ అంతటి పైన ఆధిపత్యం చలాయించే అవకాశం ఉంది.
4. **అసమర్థపు బ్రాంచీలు :-** ఈ వ్యవస్థలో నష్టాలతో ఉన్న ఆర్థిక శక్తి లోపించిన బ్రాంచీలు కూడా ఉంటాయి. ఆ బ్రాంచీలు పొందే నష్టాలు ఇతర బ్రాంచీల పైతమ ప్రభావాన్ని చూపుతాయి.
5. **ప్రాంతీయ అసమానతలు** :- ఈ వ్యవస్థలో వెనుకబడిన చిన్న ప్రాంతాలలో సేకరించిన డిపాజిట్లను పెద్ద పారిశ్రామిక ప్రాంతాలకు తరలించే ప్రమాదం లేకపోలేదు. అట్లా జరిగినట్లయితే ప్రాంతీయ అసమానతలు పెరుగుతాయి.
6. **బ్రాంచీల మధ్య సమన్వయ లోపం** :- అనేక బ్రాంచీలు ఉంటే వాటి మధ్య సమన్వయం సాధించడం కష్టం.బ్యాంకు విధానాలు ఒకే తరహాలో అన్ని బ్రాంచీలలోను అమలు పరచడం కష్టసాధ్య మవుతుంది.
7. **ఖాతాదారులతో వ్యక్తిగత పరిచయ లోపం** :-బ్రాంచి మేనేజర్లు తరచు బదిలీలకు గురికావటం వల్ల ఖాతాదారులతో వ్యక్తిగత సంబంధాలు ఏర్పరచుకోలేరు. ఏర్పరచుకోవడానికి ఉత్సాహ పడరు. ఖాతాదారుల ఆర్థిక స్థితులపై అవగాహన ఉంటే రుణం ఎవరికి ఇవ్వవచ్చు, ఎవరికి ఇస్తే ప్రమాదమో తెలుస్తుంది.

★★★★★★★★★★★★★★★★★★★★

## 2.3. పెట్టుబడి బ్యాంకు:

పరిచయం:పారిశ్రామిక సంస్థలను ప్రారంభించి వాటికి కావలసిన మూలధనాన్ని సమకూర్చే బ్యాంకులను పెట్టుబడి బ్యాంకులు అంటారు. ఈ బ్యాంకులు పరిశ్రమలకు కావలసిన దీర్ఘకాలిక రుణాలు మాత్రమే అందజేస్తాయి. పారిశ్రామిక సంస్థల షేర్లు,రుణపత్రాలలో పెట్టుబడి పెడతాయి. పెట్టుబడి బ్యాంకులు స్వల్పకాలిక రుణాలు జోలికి పోవు. ఇంగ్లండులో ప్రారంభం నుండి వాణిజ్య బ్యాంకులతో పాటు పెట్టుబడి బ్యాంకింగ్ వ్యవస్థను కూడా నిర్వహించి ఆ దేశ పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో తోడ్పడింది. పెట్టుబడి బ్యాంకులనే 'అభివృద్ధి బ్యాంకు' అనికూడా అంటారు.

పరిశ్రమలకు స్వల్పకాల అవసరాల కంటే దీర్ఘకాలిక అవసరాలకు ఎక్కువ ధనం అవసరం దీర్ఘకాలిక అవసరాలు అనగా స్థిరాస్తులు కొనుగోలు చేయుటకు తప్పనిసరిగా ఋణాలు అవసరం. ఒక్కసారి వ్యాపార విస్తరణ, ఆధునికీకరణ సందర్భాలలో కూడా, ఈ దీర్ఘకాలిక రుణాలు అవసరం. ఈ దీర్ఘకాలిక అవసరాలకు దీర్ఘకాలిక రుణాలను మంజూరు చేసే బ్యాంకులను పెట్టుబడి బ్యాంకు లేదా పారిశ్రామిక బ్యాంకు అందరు.

మనదేశంలో 1947 తర్వాత ప్రభుత్వం ఎక్కువగా పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థలను స్థాపించింది. అందులో ముఖ్యమైనది భారత పారిశ్రామిక విత్త సహాయ సంస్థ (IFCI) భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు (IDBI) రాష్ట్ర పారిశ్రామిక విత్త కార్పొరేషన్లు (SFCS), జీవిత బీమా సంస్థ (LIC) సాధారణ బీమా సంస్థ(GIC) మ్యూచువల్ ఫండ్స్ లను పెట్టుబడి బ్యాంకులుగా పరిగణిస్తాము. భీమా సంస్థలు మ్యూచువల్ ఫండ్స్ పారిశ్రామిక సంస్థల

వాటాలలోనూ, బాండ్లలోనూ పెట్టుబడి పెడతాయి. ఇవి ప్రముఖమైన పెట్టుబడి సంస్థలు, బీమా సంస్థలు ప్రీమియంల ద్వారా సంక్రమించిన వనరులను మ్యూచువల్ ఫండ్స్ యూనిట్లు అమ్మడం ద్వారా సమీకరించిన పొదుపులను పారిశ్రామిక సంస్థల షేర్ల లోనూ, రుణపత్రాలలో పెట్టుబడి పెడతాయి.

**పెట్టుబడి బ్యాంకుల యొక్క పాత్ర లేదా పారిశ్రామిక బ్యాంకుల యొక్క పాత్ర:**

1. పారిశ్రామిక బ్యాంకు యొక్క కార్యకలాపాలలో ఎక్కువ శాతం సలహా రూపంలో కనపడును. కంపెనీల సంలీనం, కొనుగోలు చేయు సందర్భాలలో, పెట్టుబడి బ్యాంకు సరియైన సలహాలు చేయను.
2. కంపెనీలు సంలీనం, కొనుగోలు చేయు సందర్భాలలో కూడా పెట్టుబడి బ్యాంకు పూర్తి సహకార, సలహాలను అందించును.
3. కంపెనీలు సంలీనం, కొనుగోలు జరిగినప్పుడు వాటి ఆవశ్యకత, ప్రయోజనాలు గూర్చి ఈ పెట్టుబడి బ్యాంకు పూర్తి సమాచారం అందించును.

వాస్తవానికి భారతదేశంలో పెట్టుబడి బ్యాంకింగ్ విధానానికి, మిగతా బ్యాంకింగ్ విధానాలకు అనుకున్నంత తేడా లేదు. అన్ని బ్యాంకులు ప్రస్తుత కాలంలో అన్ని రకాల సేవలను అందించి, ఒక ప్రత్యేకతను ఏర్పాటు చేసుకొనుటకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధానంగా చూచినట్లయితే పెట్టుబడి బ్యాంకు మూలధన మార్కెట్ లో ఆర్థిక అవసరాలను, పరిశ్రమలకు మళ్లింపు చేయు ప్రక్రియలో ఎక్కువ పని చేయుచుండును. అంతర్జాతీయ దృష్టి లో చూసినట్లయితే పెట్టుబడి బ్యాంకులు, పారిశ్రామిక బ్యాంకులు అభివృద్ధికి ఎంతగానో పని చేయు చున్నాయి.

★★★★★★★★★★★★★

## 2.4. బ్యాంకింగ్ లో నవకల్పనలు:

**పరిచయం:** దేశ ఆర్థిక వ్యవస్థకు బ్యాంకులు చాలా ముఖ్యమైనవి. దేశ ఆర్థిక రాజకీయ సామాజిక పరిస్థితులను బట్టి ఈ బ్యాంకులు తమ విధానాలను రూపొందించు కొనవలసి ఉంటుంది. ఇటీవల కాలంలో బ్యాంకింగ్ వ్యవస్థలో అనేక నూతన పరిణామాలు సంభవించాయి. వాటి దృక్పథంలో లేదా పద్ధతులలో లేదా విధానాలలో గణనీయమైన ఆశ్చర్యకరమైన మార్పులు వచ్చినాయి. గత నాలుగు దశాబ్దాల కాలంలో బ్యాంకులు దేశంలోని గ్రామీణ ప్రజల ఆర్థిక, సామాజిక, ఉన్నతికి, జాతి సర్వతోముఖాభివృద్ధికి అంతకుముందు అనుసరిస్తున్న పాత బ్యాంకింగ్ విధానాలను విడనాడి నవకల్పనతో కూడిన బ్యాంకింగ్ విధానాలను అమలు పరుస్తున్నాయి.

నవకల్పనలతో కూడిన బ్యాంకింగ్ విధానం అంటే డిపాజిట్ల స్వీకరణ, పరపతి పంపిణీ మరియు నిర్వహణ మొదలైన విషయాలలో నూతన పద్దతులు, పథకాలు, విధానాలు అమలు చేయడం డిపాజిట్లను పెద్ద మొత్తాలలో స్వీకరించడానికి ఆకర్షణీయమైన పలు వినూత్న పొదుపు పథకాలను బ్యాంకులు ప్రవేశపెట్టినాయి. అందులో విద్య డిపాజిట్ల, నిరంతర పించన్ పథకం, పదవీ విరమణ పథకం, గృహలక్ష్మి డిపాజిట్ పథకం, రికరింగ్ డిపాజిట్ పథకం మొదలైనవి. ముఖ్యమైన పొదుపు పథకాలు. దూర ప్రాంతాల నుంచి కూడా డిపాజిట్లను స్వీకరించడానికి మొబైల్ బ్యాంకు బ్రాంచీలను ఏర్పాటు చేయడం జరిగింది. డిపాజిట్ల సేకరణ లో ఉన్న పలు ఇబ్బందులను ఎదుర్కొని డిపాజిట్లను పెంచడానికి కొత్త పద్ధతులను అవలంబిస్తే విజయవంతంగా బ్యాంకులు ముందడుగు వేస్తున్నాయి.

బ్యాంకింగ్ రంగంలో అనేక నవకల్పనలు చోటు చేసుకున్నాయి. అవి: ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్, ఆన్ లైన్ బ్యాంకింగ్,ఇంటర్ నెట్ బ్యాంకింగ్, ఎనీవేర్ బ్యాంకింగ్ మొదలగునవి. వీటి గురించి ఈ దిగువ చర్చించడమైనది.

a.**ఆన్ లైన్ బ్యాంకింగ్:** ఆన్ లైన్ బ్యాంకు ను ఇంటర్నెట్ బ్యాంకింగ్ అని కూడా అంటారు. వర్చువల్ బ్యాంకింగ్ విధానంలో ఆన్ లైన్ బ్యాంకింగ్ అనేది ఒక తప్పనిసరి ఆవశ్యకం. ఇక్కడ వినియోగదారులకు ఎలక్ట్రానిక్ ఛానల్స్ ద్వారా బ్యాంకింగ్ సేవలు అందచేయబడతాయి. భారతదేశంలోని చాలా వరకు బ్యాంకులు సాంప్రదాయిక బ్యాంకింగ్ సేవల నుండి కంప్యూటర్ ఆధారిత బ్యాంకింగ్ సేవలను అందిస్తున్నాయి.

ఇంటర్ నెట్ సౌకర్యం అందుబాటులో ఉన్న ఏ వినియోగదారుడు అయినా ఆన్ లైన్ బ్యాంకింగ్ కార్యకలాపాలు చేపట్టవచ్చు. బ్యాంకులకు దగ్గరలో వినియోగదారులు నివసించనట్లయితే అలాంటి సందర్భాలలో వినియోగదారులకు మరియు బ్యాంకులకు ఆన్ లైన్ బ్యాంకింగ్ ప్రయోజనకారిగా ఉంటుంది. ఆన్ లైన్ బ్యాంకింగ్ సౌకర్యం ద్వారా ఖాతాదారు తన బ్యాంక్ అకౌంట్ బ్యాలెన్స్ లను బ్యాంకులు అందించే విలువ ఆధారిత సేవలను మరియు ఇతర పథకాల గురించి తెలుసుకోవచ్చు. కేవలం ఒక బటన్ క్లిక్ తోనే తాను బ్యాంకులో చేసిన వ్యాపార వ్యవహారాలు చరిత్రను ఖాతాదారుడు తెలుసు కోగలుగుతాడు అదే విధంగా తన బ్యాంకు ఖాతా నుంచి ఇతరులకు సోమ్మును బదిలీ చేయవచ్చును. టెలిఫోన్ ఛార్జీలు, విద్యుత్ ఖర్చులు, బీమా ప్రీమియంలు మొదలైన అంశాలన్నీ ఖాతాదారు ఇంటి వద్ద నుంచి వ్యవహారాలను సజావుగా జరపవచ్చు

**b.డెబిట్ కార్డులు**: డెబిట్ కార్డులను బ్యాంకు జారీ చేయడానికి ముందుగా బ్యాంకుకు చెల్లించిన తర్వాత మాత్రమే ఈ ప్లాస్టిక్ కార్డులు బ్యాంకులు జారీ చేస్తుంది. వ్యక్తులు బ్యాంకు లో అకౌంట్ తెరిచిన తర్వాత వ్యక్తిగత గుర్తింపు నెంబరు (Personal Identification Number - pin) తో కూడిన డెబిట్ కార్డును బ్యాంకు జారీ చేస్తుంది.  ఈ కార్డు తో వ్యాపార సంస్థలలో వస్తువులను కొనుగోలు చేసి ఇ-బిల్లు తయారు చేసే ముందు షాప్ లో swipe మెషిన్ మీద ఖాతాదారు pin నంబరు ను నమోదు చేస్తారు. ఈ కార్డును ఎలక్ట్రానిక్ టెర్మినల్ లో swipe చేసినప్పుడు ఆ కొనుగోలుకు సంబంధించినది లేనిది తెలుపుతుంది. కస్టమర్ డిపాజిట్ చేసిన సొమ్ము కన్నా ఎక్కువ ఈ కార్డు ద్వారా ఖర్చు పెట్టలేడు. డెబిట్ కార్డులు ATM కార్డులు గా కూడా పనిచేస్తాయి

**c.క్రెడిట్ కార్డులు:**1980లలో వాణిజ్య బ్యాంకులు క్రెడిట్ కార్డులను జారీచేయడం ప్రారంభించాయి. మొదటగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఘనత ముఖ్యంగా ఆంధ్ర బ్యాంకుకు చెందుతుంది. బ్యాంకులో అకౌంట్ ఉన్న ఖాతాదారుకు అతడి ఆర్థిక శక్తి మేరకు పరపతి పరిమితిని విధిస్తూ క్రెడిట్ కార్డులను బ్యాంకు ఇస్తుంది. ముందుగా ఖాతాదారుకు మంజూరు చేసిన పరపతిని బ్యాంక్ నిర్ణయిస్తుంది. ఖాతాదారు అకౌంట్లో ఉన్న బాలన్స్ కు ఈ కార్డును ఉపయోగించగల సొమ్ముకు సంబంధం ఉండదు. ఇది క్రెడిట్ కార్డు అవడంవల్ల ఈ కార్డును ఉపయోగించి వ్యాపార సంస్థల నుండి వస్తువులను కొనవచ్చు, హోటల్ బిల్లులు చెల్లించవచ్చు, రైల్వే మరియు విమాన టికెట్లు కొనవచ్చు. బ్యాంకు విధించిన పరపతికి లోబడి ఖాతాదారునికి పరపతి ఏర్పాటు ఏర్పడుతుంది.ఖర్చుపెట్టిన మొత్తాన్ని నిర్ణీత తేదీలలో ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసి ఉంటుంది.

**క్రెడిట్ కార్డు వలన ఉపయోగాలు:**

1. క్రెడిట్ కార్డులు వలన చాలా ఉపయోగాలు ఉన్నాయి వాటిలో ద్రవ్యాన్ని తీసుకొని పోవడంలో ఉండే నష్టభయాన్ని తొలగించి ద్రవ్యంకు మారుగా వినిమయ సాధనంగా ఈ కార్డు పనిచేస్తుంది.
2. ప్రతి నెల కార్డు కలిగి ఉన్నవారు తాము ఉపయోగించిన మొత్తం సొమ్మును బ్యాంకుకు చెల్లించాల్సి ఉంటుంది. ఈ చెల్లించవలసిన మొత్తాం పెద్ద మొత్తం అయితే EMI **(Equated Monthly Instalment)** ద్వార చిన్న మొత్తాలలో లో కూడా చెల్లించవచ్చును.
3. సక్రమంగా చెల్లింపులు చేస్తే వడ్డీ ఏమాత్రం ఉండదు.
4. వీటి ఆధారంతో అమ్మకాలను వ్యాపార సంస్థలు పెంచుకో గలుగుతున్నాయి.

**d. SMS బ్యాంకింగ్**: దీనిని సంక్షిప్త సమాచార సేవ బ్యాంకింగ్ (Short Message Service Banking) అని కూడా అంటారు. బ్యాంకు తమ ఖాతాదారులకు మొబైల్ ఫోన్ కు ఖాతా సమాచారాన్ని ఎప్పటికప్పుడు సంక్షిప్తంగా చేరవేస్తారు. దీనివల్ల ఖాతాదారుడు తన ఖాతా సమాచారాన్ని వెంటనే తెలుసు కుంటాడు ఖాతాదారుడు బ్యాంకులో వ్యవహారాలు జరిగిన ప్రతిసారి SMS పంపడం జరుగుతుంది.

**e.ఈమెయిల్ బ్యాంకింగ్:** ఎలక్ట్రానిక్ మెయిల్ ద్వారా బ్యాంకరు ఖాతాదారులకు సేవలు అందించడం అనగా ఖాతాదారుడు తనకు అవసరమైన బ్యాంకింగ్ పనులకు బ్యాంకరకు ఈమెయిల్ ద్వారా కమ్యూనికేట్ చేస్తూ నిర్వర్తింప చేసుకోవచ్చు. బ్యాంకరు ఖాతాదారుని ఖాతా వివరాలను ప్రతి నెల చివరన ఈ మెయిల్ ద్వారా చేరవేయడం జరుగుతుంది.

**f.మొబైల్ బ్యాంకింగ్:** ఈ మధ్యకాలంలో సెల్ ఫోన్ల వాడకం విపరీతంగా పెరిగింది. ప్రతి వ్యక్తి ఆడ, మగ తేడా లేకుండా సెల్ ఫోన్లు ఉపయోగిస్తున్నారు. ఈ పరిణామాన్ని వాణిజ్య బ్యాంకులు తమకు అనుగుణంగా మలుచుకొన్నాయి. బ్యాంకు సేవలు వినియోగదారులకు అందజేయడానికి ఖర్చు తక్కువ, సామర్థ్యం గల మాధ్యమంగా మొబైల్ బ్యాంకింగ్ ఉపయోగాన్ని బ్యాంకులు గమనించారు. దూర ప్రాంతాలలోనూ, గ్రామీణ ప్రాంతాలలోనూ ఏ విధమైన ఖర్చులేకుండా సెల్ ఫోన్ ద్వారా బ్యాంకు సేవలను ఖాతాదారులకు అందిస్తున్నారు.

**g. ATM బ్యాంకింగ్:**వీటిని ఆటోమేటెడ్ టెల్లర్ మిషన్స్ అంటారు. దీనిలో కంప్యూటర్ నిక్షిప్తం చేయబడి ఉంటుంది.. వీటిని బ్రాంచీలలోను పట్టణాలలో ముఖ్య ప్రదేశాలలోనూ రైల్వేటేషన్ , పెద్ద బస్టాండులోను, కూడలి ప్రాంతాలలోనూ నెలకొల్పుతారు. కస్టమర్లకు త్వరితగతిన డబ్బు కావలసిన లేదా నగదు లేదా చెక్కు డిపాజిట్ చేయదలుచుకొన్న ATM కు పోయి ఈ వ్యవహారాలను పరిష్కరించుకోవచ్చు. వివిధ ప్రాంతాలలో స్థాపించిన ATM లు బ్యాంకు లోని హోస్ట్ కంప్యూటర్ తో అనుసంధానం చేయబడి ఉంటుంది. అందువల్ల ATM ద్వారా ఏ వ్యవహారం నిర్వహించిన అది బ్యాంకు లోని కంప్యూటర్ ద్వారా కస్టమర్ అకౌంట్ లో నమోదవుతుంది. ATM లు స్వయం సేవ బ్యాంకింగ్ కేంద్రాలు అని చెప్పవచ్చు. ఖాతాదారుకు ATM కార్డు నొక దానిని బ్యాంకు అందజేస్తుంది. ఈ ప్లాస్టిక్ కార్డు చెక్కుకు ప్రత్యామ్నాయంగా పనిచేస్తుంది. అందువల్ల బ్రాంచికి స్వయంగా పోనవసరం లేదు. 24 గంటల్లో ఎప్పుడైనా ATM ద్వారా వ్యవహారాలను పరిష్కరించుకోవచ్చు. క్యాషియర్లు నిర్వహించే విధులను ATM నిర్వహిస్తుంది. ATM కార్డును ATM మెషిన్ లో insert చేసి pin ఫీడ్ చేయాలి. అప్పుడు కస్టమర్ అకౌంటుకు

సంబంధించిన సమాచారం అందిస్తుంది ATM లో ఉండే స్క్రీన్ మీద కనపడే ఏ సమాచారాన్నైనా కస్టమర్ ఆదేశాల మేరకు అమలు పరుస్తుంది. నగదు డిపాజిట్ స్వీకరించడం. సొమ్ము అకౌంట్ల మధ్య ట్రాన్స్ ఫర్ చేయటం లాంటి పనులు నిర్వహిస్తుంది ఆన్ లైన్ ATM అయితే తన స్వస్థలం లోనే కాక బ్యాంకు బ్రాంచీలు ATM లో ఉన్న అన్ని పట్టణాల్లోనూ, ప్రదేశాలలోనూ సేవలను అందిస్తుంది. కొన్ని బ్యాంకులు ATM లను అనుసంధానం చేసినట్లయితే ఖాతాదారుల అలా ఏ నెట్ వర్క్ ATM కు అయినా ఏ బ్యాంకు ATM కైనా వెళ్లి వ్యవహారాలను పరిష్కరించుకోవచ్చు. ATM 24 గంటలు పని చేస్తుంది.ATM కార్డు డెబిట్ కార్డు క్రింద కూడా పనిచేస్తుంది. అంటే వ్యాపార సంస్థలలో ఈ కార్డు ద్వారా వస్తువులను కొనుగోలు చేయవచ్చు.

★★★★★★★★★★

## 2.5. RTGS మరియు NEFT కుమధ్య గల వ్యత్యాసాలు:

Real Time Gross Settlement కు మరియు National Electronic Funds Transfer ద్వారా కస్టమర్ల సొమ్మును వేరే కస్టమర్ల పేరిట సులభంగా బదిలీ చేయవచ్చు. ఈ రెండు కూడా సొమ్ము బదిలీ చేయడానికి ఉద్దేశించబడిన బ్యాంకింగ్ విధానాలే అయితే వీటి మధ్య గల వ్యత్యాసాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

NEFT అనేది ఎలక్ట్రానిక్ ఫండ్ బదిలీ విధానం ఇది Deferred Net Settlement (DNS) ఆధారంతో పనిచేస్తుంది బదిలీకి కొంత సమయం పడుతుంది. ప్రతి బదిలీని వెంటనే చేపట్టరు. వ్యవహారాలను సమూహాలుగా స్వీకరించి, సొమ్ము బదిలీ కార్యకలాపాన్ని నిర్వహిస్తారు. ఒక నిర్దిష్ట కాలానికి వచ్చిన బదిలీ అభ్యర్థనలు అన్ని ఒకేసారి చేపడతారు. అనగా ప్రతి బదిలీ

అభ్యర్థనను విడివిడిగా స్వీకరించారు. ప్రస్తుతం బ్యాంకులు NEFT వ్యవహారాలను గంటల ప్రాతిపదికపై చేపడతారు. ఉదాహరణకు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల లోపు 12 సెటిల్ మెంట్స్ ను నిర్వహిస్తారు. శనివారం మాత్రం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 6 సెటిల్ మెంట్స్ ను స్వీకరిస్తారు. నిర్దిష్ట కాలవ్యవధి ముగింపు వచ్చే వరకు నగదు బదిలీ అభ్యర్థనలు స్వీకరించి, వాటిని ఒకే సారి బదిలీ చర్యలు తీసుకుంటారు.

అయితే RTGS వ్యవహారాలు విడివిడిగా జరపబడతాయి. అభ్యర్థన వచ్చిన వెంటనే లాంఛనాలను పూర్తి అవగానే బదిలీ స్వీకర్త ఖాతాకు 30 నిమిషాల వ్యవధిలోనే జమ చేయబడుతుంది. దేశంలోనే లేదా ప్రపంచంలోనే ఏ ప్రాంతానికి అయినా సొమ్మును సులభంగా బదిలీ కాబడుతుంది. కావున NEFT లోమాదిరిగా సొమ్ము బదిలీ కై నిరీక్షించ వలసిన అవసరం ఉండదు. RTGS విధానం నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది.

## 2.6. ఆఫ్ షోర్ బ్యాంకింగ్ ( Off shore Banking):

ఆఫ్ షోర్ అంటే తీరాన్ని దాటి అని అర్థం వస్తుంది. విదేశాలలో ఏర్పాటుచేసిన కేంద్రాలలో నాన్ రెసిడెంట్ డిపాజిటర్లకు, రుణగ్రస్తులకు ద్రవ్య దళారిగా పని చేయడాన్ని ఆఫ్ షోర్ బ్యాంకింగ్ అంటారు. ఈ కేంద్రాలను విదేశాలలో బ్యాంకులు ఏర్పాటు చేస్తాయి. దేశీయ విత్త మార్కెట్లో తో సంబంధం లేకుండా ఎట్టి దేశీయ నియంత్రణ, నిబంధనలకు లోను కాకుండా విదేశ కేంద్రాలలో పనిచేసే బ్యాంకింగ్ వ్యవస్థ ఇది. దేశీయ పన్ను చట్టాలు కూడా ఈ బ్యాంకులతో వ్యాపారం చేసే వారికి మినహాయింపు ఉంది. నాన్ రెసిడెంట్ డిపాజిటర్లకు,

రుణగ్రస్తులకు మాత్రమే ఆఫ్ షోర్ బ్యాంకింగ్ పనిచేస్తుంది ఎక్కువగా విదేశాలలో ఆఫ్ షోర్ బ్యాంకింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రత్యేక తరహా ఎంట్రిపో ద్రవ్య సేవలను అందించే పద్ధతి. టాక్స్ భారం తక్కువగా ఉండడం వల్ల ఆఫ్ షోర్ బ్యాంకింగ్ విధానం ప్రసిద్ధి చెందినది. ఈ సెంటర్లలో కఠినమైన ప్రభుత్వ నిబంధనలు ఉండవు. ఉదాహరణకు లండన్ హాంగ్ కాంగ్ సింగపూర్ న్యూయార్క్ ముఖ్యమైన విదేశి కేంద్రాలు

## ప్రశ్నలు

I.సంక్షిప్త సమాధాన ప్రశ్నలు

1. పెట్టుబడి బ్యాంకు అనగానేమి?

2. ATM బ్యాంకింగ్ అనగానేమి?

3. RTGS మరియు NEFT కు మధ్య గల వ్యత్యాసాలు తెలపండి.

4. SMS బ్యాంకింగ్అనగానేమి?

5. ఆన్ లైన్బ్యాంకింగ్ అనగానేమి?

6. క్రెడిట్ కార్డులు అనగానేమి?

7. మొబైల్ బ్యాంకింగ్ అనగానేమి?

8. డెబిట్ కార్డులు అనగానేమి?

II. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1.యూనిట్ బ్యాంకింగ్ అనగానేమి? లాభనష్టాలను తెలుపుము

2.బ్రాంచి బ్యాంకింగ్ అనగానేమి? లాభనష్టాలను తెలుపుము.

3.బ్యాంకింగ్ లో నవకల్పనలు అనగానేమి?భారతదేశంలోనే వాణిజ్య బ్యాంకుల యొక్క నవీన బ్యాంకింగ్ విధానాలను వివరించండి.

# UNIT – III

# బ్యాంకింగ్ అభివృద్ధి

## 3.1. దేశీయ బ్యాంకర్లు

**పరిచయం:** భారతదేశంలోనే బ్యాంకింగ్ వ్యవస్థను రెండు రకాలుగా విభజించవచ్చును అవి

1. సంఘటిత బ్యాంకింగ్ వ్యవస్థ
2. అసంఘటిత బ్యాంకు వ్యవస్థ.

వాణిజ్య బ్యాంకులు, సహకార బ్యాంకులు విదేశీ మారకపు బ్యాంకులు మొదలైనవి సంఘటిత బ్యాంకింగ్ వ్యవస్థ క్రిందికి వస్తాయి ఈ బ్యాంకులను ఈ మధ్యకాలంలో రూపొందించడం జరిగింది. దేశీయ బ్యాంకర్లు, వడ్డీ వ్యాపారస్తులు అసంఘటిత బ్యాంకింగ్ వ్యవస్థ క్రిందికి వస్తారు

భారతదేశంలో అతి పురాతన కాలం నుంచి దేశీయ బ్యాంకర్లు తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. దేశీయ బ్యాంకర్ల సేవలు మన దేశంలో వివిధ ప్రాంతాలలో వివిధ పేర్లతో పిలుస్తున్నారు. తమిళనాడులో దేశీయ బ్యాంకర్లను 'చెట్టియార్లు' అని, ఉత్తర భారతదేశంలో వీరిని 'షాహుకార్ల' ని 'మహాజన్' లని అంటారు. మహారాష్ట్రలో వీరిని 'షాఫ్' లని మరియు 'మార్వాడి' లని అంటారు. అలాగే బెంగాలులో 'సేట్'లని మరియు 'కోమట్లు' అని కూడా పిలుస్తారు.

భారత దేశ ఆర్థిక వ్యవస్థలో దేశీయ బ్యాంకర్లు ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. ఋణాలు ఇవ్వడంలో దేశీయ బ్యాంకర్లు అద్భుతమైన పాత్ర నిర్వహిస్తున్నారు. వీరు భారతీయ ద్రవ్య మార్కెట్లో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించి ఉన్నారు.

**దేశీయ బ్యాంకర్లు - నిర్వచనం:**ఇండియన్ సెంట్రల్ బ్యాంకింగ్ ఎంక్వరీ కమిటీ ప్రకారం " ప్రజల వద్ద నుండి డిపాజిట్లు స్వీకరించి, తిరిగి వాటిని అవసరం ఉన్న వ్యక్తులకు గాని లేదా వ్యాపార సంస్థలకు గాని ఋణం రూపంలో అందజేసే వ్యక్తిని గాని లేదా

భాగస్వామ్య సంస్థ లను గాని దేశీయ బ్యాంకర్లు అని అంటారు ఇవి హుండీలను కూడా డిస్కౌంట్ చేసు కుంటాయి.

**దేశీయ బ్యాంకర్లు - రకాలు :**మనదేశంలో దేశీయ బ్యాంకర్లను మూడు రకాలుగా విభజించవచ్చును.

1. పూర్తిగా బ్యాంకింగ్ వ్యాపారాన్ని మాత్రమే నిర్వహించే దేశీయ బ్యాంకర్లు.
2. వర్తకాన్ని మరియు బ్యాంకింగ్ వ్యాపారాన్ని చేసే దేశీయ బ్యాంకర్లు.
3. ఎక్కువగా వర్తకాన్ని చేస్తూ, మిగులు నిధులతో బ్యాంకింగ్ వ్యాపారం చేసే దేశీయ బ్యాంకర్లు.

**దేశీయ బ్యాంకర్ల - ప్రాముఖ్యత :**భారతీయ ద్రవ్య మార్కెట్లో దేశీయ బ్యాంకర్లు ఎంతో ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమిస్తున్నారు. ఈ దేశీయ వర్తకం అభివృద్ధికై రుణాలు మంజూరు చేస్తాయి. ముఖ్యంగా ఎక్కడైతే జాయింట్ స్టాక్ బ్యాంకులు తమ సేవలను విస్తరించలేదో అక్కడ దేశీయ బ్యాంకర్లు తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసి ప్రముఖ స్థానాన్ని ఆక్రమిస్తాయి.

మనదేశంలో జాయింట్ స్టాక్ బ్యాంకులు విస్తృతంగా గ్రామాలకు కూడా విస్తరించడంతో, దేశీయ బ్యాంకర్ల ఆధిపత్యం చాలావరకు తగ్గినప్పటికీ. ఇప్పటికీ కూడా ఇవి తమ వ్యాపారాన్ని కొనసాగిస్తూ గ్రామాలపై పూర్తి నియంత్రణ కలిగి ఉన్నాయి.

**దేశీయ బ్యాంకులు బహుళ ప్రచారం పొందడానికి గల కారణాలు:**

1. దేశీయ బ్యాంకర్లు చాలా త్వరగా పరపతి సౌకర్యాన్ని అందజేస్తాయి.
2. కమర్షియల్ బ్యాంకులు దరిచేరనీయని చిన్న చిన్న ఉత్పత్తిదారులకు కూడా అవి తమ సేవలను అందిస్తాయి.
3. ఇవి తమ ఖాతాదారులతో సన్నిహిత సంబంధాలు ఏర్పరుచుకుని వారిని ఆర్థిక అవసరాలలో ఆదుకుంటాయి.

4. ఇవి ఖాతాదారులకు రాబోయే ఆర్థిక ఇబ్బందులను తెలియ జెప్పి, పరపతి సౌకర్యం కల్పించడం వలనఒక బ్యాంకురు గానే కాకుండా మిత్రునిగా మరియు సలహాదారునిగా కూడా పేరు సంపాదించాయి.

**దేశీయ బ్యాంకర్లు - విధులు:**

1. **డిపాజిట్లను స్వీకరించుట:**దేశీయ బ్యాంకర్లు ప్రజల వద్ద నుండి మరియు వ్యాపారస్తుల నుండి బ్యాంకుల వలె డిపాజిట్లను అంగీకరిస్తారు. సాధారణంగా స్నేహితులు, చుట్టాల నుంచి దేశీయ బ్యాంకర్లు ఎక్కువగా డిపాజిట్లను అంగీకరిస్తారు. ఈ డిపాజిట్లు రెండు రకాలు అవి:

   (A) ఖాతాదారులు కోరిన వెంటనే చెల్లించవలసిన డిమాండ్ డిపాజిట్లు మరియు

   (B) నిర్ణీత కాల వ్యవధి తర్వాత చెల్లించవలసిన ఫిక్స్ డ్ డిపాజిట్లు.

   దేశీయ బ్యాంకర్లు వాణిజ్య బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీని ఈ డిపాజిట్లపై చెల్లిస్తారు.

2. **రుణాలు మంజూరు చేయుట:**దేశీయ బ్యాంకర్లు తమ ఖాతాదారులకు భూమి, పంటలు, బంగారం, వెండి, హుండీలు, ప్రాంసరీ నోట్లు మరియు వ్యక్తిగత హామీలపైరుణాలు అందజేస్తారు. వాణిజ్య బ్యాంకుల వద్ద ఎవరికైతే రుణాలు లభించవో, అలాంటి వారికి ఈ దేశ బ్యాంకర్లు రుణాలను అందజేస్తారు.

3. **హుండీ వ్యాపారం:**దేశీయ బ్యాంకర్లు హుండీలను వ్రాయడం, అంగీకరించడం, కొనడం మరియు అమ్మడం లాంటి అనేక వ్యాపార లావాదేవీలను నిర్వహిస్తారు.

4. **ఇతర విధులు:**దేశీయ బ్యాంకర్లు ఈ క్రింది ఇతర విధులను కూడా నిర్వహిస్తారు అవి:

A. దేశీయ బ్యాంకర్లు స్వంత చిల్లర వర్తకాన్ని నిర్వహిస్తాయి.

B. పెద్ద పెద్ద వాణిజ్య బ్యాంకులకు కమిషన్ ఏజెంట్లుగా వీరు పనిచేస్తారు.

C. వీరు స్పెక్యులేషన్ వ్యవహారాలలో కూడా పాల్గొంటారు.

**దేశీయ బ్యాంకర్ల యొక్క లోపాలు లేదా సమస్యలు:**

1. **బ్యాంకింగ్ మరియు నాన్ బ్యాంకింగ్ విధులు:**దేశీయ బ్యాంకర్లు బ్యాంకింగ్ మరియు నాన్ బ్యాంకింగ్ విధులను కలిపి నిర్వహిస్తాయి. దాంతో వాటి పనితీరు బ్యాంకింగ్ సూత్రాలకు అనుగుణంగా ఉండదు.
2. **దేశీయ బ్యాంకర్లు అసంఘటిత స్వభావానికి చెందినవారు**: దేశీయ బ్యాంకర్లు గ్రామాల్లో మరియు పట్టణాలలో సరైన వ్యవస్థీకరణ చేపట్టకుండా కాలం చెల్లిన పద్ధతులలోనే తమ కార్యకలాపాలను కొనసాగిస్తాయి.
3. **స్వల్ప మూలధనం** :ఇవి కొద్దిపాటి మూలధనంతో వ్యాపారం ప్రారంభించి మిత్రులు, శ్రేయోభిలాషులుమరియు చుట్టాల వరకుతమ వ్యవహారాలను పరిమితం చేస్తాయి.
4. **స్వల్ప డిపాజిట్లు:**ఇవి 'డిపాజిట్లు అంగీకరించుట' మరియు 'రుణాలు అందజేయుట' అనే రెండు సూత్రాలపై పనిచేస్తాయి. అంతే కాకుండా దేశీయ బ్యాంకర్లు యొక్క కార్యకలాపాలు తక్కువ ప్రదేశానికి పరిమితమై ఉండటం వలన, డిపాజిట్ల సేకరణ కూడా తక్కువగా ఉంటాయి.
5. **అధిక వడ్డీ రేటు**: అన్నిటికంటే ఎక్కువ సాంద్రత కలిగిన లోపం కారణమేమిటంటే, దేశీయ బ్యాంకర్లు ముఖ్య ఉద్దేశం అధిక లాభాలనార్జించుట.అంటే వినియోగదారుని యొక్క క్షేమం అనవసరం. ప్రస్తుత వాతావరణం లో కూడా

'మైక్రో ఫైనాన్స్' సంస్థలపై ప్రభుత్వం ఈ విషయమై సత్వర చర్యలు తీసుకోవడమైనది. ఒక 'ఆర్డినెన్స్' కూడా జారీ చేసింది.

6. **లోపాలతో కూడిన పరపతి పద్ధతులు:** ముఖ్యంగా దేశ బ్యాంకర్లు అసంఘటిత వ్యాపార లక్షణాలు కలిగి ఉండుట వలన వారి యొక్క కార్యకలాపాలు ఒక పద్ధతి పై జరగవు దీనివలన వారి యొక్క మనుగడ దెబ్బ తీయను.
7. **అనుత్పాదక కార్యకలాపాలకు రుణాలు మంజూరు చేయుట:** దేశీయ బ్యాంకర్లు పాత అప్పులపై వడ్డీ చెల్లించడానికి, కొత్త అప్పులను చెల్లించడానికి, పెళ్లిళ్లకు కు మరియు ఇతర అనుత్పాదక కార్యకలాపాలకు రుణాలు ఇస్తాయి. దాంతో వాటిని తిరిగి చెల్లించడం రుణ గ్రస్తులకు ఎంతో ఇబ్బంది కర మౌతుంది.
8. **వ్యాపార రహస్యాలు**: దేశీయ బ్యాంకర్లు తమ ఖాతాదారుల ఖాతాల వివరాలను ఎంతో రహస్యంగా ఉంచుతాయి. అవి తమ పుస్తకాలను ఆడిట్ చేయించవుమరియు లాభనష్టాలఖాతా తో పాటు ఆస్తి అప్పుల పట్టీని కూడా ముద్రించవు.
9. **ఖాతాదారులను మోసం చేయుట**: రుణం తీసుకున్న వ్యక్తుల సంతకం చేసిన దస్తావేజులను తారుమారు చేయడం మరియు వాటి లోని మొత్తాలను మార్చడం మొదలైన పనులు చేస్తుంటాయి.
10. **భారతీయ రిజర్వ్ బ్యాంక్ నియంత్రణ ఉండదు**: భారతీయ రిజర్వ్ బ్యాంకుకు దేశీయ బ్యాంకర్ల పనితీరుపైనియంత్రణ అమలు చేయడం కష్టతరమవుతుంది.

★★★★★★★★★★★★

## 3.2. సహకార బ్యాంకులు:

పరిచయం:గ్రామీణ ప్రజలకుఅవసరమయ్యే పరపతిని ప్రధానంగా వ్యవస్థీకృత రంగంలోని ద్రవ్య సహాయక సంస్థలు, అవ్యవస్థీకృత రంగంలోని వడ్డీ వ్యాపారస్తులు, దేశీయ బ్యాంకర్లు అందిస్తున్నారు. వీరిలో ఎక్కువ భాగం గ్రామీణ పరపతి వడ్డీ వ్యాపారుల ద్వారా సమకూర్చ బడుతుంది. అయితే వీరిచ్చె రుణాలపై అసాధారణమైన వడ్డీరేటును విధించడం వల్ల నిరుపేద రైతులకు అతి భారంగా ఉంది. అందుచేత వ్యవసాయ వనరులను గ్రామీణ ప్రాంతాలకు సహకార బ్యాంకు ద్వారా విస్తరించాల్సిన అవసరం ఏర్పడింది.

లాభాపేక్ష కాక, సహకార దృక్పథం, సేవా భావంతో పరపతి వ్యవస్థను సృష్టించి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను చేయడమే సహకార బ్యాంకుల ప్రధానా ఆశయంగాభావించవచ్చును. భారతదేశంలో సహకారోద్యమం 1904లో మొదలైంది.సమానత్వం మరియు ఒకే ఆశయంఅనే రెండు అంశాలు సహకార సంస్థల కురెండు కళ్ళు లాంటివి. "అందరి కోసం ఒక్కరు మరియు ఒక్కరి కోసం అందరూ" అనేది సహకార సూత్రము ఈ సూత్రము మీదే సహకార సంస్థలు పని చేస్తాయి.

సహకార సూత్రాల మీద బ్యాంకింగ్ వ్యాపారం చేసే సంస్థలను సహకార బ్యాంకులు అంటారు ఇతర బ్యాంకుల వలనే సహకార బ్యాంకులు కూడా వాటాలను జారీ చేసి మూలధనాన్ని సేకరిస్తాయి.ప్రజల వద్ద నుండి డిపాజిట్లను అంగీకరించి అవసరమైన వారికి రుణాల రూపంలో అందజేస్తాయి.

భారతదేశంలో ఎన్నో రకాల సహకార సంస్థలు పని చేస్తున్నాయి. వాటన్నిటినీ స్థూలంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి.

a. వ్యవసాయ సహకార బ్యాంకులు మరియు

b. వ్యవసాయేతర సహకార బ్యాంకులు

సహకార బ్యాంకింగ్ లో వ్యవసాయ సహకార బ్యాంకులు అన్నింటిపై ఆధిపత్యాన్ని కలిగి ఉన్నాయి. వ్యవసాయ సహకార బ్యాంకు లను తిరిగి రెండు రకాలుగా విభజించవచ్చును.అవి.

1. స్వల్పకాలిక పరపతిని అందజేసేవి.
2. దీర్ఘకాలిక పరపతిని అందజేసేవి

స్వల్పకాలిక పరపతి మూడంచెల వ్యవస్థను నడుస్తుంది. అవి.

a. రాష్ట్రస్థాయిలో - ప్రతి రాష్ట్రానికోక రాష్ట్ర సహకార బ్యాంకు,

b. జిల్లాస్థాయిలో - కేంద్ర సహకార బ్యాంకులు, మరియు

c. గ్రామస్థాయిలో - ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు.

**సహకార బ్యాంకుల - ప్రాముఖ్యత**: (Importance of co-operations banks)

భారతదేశంలో గ్రామీణ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడంలో సహకార బ్యాంకులు ఎనలేని కృషి చేశాయి. భారతదేశంలోని రైతాంగానికి సహకార రంగం ఒక చక్కని అభివృద్ధి కారకంగా పేర్కొనవచ్చును. సహకార బ్యాంకుల వలన ఈ క్రింది లాభాలు ఉన్నాయి.

1. **ప్రత్యామ్నాయ పరపతి:**లోపభూయిష్టమైన గ్రామీణ వ్యవసాయ పరపతి రంగంలో సహకార బ్యాంకులు క్రమశిక్షణ మరియు బాధ్యతగల 'ఒకరి కోసం అందరు మరియు అందరి కోసం ఒకరు' అనే నినాదంతో సహకార రంగాన్ని విజయవంతం చేసి (తక్కువ వడ్డీ రేట్లు ద్వారా) రైతులను వడ్డీ వ్యాపారుల నుంచి రక్షించింది.
2. **చౌకగా లభించే గ్రామీణ పరపతి:**సహకార పరపతి పద్ధతి, గ్రామీణ పరపతిని ప్రత్యక్షంగానూ మరియు పరోక్షంగానూ తక్కువ వడ్డీ రేట్లుకే లభించేటట్లు చేసింది.

3. **ఉత్పాదక రుణాలు:**వ్యవసాయదారులకు అధిక వ్యవసాయ ఉత్పత్తులు సాధించి, ఎక్కువ లాభాన్ని ఆర్జించి మరియు తిరిగి తాము ఆర్జించిన లాభాన్ని సహకార బ్యాంకుల లో పొదుపు చేసుకునే అవకాశాన్ని సహకార రంగం కల్పించింది.
4. **వ్యవసాయ పద్ధతులలో అభివృద్ధి:** అత్యుత్తమ వ్యవసాయ పద్ధతులు అమలు చేయుటకు అవసరమైన డబ్బును పరపతి రూపంలో అందజేసి మేలు రకం వ్యవసాయ వంగడాలు, ఎరువులు, పురుగుమందులు మరియు వ్యవసాయ యంత్రాలుకొనుగోలు చేయుటకు సహకార బ్యాంకులు ఉపయోగపడుతున్నాయి.
5. **1969 కి పూర్వం సహకార బ్యాంకుల పాత్ర**:1969లో వాణిజ్య బ్యాంకులను జాతీయం చేయకముందు రైతాంగానికి కేవలం సహకార బ్యాంకులు మాత్రమే పరపతిని అందజేసే వి. మొత్తం పరపతిలో సహకార పరపతి 1950- 51 లో 3.1% ఉంటే, 1961- 62 లో 15.5 శాతానికిపెరిగి, 1970- 71 నాటికి 22.7 శాతానికి చేరింది. వాణిజ్య బ్యాంకులు అందించే వ్యవసాయ పరపతి పరిశీలించినట్లయితే మొత్తం పరపతిలో 1950-51కి 0. 9 శాతం ఉంటే 1961-62 కు 0. 6 శాతానికి తగ్గి, 1970- 71 నాటికి 0.4 శాతానికి చేరింది. దీనిని బట్టి సహకార బ్యాంకులు వ్యవసాయ పరపతి నిఅందించుటలో ఎంత ప్రాముఖ్యత వహిస్తున్నాయో అర్థమౌతుంది.

**సహకార బ్యాంకింగ్ లోని లోపాలు:**సహకార బ్యాంకింగ్ పనితీరును సమీక్షించుటకై నియమించిన ఎన్నో కమిటీలు, కమిషన్లు మరియు వ్యక్తిగత అధ్యయనాలు ఈ క్రింది లోపాలను ఎత్తి చూపాయి.

1. ప్రాథమిక పరపతి సంఘాలు ఆర్థికంగా చితికి పోయాయి.
2. చాలీచాలని పరపతి విస్తరణ.
3. అసమర్థ సంఘాలు.

4. వసూలు కాని రుణాల సమస్య.
5. ప్రాంతీయ అసమానతలు.
6. సహకార పరపతి వలన కేవలం పెద్ద భూస్వాములు మాత్రమే లాభపడి నారు. చిన్న మరియు సన్నకారు రైతులు ఎలాంటి లాభం పొందలేదు.
7. సహకార పరపతి కావలసినంత మేరకు దొరకక పోవడం వలన రైతులు తక్కువ ధరకు దొలికే నాసిరకం విత్తనాలు ఎరువులు మరియు పురుగుమందులు వాడి తక్కువ ఉత్పత్తిని సాధిస్తున్నారు.

### 3.3. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు:

**పరిచయం:** సహకార పరపతి వ్యవస్థ, వాణిజ్య బ్యాంకులు మన వ్యవసాయ రంగం అవసరాలను సన్నకారు రైతులు, గ్రామీణ వృత్తుల వారు, బలహీన వర్గాలను తీర్చలేకపోతున్నాయ నే అభిప్రాయం ఏర్పడింది. 1975 లో భారత ప్రభుత్వం ప్రకటించిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం లో భాగంగా మరొక గ్రామీణ బ్యాంకింగ్ వ్యవస్థను నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించింది. శ్రీ ఎం.నరసింహం అధ్యక్షతన నియమించిన వర్కింగ్ గ్రూప్ ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను స్థాపించవలసిన ఆవశ్యకతను July 30, 1975 తమ నివేదికలో వివరించింది ప్రభుత్వం ఈ వర్కింగ్ గ్రూప్ సలహాలను ఆమోదించి ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను స్థాపించాలని నిర్ణయించింది. దీనితో వ్యవసాయ రంగం కు పరపతిని అందజేయడానికి బహు సమస్థ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ప్రస్తుతం పనిచేస్తున్న సంస్థల నిర్మాణం వల్ల గ్రామీణ పరపతి వ్యవస్థలో ప్రాంతీయ కార్యకలాపాల లోటు లను భర్తీ చేయలేకపోతున్నాయని శ్రీ నరసింహం గ్రూప్ పేర్కొంది.

**ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల స్థాపన మరియు నిర్మాణం:** అక్టోబర్ 2, 1975 ప్రప్రథమంగా ఆర్డినెన్స్ ద్వారా 5 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను స్థాపించడం జరిగింది.

1976లో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల చట్టాన్ని రూపొందించారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న, సన్నకారు రైతులకు, వ్యవసాయ కూలీలకు, చేతివృత్తుల వారికి,చిన్న ఉద్యమకారులకు పరపతి సౌకర్యాలు కలగజేసి గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం, వాణిజ్యం, పరిశ్రమలు, ఇతర ఉత్పాదక కార్యకలాపాలు అభివృద్ధికి తోడ్పడడానికి బ్యాంకుల స్థాపన లక్ష్యము.

**స్పాన్సర్ షిప్:** ఈ బ్యాంకులను షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు ప్రతిపాదించి స్థాపిస్తాయి. ప్రతి బ్యాంకుకు అధీకృత మూలధనం రూ. 1 కోటి గాను,చెల్లించిన మూలధనం రూ.25 లక్షలుగా ఉంటుంది. ఆ తర్వాత ఈ బ్యాంకుల అధీకృత మూలధనం రూ. 5 కోట్లకు, జారీ చేసిన మూలధనం రూ. 1 కోటి కి పెంచారు. ఈ మూలధనాన్ని కేంద్ర ప్రభుత్వం 50 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 15 శాతం, ప్రతిపాదించిన వాణిజ్య బ్యాంకు 35 శాతం సమకూరుస్తాయి.

**పరిపాలన:** ప్రతి గ్రామీణ బ్యాంకు పరిపాలక వర్గంలో ఒక చైర్మన్, ఎనిమిది మంది డైరెక్టర్లు ఉంటారు. భారత ప్రభుత్వం చైర్మన్ ను, ముగ్గురు డైరెక్టర్లను, రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరు డైరెక్టర్లను, స్పాన్సరింగ్ బ్యాంక్ ముగ్గురు డైరెక్టర్లను నియమిస్తారు.

**ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు - ఉద్దేశాలు:**

1. గ్రామీణ ప్రజలకు ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, చేతి పనివారికి సకాలంలో సులభ షరతులపై పరపతి, ఇతర సౌకర్యాలను సమకూర్చి సమగ్ర గ్రామీణాభివృద్ధికి తోడ్పడటం.
2. గ్రామీణ ప్రజలను వడ్డీ వ్యాపారస్తుల కబంధ హస్తాల నుంచి విడిపించడం.
3. ఆర్థికంగా, సామాజికంగా ప్రజల అభ్యున్నతికి కృషి చేయడం.
4. ఉద్యోగ అవకాశాలను సమకూర్చడం, గ్రామీణ పరిశ్రమలవ్యవస్థాపనకు ప్రోత్సహించడం.

5. వ్యవసాయంతో పాటు, వాణిజ్యం, పరిశ్రమలు, చేతి వృత్తులు మొదలైన అన్ని రంగాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడం.
6. సహకార బ్యాంకు సూత్రాల మేలయిన కలయికతో రుణ నిర్వహణ వ్యవస్థను తయారు చేయడం.

**ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల విధులు:**

1. గ్రామీణ వ్యవసాయ రంగానికి ముఖ్యంగా సన్నకారు, చిన్న రైతులకు, వ్యవసాయ కూలీలకు పరపతి సౌకర్యాలు అందించటం.
2. ఆర్థికంగా , సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం.
3. గ్రామీణ చేతి వృత్తులు, పరిశ్రమల వ్యవస్థాపనను ప్రోత్సహించి రుణసౌకర్యాలు కలగజేయటం.
4. వ్యవసాయ రంగంతో పాటు వాణిజ్యం చిన్న వ్యాపారం, స్వయం ఉపాధి వారి అవసరాలను తీర్చి గ్రామీణ సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయటం.
5. ప్రజల నుండి డిపాజిట్ల ద్వారా పొదుపు లనుసమీకరించటం.
6. వాణిజ్య బ్యాంకుల వలె అనుబంధ సేవలను అందించడం.

**ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఎదుర్కొంటున్న సమస్యలు:**

గ్రామీణ ప్రాంతాల ఆర్థిక స్థితిని పటిష్టవంతం చేయడంలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నాయి. అవి

1. చాలా సందర్భాలలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల శాఖలను బ్యాంకింగ్ సదుపాయాలు లేని అభివృద్ధి చెందని ప్రాంతాలకు బదులు, ఇతర ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ విధంగా బ్యాంకుల శాఖల స్థాపన సమన్వయం లోపించింది.

2. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పరపతి సౌకర్యాన్ని ప్రధానంగా పేదలకు మాత్రమే అందించగలుగుతున్నందు వల్ల ఈ బ్యాంకులు ధనిక వర్గాల నుంచి డిపాజిట్లను సేకరించలేక పోతున్నాయి. అందుచేత డిపాజిట్ల సేకరణలో ఆశించినంత ప్రగతిని సాధించలేకపోతున్నాయి.
3. గ్రామీణ బ్యాంకులు అందించే రుణాల జారీలో జాప్యం ఎక్కువగా జరుగుచున్నది.
4. గ్రామీణ బ్యాంకులకు ఇతర ఆర్థిక సంస్థలకు మధ్య సమన్వయం లోపిస్తున్నది.
5. గ్రామీణ బ్యాంకులలో పనిచేసే సిబ్బంది, పట్టణ ప్రాంతాలకు చెందిన వారైనందు వల్ల గ్రామీణ వాతావరణంలో పని చేయడానికి ఇష్టపడం లేదు. అంతేగాక, గ్రామీణ బ్యాంకు లలో పనిచేసే సిబ్బంది వేతనాలు, భత్యాలు వాణిజ్య బ్యాంకులలో పనిచేసే సిబ్బంది కన్నా తక్కువ, సిబ్బందికి పదోన్నతి అవకాశాలు చాలా పరిమితం. అందుచేత సిబ్బందిలో నిరాశ నిస్పృహ నెలకొని ఉన్నాయి.తత్ఫలితంగా నిర్వహణ సామర్థ్యం కుంటుబడింది.
6. గ్రామీణ బ్యాంకులు అనేక విధాలుగా ఎంతో సంతృప్తికరంగా పనిచేసిన, ఇవి ఎక్కువ నష్టాలతో నడుస్తున్నాయి.ఈ నష్టాలుసంవత్సరసంవత్సరానికి పెరుగుతూనే ఉన్నాయి. ఈ నస్టాలు వల్ల గ్రామీణ బ్యాంకుల ఆర్థిక స్తోమత దెబ్బతిన్నది.
7. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులలో గడువు తీరిన రుణాలు ఎక్కువగా పేరుకొని పోయినాయి. 1999 డిసెంబరు నాటికి దాదాపు రూ. 1,580 కోట్ల బకాయిలు ఉన్నాయి.ఈ బకాయిలు వలన గ్రామీణ బ్యాంకులు ఎక్కువగా రుణాలను మంజూరు చేయలేని స్థితిలో ఉన్నాయి.

## 3.4. నాబార్డ్ లక్ష్యాలు మరియు విధులు:

**నాబార్డ్ స్థాపన**: (NABARD- National Bank for Agriculture and Rural Development)వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధి కి సమస్థ పూర్వక పరపతి వసతులను పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం సలహా ననుసరించి రిజర్వ్ బ్యాంకు 1979 మార్చిలో "కాఫ్రీ కార్డు కమిటీ" ని నియమించింది.ఈ కమిటీ సలహాలననుసరించి 1982 జూలై నెలలో 'జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు' నెలకొల్పబడినది.గ్రామీణ పరపతి కి సంబంధించి రిజర్వు బ్యాంకు నిర్వర్తించే విధులన్నింటిని ఈ బ్యాంకు కు బదిలీ చేయబడినవి. గ్రామీణ పరపతి రంగంలో రిజర్వు బ్యాంకుకు ఉన్న కీలకమైన స్థానాన్ని ఈ బ్యాంక్ ఆక్రమించింది.వ్యవసాయానికి పరపతి అందించుటకు 1963 లో స్థాపించబడిన ' వ్యవసాయరీ-ఫైనాన్స్ అభివృద్ధి కార్పొరేషన్' ఈ బ్యాంకులో విలీనం చెందినది. గ్రామీణ సమగ్రాభివృద్ధికి తోడ్పడుటయే నాబార్డ్ ప్రధాన ఆశయం. గ్రామీణ పరపతి ని సమకూర్చే సమస్థ లన్నింటిలోకి నాబార్డ్ ఉన్నతమైన సమస్థ. గ్రామీణ పరపతి వ్యవస్థకు ఈ బ్యాంకు శిఖరం వంటిది. జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు స్థాపన గ్రామీణ పరపతి రంగంలో ఒక వినూత్నమైన పరిణామమని చెప్పవచ్చు.

వ్యవసాయం గ్రామీణాభివృద్ధికి పరపతి అందజేయు సంస్థలకు రీ-ఫైనాన్స్ ఈ బ్యాంకు అందిస్తుంది. వ్యవసాయాభివృద్ధి అనే భావనను విస్తరించి గ్రామీణాభివృద్ధి పథకాలు రచన, అమలుకు పరపతి సమస్థ లకు మార్గదర్శక సూత్రాలను అందిస్తూ వాటికి సహాయ సహకారా లనందించడానికి జాతీయ బ్యాంకు ను (NABARD) ప్రభుత్వం స్థాపించింది.

**నాబార్డ్ లక్ష్యాలు:**నాబార్డ్ ను ఈ క్రింది లక్ష్యాల సాధన కోసం ఏర్పాటు చేయడం జరిగింది.

1. ఒకే సంస్థ ద్వారా గ్రామ ప్రాంతాలలోని ప్రజలకు కావలసిన పరపతి అవసరాలు తీరేటట్లు పరపతి పంపిణీ వ్యవస్థను అభివృద్ధి చేయడం మరియు నిర్వహించటం.
2. దేశం మొత్తం మీద ఒకే విధంగా ఉండేటట్లు పరపతి కి సంబంధించిన విధానాన్ని సూక్ష్మీకరించడం.
3. నిధులను సక్రమంగా వినియోగించడం కోసం 'ఒక రుణగ్రస్తునికి ఒకేవిత్త సంస్థ' ఉండేటట్లు చూడడం.
4. జిల్లా పరపతి ప్రణాళికలు సమర్థవంతంగా అమలు జరిగేటట్లు చూడడం కోసం పని విధానాన్ని రూపొందించడం మరియు మెరుగుపరచడం.
5. పరపతి సంస్థల నిధులు సక్రమంగా సర్దుబాటు అయ్యేటట్లు బకాయిలు తగ్గేటట్లు చర్యలు తీసుకోవడం.
6. గ్రామీణ పరపతి వ్యవస్థ అభివృద్ధికి, కొత్త పథకాల రూపకల్పనకు ప్రత్యేకంగా ఒక పరిశోధనా విభాగాన్ని నిర్వహించడం.

**నాబార్డ్ విధులు:** నాబార్డ్ గ్రామీణ పరపతి వ్యవస్థలో శిఖరాగ్ర సంస్థగానూ, రీ-ఫైనాన్సు సంస్థ గానూ పని చేస్తుంది. వ్యవసాయ పరపతి కి సంబంధించిన రిజర్వు బ్యాంకు కార్యకలాపాలు ఈ నాబార్డ్ కు బదిలీ చేయబడ్డాయి. వ్యవసాయ రంగం, గ్రామీణాభివృద్ధి కొరకై కావలసిన అన్ని రకాల ఉత్పత్తి పెట్టుబడులను అందిస్తూ సమీకృత గ్రామీణాభివృద్ధిని సాధించడానికిఈ బ్యాంకు కృషి చేస్తుంది. గ్రామీణ పరపతి సమస్యల పరిష్కారంలో ఈబ్యాంకు "అపెక్స్ బ్యాంకు" గా పనిచేస్తుంది. వ్యవసాయాభివృద్ధికి, గ్రామీణాభివృద్ధికి నాబార్డ్ చేపట్టే విధులు ప్రధానంగా ఈ క్రింది విధంగా ఉంటాయి.

1. సమగ్ర గ్రామీణాభివృద్ధి లో పాలుపంచుకునే వ్యవసాయం, చిన్న పరిశ్రమలు, గ్రామీణ కుటీర పరిశ్రమలు, గ్రామీణ చేతి వృత్తులు, ఇతర ఆర్థిక కార్యకలాపాలకు బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, రాష్ట్ర సహకార బ్యాంకులుఇచ్చే రుణాలపై ఆ సంస్థ లకు రుణాలను ఇచ్చి రీ-ఫైనాన్స్ సంస్థ గా పనిచేయటం.
2. తన వ్యవసాయ పరపతి విభాగం ద్వారా సహకార రంగం యొక్క పని తీరును పర్యవేక్షిస్తుంది.
3. సీజనల్ వ్యవసాయ అవసరాలకు, పంటలను మార్కెట్ చేసుకోవడానికి, ఎరువుల కొనుగోలుకు, సహకార చక్కెర ఫ్యాక్టరీల నిర్వహణ మూలధనానికి నిధులు సమకూర్చడానికి నాబార్డ్, రాష్ట్ర సహకార బ్యాంకులకు స్వల్పకాలిక రుణాలు అందజేస్తుంది.
4. రాష్ట్ర సహకార బ్యాంకులకు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు, భూమి అభివృద్ధి బ్యాంకులకు, రిజర్వ్ బ్యాంక్ అనుమతించిన ఇతర ఆర్థిక సహాయ సంస్థ లకు స్వల్పకాలిక, మధ్యకాలిక మరియు దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేస్తుంది.
5. సహకార పరపతి సంఘాలకు వాటా మూలధనాన్ని సమకూర్చడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు దీర్ఘకాలిక ( 20 సంవత్సరాల వరకు) సహాయాన్ని అందజేస్తుంది.
6. రాష్ట్ర సహకార బ్యాంకులు, కేంద్ర సహకార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు లను తనిఖీ చేస్తుంది మరియు పర్యవేక్షిస్తుంది.
7. వివిధ ప్రాంతాల వ్యవసాయాభివృద్ధి పథకాలను రూపొందిస్తుంది.
8. వ్యవసాయాభివృద్ధి పథకాలను, ప్రణాళికలను రూపొందించడానికి అవసరమైన పరిశీలన, పరిశోధన కొనసాగించుటకు" పరిశోధన అభివృద్ధి నిధి" ని నిర్వహిస్తుంది.

## గ్రామీణ పరపతి లో నాబార్డ్ పాత్ర లేదా నాబార్డ్ కార్యకలాపాలు :

నాబార్డ్ వ్యవసాయదారులకు, గ్రామీణ ప్రజలకు ప్రత్యక్షంగా సహాయాన్ని అందించదు. అది సహకార బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ద్వారా సహాయాన్ని అందిస్తుంది. నాబార్డ్ దేశంలో సహకార వ్యవస్థను పటిష్టం చేయుటలో శక్తివంతమైన పాత్ర వహిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ, వ్యవసాయే తర అభివృద్ధికి గాను నాబార్డ్ ఈ క్రింది విధాల ద్వారా సహాయాన్ని అందిస్తుంది.

1. **స్వల్పకాలిక రుణాలు**: నాబార్డ్ స్వల్పకాలిక రుణాలను ముఖ్యంగా రాష్ట్ర సహకార బ్యాంకులకు మంజూరు చేస్తుంది. ఈ స్వల్పకాలిక రుణాలు ఈ క్రింది ఉపయోగాల కోసం ఉద్దేశింపబడినవి.

- రుతువుల వారిగా మరేవ్యవసాయ కార్యకలాపాల కోసం.
- పండించిన పంటలు మార్కెట్లో అమ్ముకోవడం.
- ఎరువులు కొనడం, పంపిణీ చేసుకోవడం
- కుటీర, చిన్న పరిశ్రమలు ఆర్థిక సహాయం మరియు
- చిన్న తరహా, అటవీ ఉత్పత్తుల సమీకరణ మరియు అమ్మకం

2. **మధ్యకాలిక మరియు దీర్ఘకాలిక రుణాలు:**నాబార్డ్ మధ్యకాలిక, దీర్ఘకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. దీర్ఘకాలిక రుణాలు సహకార సంస్థలకు వాటా మూలధనం సమకూర్చడానికి

దారిద్ర రేఖకు దిగువనున్న ప్రజల సంక్షేమం కోసం అసంఘటిత రంగాల లో పేదరికంలో మగ్గుతున్న ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరుచుటకు మరియు స్వశక్తి పై నిలబడడానికి కేంద్ర ప్రభుత్వం ఒక కొత్త పథకాన్ని రూపొందించింది. దీని ద్వారా కొందరు వ్యక్తులు గ్రూపుగా ఏర్పడి బ్యాంకుల నుండి

రుణాలను పొందవచ్చు. రుణాలు అందించే బ్యాంకు లకు నాబార్డ్ రీ- ఫైనాన్స్ సౌకర్యాన్ని కల్పించి గ్రామీణ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తుంది. స్వయం సహాయ గ్రూపుల సంఖ్య 1992- 93లో 225 కాగా అది 2006-07కి 22,38,565 చేరుకుంది. ఈ గ్రూపులకు బ్యాంకులిచ్చిన రుణాలు అదే కాలంలో రూ. 0. 29 కోట్ల నుండి రూ.68.99 కోట్లకు పెరిగింది.నాబార్డ్రీ ఫైనాన్స్ రూ. 0. 27 కోట్ల నుండి రూ.4160 కోట్లకు పెరిగింది.

నాబార్డ్ రాష్ట్ర ప్రభుత్వాలకు మంజూరు చేసే రుణాలు ఆధారంగా ఆయా ప్రభుత్వాలు తమ రాష్ట్రాలలో తగినన్ని సహకార సంస్థలను స్థాపించడానికి వీలవుతుంది.

3.**పథకాల రుణాలు రీ - ఫైనాన్సింగ్** : నాబార్డ్ వివిధ నీటి పారుదల తదితర వ్యవసాయ పనుల కోసం రీ-ఫైనాన్సింగ్సహాయాన్ని అందిస్తుంది . ఇందులో ఎక్కువ భాగం రుణాలు వ్యవసాయ యాంత్రీకరణ, ప్లాంటేషనులు, పండ్ల తోటల పెంపకం, పౌల్ట్రీ మొదలైన వాటికి ఇవ్వబడినాయి.

4. **సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకాల అమలుకు సహాయం (IRDP):**సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకాలు అమలు కు గానూ వివిధ సంస్థ లు అందించిన రుణాలపై కొంతమేరకు నాబార్డ్ రీ -ఫైనాన్సింగ్ సదుపాయం కల్పించింది.

5. **పరిశోధన కార్యక్రమాలకు సహాయం:** సాంకేతిక శాఖలు, పరిశోధక సంస్థలు స్థాపించుటకు, నిర్వహించుటకు, నాబార్డు సహాయాన్ని అంద జేయుచున్నది

6. **ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు సహాయం**: ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు స్థాపించుటకు, నిర్వహించుటకు నాబార్డ్ సహాయాన్ని అందజేయుచున్నది. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల స్థాపన, పర్యవేక్షణ మొదలగు విషయాలలో నాబార్డ్తన పాత్రను సమర్థవంతంగా నిర్వహిస్తుంది.

7. **సహకార సంస్థల పునర్ వ్యవస్థీకరణ కార్యక్రమాలు:** అధిక రుణ బకాయిలు, సంస్థ గత వనరుల కొరత సుశిక్షుతులుకాని సిబ్బంది, అసమర్థ నిర్వహణా యంత్రాంగం మొదలైన కారణాల వల్ల బలహీనపడి దివాలా తీయుటకు సిద్ధంగా ఉన్న కేంద్ర, రాష్ట్ర సహకార సంఘాలను పునర్ వ్యస్థీకరించుటకు నాబార్డ్ పటిష్టమైన చర్యలు తీసుకొనుచున్నది. బీహార్, గుజరాత్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు మొదలగు రాష్ట్రాలలోని భూమి అభివృద్ధి బ్యాంకుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని నాబార్డ్ చేపట్టింది.

8. **20 సూత్రాల పథకం:** నూతన 20 సూత్రాల పథకం క్రింద బలహీన వర్గాలకు తగినంత పరపతి అందుటకు చర్యలు తీసుకొంటున్నది. వారి సంక్షేమం కోసం పని చేయుచున్నది.

సహకార పరపతి సంఘాల మూలధనం ను పెంచడానికి 13 రాష్ట్ర ప్రభుత్వాలకు నాబార్డ్ రూ. 91 కోట్లు రుణాలు నిచ్చింది. రాష్ట్ర సహకార బ్యాంకులకిచ్చిన స్వల్పకాలిక రుణాలు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల కిచ్చిన స్వల్పకాలిక రుణాలు 'పంట రుణాలు' (Crop Loan) కోసం యిచ్చింది.

1995- 96 లో గ్రామీణ ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్ర ఆర్థిక సంస్థలు అవస్థాపనా సౌకర్యాలు కలుగజేసే ప్రాజెక్టులు చేపట్టడానికి గ్రామీణ అవస్థాపన అభివృద్ధి నిధిని (Rural Infrastructure Development Fund) ఒక దానిని నాబార్డ్ నెలకొల్పింది ప్రతి సంవత్సరం దీనిని (RIDF - I, II --- IV) గా పొడిగించటం జరిగింది.

వాణిజ్య బ్యాంకులు తమ మొత్తం రుణాలలో 40 శాతం ప్రాధాన్యతా రంగాలకు ఇవ్వమని రిజర్వ్ బ్యాంకు ఆదేశాలున్నాయి. 40 శాతం కన్నా తక్కువ యిచ్చినట్లయితే ఆ తేడాను పై నిధికి బ్యాంకులు జమ చేయవలె. ప్రతి సంవత్సరం ఈ పథకాన్ని నిర్దేశించిన

మొత్తాలతో పొడిగిస్తూ వస్తున్నాయి. గ్రామస్థాయిలో అవస్థాపనా ప్రాజెక్టుల నిర్మాణం కోసం గ్రామ పంచాయతీలకు, స్వయం సహాయ గ్రూపులకు మరియు అర్హత గల సంస్థలకు సహాయం ఈ నిధి నుండి అందిస్తారు.

1999- 2000 సంవత్సరాలలో గ్రామీణ పరపతిని పెంచటానికి కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని నాబార్డ్ అమలు పరిచింది.స్వయం సహాయ బృందాలను (Self Help Groups) బ్యాంకులతో ముడిపెట్టడానికి చర్యలు తీసుకోంది . 1999 నవంబరు లో పర్యవేక్షణ బోర్డు (Board of Supervision) నొకదానిని ప్రారంభించింది. ఈ బోర్డు రాష్ట్ర సహకార బ్యాంకులు, కేంద్ర సహకార బ్యాంకులుమరియు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పై పర్యవేక్షణ చేస్తుంది

ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులు ఎక్కువ సంఖ్యలో కిసాన్ క్రెడిట్ కార్డులు జారీ చేయాలని నాబార్డ్ ఆదేశించింది. స్వయం సహాయక గ్రూపులు, ప్రభుత్వేతర సేవా సంస్థలు ద్వారా బ్యాంకులు ఇచ్చిన రుణ సహాయాన్ని సూక్ష్మ పరిపతి గా (Micro Credit) పరిగణించిఆ పరపతిమొత్తాలను ప్రధాన్యత రంగాలకిచ్చిన పరపతి గా పరిగణించబడుతుందని నాబార్డ్ నిశ్చయించింది.

★★★★★★★★★★★★★★★

## 3.5. భారతీయ చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు:

**పరిచయం**: (SIDBI- Small Industries Development Bank of India) చిన్న తరహా పరిశ్రమలు భారత దేశంలో కీలక పాత్ర వహిస్తున్నాయి. వాటికి వాణిజ్య బ్యాంకులు స్వల్పకాలిక ద్రవ్య సహాయాన్ని అందిస్తాయి. చిన్న తరహా పరిశ్రమలకు కావలసిన దీర్ఘకాలిక పెట్టుబడి అవసరాలను భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంక్ (IDBI) తీరుస్తు ఉండేది.చిన్న పరిశ్రమలకు అందించే పరపతి ప్రధాన రంగాలకు ఇచ్చే రుణాలుగా పరిగణించబడతాయి. చిన్న పరిశ్రమల సంఖ్య, సమస్యల దృష్ట్యా వేరే ఒక

చిన్న తరహా పరిశ్రమలఅభివృద్ధి బ్యాంకును స్థాపించవలసిన అవసరాన్ని భారత ప్రభుత్వం గుర్తించింది.1990 ఏప్రిల్ ల్లో ప్రత్యేక చట్టం ద్వారా చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంకును భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ బ్యాంకు పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు విత్త సంస్థల యాజమాన్యం క్రింద పని చేస్తుంది.

**SIDBI - ఉద్దేశాలు**:చిన్నతరహా పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించి, ద్రవ్య సహాయాన్ని అందించి, వాటి అభివృద్ధికి తోడ్పడటం ఈ బ్యాంక్ ధ్యేయం. ఈ బ్యాంకు పారిశ్రామికాభివృద్ధి బ్యాంకుకు అనుబంధ సంస్థ. చిన్న పరిశ్రమల అభివృద్ధికి సహాయం చేసే సంస్థల కార్యకలాపాలను సమన్వయ పరచవలసిన బాధ్యత ఈ బ్యాంకులకు అప్ప చెప్పడం జరిగింది. లోగడ భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు ఆధ్వర్యంలో ఉండే చిన్న పరిశ్రమల అభివృద్ధి నిధిని, జాతీయ ఈక్విటీ నిధిని ఈ బ్యాంకు కు బదిలీ చేశారు.చిన్న తరహా పరిశ్రమలకు ద్రవ్య సహాయాన్ని అందజేసే ఆర్థిక సంస్థలలో చిన్నతరహా పరిశ్రమల బ్యాంకు అత్యంత ప్రముఖమైనది. ముఖ్యంగా ఈ బ్యాంకు జాతీయ స్థాయిలో చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు, అభివృద్ధికి నిధుల సమీకరణకు తోడ్పడుతుంది.

చిన్న తరహా పరిశ్రమలకు ప్రత్యక్ష, పరోక్ష సహాయాలనుఅందించడమే ప్రధాన ఉద్దేశంతో SIDBI ని రూపొందించినారు.

**ప్రత్యక్ష సహాయం**:కొత్తగా స్థాపించదలచుకున్న, ప్రస్తుతం నడుస్తున్న చిన్న తరహా పరిశ్రమల న్నింటికీ SIDBI ప్రత్యక్షంగా కూడా సహాయాన్ని అందిస్తుంది. ప్రస్తుతం కొనసాగుతున్న సంస్థల పురోగతి కొరకు, ఆధునీకరణ, విస్తరణ కార్యక్రమాలను SIDBI ప్రోత్సహిస్తుంది

**పరోక్ష సహాయం**:రాష్ట్ర స్థాయి సంస్థలు, వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు చిన్నతరహా పరిశ్రమలకు ఇచ్చే రుణాలకు రీ ఫైనాన్స్, ఇతర రుణ

పథకాలను రూపొందించడం ద్వారా SIDBI పరోక్ష సహాయానికి శ్రీకారం చుట్టింది చిన్న తరహా పరిశ్రమల రంగంలో కొత్త సంస్థల స్థాపన, విస్తరణ, ఆధునికీకరణ, వైవిధ్యం గల వస్తుత్పత్తి కొరకు ఇచ్చే రుణాలన్నింటికి పరోక్ష సహాయం అందించబడుతుంది.

**ద్రవ్య వనరులు**: ఈ బ్యాంకు అధీకృత, చెల్లించిన మూలధనం రూ. 250 కోట్లు, దీనిని రూ.1000 కోట్ల వరకు పెంచే అధికారం ఈ బ్యాంకుకు ఉంది. ప్రారంభంలో ఈ బ్యాంకు మూలధనాన్ని పారిశ్రామికాభివృద్ధి బ్యాంక్ యాజమాన్యం క్రింద ఉన్న చిన్న పరిశ్రమల అభివృద్ధినిధి నుండిబదిలీ చేసారు . రిజర్వ్ బ్యాంకు, పారిశ్రామికాభివృద్ధి బ్యాంకుల నుండి రుణ సహాయాన్ని పొందవచ్చు. బాండ్లను, డిబెంచర్లను జారీచేసి వనరులను పెంచుకునే అధికారం ఈ బ్యాంకుకు ఉంది. అదీగాక చిన్న పరిశ్రమలకు కావలసిన సామాగ్రిని దిగుమతి చేసుకునే నిమిత్తం విదేశీ సంస్థల నుండి నిధులను సేకరించే అధికారం ఈ బ్యాంకుకు వుంది.

**యాజమాన్యం:** ఈ బ్యాంకు భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు యాజమాన్యంలో ఉన్న అనుబంధ సంస్థ.లక్నోలో ఈ బ్యాంకుకేంద్ర కార్యాలయం ఉన్నది. 26 ప్రాంతీయ బ్రాంచి కార్యాలయాలున్నాయి.

## SIDBI – విధులు:

1. ప్రాథమిక పరపతి సంస్థలు చిన్న తరహా పరిశ్రమలకు ఇచ్చే రుణాలు, అడ్వాన్సులనురీ-ఫైనాన్స్ చేస్తుంది. అంతేగాక ఇతర పరపతి సంస్థలకు, చిన్న తరహా పరిశ్రమలకు ద్రవ్యసహాయం చేసే నిమిత్తం ద్రవ్యాన్ని అందిస్తుంది.
2. చిన్న పరిశ్రమలకు కావలసిన యంత్రాల కొనుగోలుకు, అవి తయారు చేసిన యంత్రాల అమ్మకాలకు సంబంధించిన వ్యాపార బిల్లులను డిస్కాంట్ మరియు రీ డిస్కాంట్ సదుపాయాలను కల్పిస్తుంది.

3. చిన్న పరిశ్రమల రంగంలోని సంస్థల ఎగుమతులను ప్రోత్సహించడానికి ప్రాథమిక ద్రవ్య సహాయ సంస్థలు ఇచ్చే రుణాలపై, రీ-ఫైనాన్స్ అందిస్తుంది.
4. ప్రస్తుతం దేశంలో నెలకొన్న చిన్న తరహా పరిశ్రమల సాంకేతికాభివృద్ధి, వాటి ఆధునికీకరణకు చర్యలు చేపడుతుంది.
5. లీజింగ్, ఫ్యాక్టరింగ్ మొదలగు సేవలను చిన్న పరిశ్రమలకు అందిస్తుంది.
6. చిన్న తరహా పరిశ్రమలకు ముడి పదార్థాలను సరఫరా చేసి, వాటి ఉత్పత్తులను, మార్కెటింగ్ చేసే స్టేట్ చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ద్రవ్య సహాయాన్ని అందజేస్తుంది.
7. చిన్న పరిశ్రమల సాంకేతికాభివృద్ధికి, ఆధునీకరణకు చర్యలు చేపట్టడం.
8. జాతీయ చిన్న తరహా పరిశ్రమల కార్పొరేషన్ కు చిన్న తరహా పరిశ్రమలకు లీజింగ్, అద్దె కొనుగోలు పద్ధతి మరియు మార్కెటింగ్ సదుపాయాలు నిమిత్తం ద్రవ్య సహాయాన్ని అందిస్తుంది.
9. చిన్న పరిశ్రమల ఉత్పత్తులను దేశంలోనూ, విదేశాలలో మార్కెటింగ్ చేయడానికి మార్గాలను పెంపొందించటం.
10. ఉప పట్టణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి ఉద్యోగావకాశాలను పెంపొందించే పరిశ్రమలను ప్రోత్సహించటం.

## 3.6. భారతీయ ఎగుమతి - దిగుమతి బ్యాంకు:

**పరిచయం:** (EXIM BANK - Export- Import Bank of India) అమెరికా, జపాన్ దేశాలలోని ఎగుమతి- దిగుమతి బ్యాంకుల తరహాలో భారతదేశంలోని ఎగుమతి- దిగుమతి బ్యాంకు ఏర్పాటు చేయవలెనని 'జోషి కమిటీ' సిఫార్సు చేసింది. ప్రభుత్వం ఈ సిఫార్సును అంగీకరించి 1982 జనవరి 1న ఎగుమతి - దిగుమతి బ్యాంక్ ఆఫ్ ఇండియాను స్థాపించినది. ఇది ఎగుమతులకు విత్తం సమకూర్చడానికి ప్రముఖ ఆర్థిక సంస్థగా చెప్పవచ్చు. దేశ సరిహద్దులు దాటి జరిగే వర్తక వ్యవహారాలకు, పెట్టుబడి కార్యకలాపాలకు ఇది కీలకమైన సంస్థ. దీని ప్రధాన కార్యాలయం ముంబాయి లో ఉన్నది. బ్రాంచీలు భారతదేశంలో మరియు విదేశాలలో కూడా ఉన్నాయి.

**మూలధన వనరులు**: ఈ బ్యాంకు అధీకృత మూలధనం రూ. 200 కోట్లు. చెల్లించిన మూలధనం రూ. 100 కోట్లు. మొత్తం మూలధనాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చినది. ప్రభుత్వం నుంచి, రిజర్వ్ బ్యాంకు నుంచి ఋణాన్ని తీసుకునే అధికారం ఈ బ్యాంకుకు కల్పించబడినది. బాండ్లను, డిబెంచర్లను జారీ చేసి వనరులను సమకూర్చుకొనే అధికారం కూడా ఈ బ్యాంకుకు కలదు.విదేశాల నుంచి ఋణాలను తీసుకునే అధికారం కూడా బ్యాంకు కలదు.

**నిర్వహణ :** ఈ బ్యాంకు నిర్వహణ డైరెక్టర్ల బోర్డు చేతిలో ఉంటుంది. డైరెక్టర్ల బోర్డులో 17 మంది డైరెక్టర్లు ఉంటారు. ఈ డైరెక్టర్లును ప్రభుత్వం, రిజర్వు బ్యాంకు, పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు మరియు వాణిజ్య బ్యాంకులు నియమిస్తాయి.

**EXIM BANK - లక్ష్యాలు:** ఈ బ్యాంకు కింది లక్ష్యాల సాధన కోసం ఏర్పాటు చేశారు.

1. ఎగుమతిదారుల సమస్యలను పరిష్కరించడం.

2. కొనుగోలుదారుల పరపతిని, పరపతి మార్గాలను విస్తృత పరిచి అభివృద్ధి పరచడం.
3. దేశీయ, విదేశీ మార్కెట్లను ఎగుమతి రంగం అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవడం.
4. ఎగుమతి అభివృద్ధికి, నిర్వహణకు సహాయాన్ని సమకూర్చటం.
5. ఎగుమతుల అభివృద్ధికి సంబంధించిన మార్కెట్, పెట్టుబడి సర్వేలను, సాంకేతిక, ఆర్థిక అధ్యయనాలను చేపట్టి వారికి తగిన సలహాలను అందించడం.

**EXIM BANK - నిర్వహించే విధులు**: భారతదేశ ఎగుమతుల, దిగుమతుల బ్యాంకు ఈ దిగువ విధులను నిర్వహిస్తుంది.

1. ఎగుమతిదారులకు, దిగుమతి దారులకు భారతదేశంలోనూ మరియు విదేశాలలో నూ, ఎంట్రీ పో వర్తకంలో నూ ఆర్థిక సహాయమును అందించును.
2. యంత్రాలను మరియు పరికరాలను లీజు పద్ధతి మీద తీసుకున్నప్పుడు వాటి ఎగుమతి, దిగుమతుల నిర్వహణలో ఆర్థిక చేయూత ను ఇస్తుంది.
3. విదేశాలలో జరుగు ఉమ్మడి వ్యాపారాలకు ఆర్థిక సహాయం లభింపజేస్తుంది.
4. భారతదేశ వ్యాపారస్తులకు రుణ సహాయం అందిస్తుంది. దీని ద్వారా విదేశాలలో జరుగు ఉమ్మడి వ్యాపారాలలోని వాటా మూలధనంకు కూడా సహాయం చేయును.
5. పరిమితమైన మార్కెటింగ్, బ్యాంకింగ్ విధులు అనగా వాటా మూలధనంకు హామీ ఇచ్చుట, ఎగుమతి, దిగుమతి వ్యాపారంలో ఉన్న కంపెనీల వాటాలు, బాండ్లు, రుణ పత్రాలకు హామీ ఇచ్చుట సాంకేతిక, నిర్వాహక మరియు ఆర్థిక సహాయం లాంటి సహాయ కార్యక్రమాలు చేపడతాయి.

6. ఎగుమతుల కోసమే ఏర్పాటు చేయబడిన పరిశ్రమలకు ఆర్థిక సహాయం చేయుట మరియు వాటిని అభివృద్ధి పరుస్తుంది.
7. ఎగుమతులు, దిగుమతుల కొరకు ఎ వ్యవహారాలలో అయితే ప్రభుత్వ మరియు వాణిజ్య పరమైన రుణాలకు సంబంధించిన అంశాలు ఇమిడి ఉంటాయో వాటిని చేపడుతుంది.
8. అభివృద్ధి చెందుతున్న దేశాలలోని విదేశీ ప్రభుత్వాలకు మరియు విదేశీ ఆర్థిక సంస్థలకు రుణ సహాయం చేసి, తద్వారా ఆ సంస్థల ఈక్విటీ మూలధనంలో భాగంను సంపాదించుతుం ది.
9. వాణిజ్య పరమైన బ్యాంకులకు రీ-ఫైనాన్సు సహాయం చేస్తుంది. వాటి ఎగుమతి బిల్లులను డిస్కౌంట్ చేసి, వారి ఎగుమతులకు రుణ గ్యారెంటీ సహాయం చేయును.
10. అనుమతి ఉన్న దేశాల కరెన్సీలతో కొన్ని ప్రత్యేకమైన వ్యవహారాలను నిర్వర్తించును. ఈ వ్యవహారాలు సాధారణ హామీలకు అనుషంగికమైనవి.
11. ఆర్థిక సహాయ కార్యక్రమాలలో ఉన్న సంస్థలకు సహాయ సహకారాలు అందిస్తుంది. వస్తు సేవలు దిగుమతిచే సుకునే టప్పుడు సహకరిస్తూ అంతర్జాతీయ వర్తకంను ప్రోత్సహిస్తుంది.
12. దేశ అంతర్జాతీయ వర్తకాన్ని ప్రోత్సహించడానికి ఆర్థిక సహాయం సమకూర్చే సంస్థల, వస్తు సేవల దిగుమతిని ప్రోత్సహించే సంస్థల మధ్య సమన్వయంను సాధించి పెడుతుంది.

## ప్రశ్నలు

### I. సంక్షిప్త సమాధాన ప్రశ్నలు

1. దేశీయ బ్యాంకర్లు అనగా ఎవరు?

2. గ్రామీణ పరపతి లో నాబార్డ్ పాత్ర లేదా నాబార్డ్ కార్యకలాపాలు గురించివ్రాయండి.

**3.**భారతీయ చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు గురించి వ్రాయండి.

**4.** ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు అనగానేమి?

5. సహకార బ్యాంకులు అనగానేమి?

6.భారతీయ ఎగుమతి - దిగుమతి బ్యాంకు అనగానేమి?

### II. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

**1.**దేశీయ బ్యాంకర్లు అనగా ఎవరు?వాటి ప్రాముఖ్యత, విధులు మరియు లోపాలు గురించి వ్రాయండి.

2.సహకార బ్యాంకులు అనగానేమి? సహకార బ్యాంకులు నిర్మాణము మరియు సహకార బ్యాంకుల యొక్క లక్షణాలను వ్రాయండి.

3. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు అనగానేమి? స్థాపన , నిర్మాణం, లక్ష్యాలు, విధులు మరియు ఎదుర్కొంటున్న సమస్యలను వ్రాయము.

4. నాబార్డ్ లక్ష్యాలు మరియు విధులను వ్రాయము (లేదా) గ్రామీణ పరపతి లో నాబార్డ్ పాత్రను వ్రాయుము

5. భారతీయ ఎగుమతి - దిగుమతి బ్యాంకు స్థాపన లక్ష్యాలు మరియు విధులను వ్రాయము.

# UNIT – IV

## బ్యాంకరు మరియు ఖాతాదారు

## 4.1 బ్యాంకరు మరియు ఖాతాదారు మధ్యగల సాధారణ సంబంధము:

పరిచయం:బ్యాంకరుకు ఖాతాదారుకు మధ్య గల సంబంధం అగ్రిమెంటు వల్ల ఏర్పడుతుంది.ఖాతా తెరిచినప్పుడుగాని, రుణాన్ని పొందినప్పుడు గాని వీరిద్దరి మధ్య ఒక అంగీకారం ఉంటుంది. వీరిద్దరి మధ్య ఉండే సంబంధాలన్నీ రెండు రకాలుగా వర్గీకరిస్తారు

1.సాధారణ సంబంధం

2.ప్రత్యేక సంబంధం

**1.బ్యాంకు ఖాతాదారు మధ్య సాధారణ సంబంధం:**

బ్యాంకరుకు ఖాతాదారుకు మధ్య ఉండే సాధారణ సంబంధాలు 3 రకాలని చెప్పవచ్చు. అవి:

a. రుణ గ్రస్తుని కి, రుణదాతకు మధ్య గల సంబంధం

b. ధర్మకర్త, లబ్దిదారు సంబంధం

c. యజమాని, ప్రతినిధి కి మధ్య గల సంబంధం

**A.రుణ తాత- రుణ గ్రస్తుని కి గల సంబంధం:** బ్యాంకరుకు ఖాతాదారుకు ఉండే సాధారణ సంబంధాలలో అతి ముఖ్యమైనది రుణదాత, రుణగ్రస్తుని సంబంధం, ఎవరు ఋణగ్రస్తుడు, ఎవరు రుణదాత అనే విషయం ఆ ఖాతా పరిస్థితిని బట్టి ఉంటుంది.సర్ జాన్ పేజెట్ అభిప్రాయం ప్రకారం ఖాతాదారు సొమ్ము బ్యాంకు దగ్గర ఉంటే ఖాతాదారు రుణదాత, బ్యాంకరు ఋణగ్రస్తుడు, అట్లా గాక బ్యాంకరు సొమ్ము ఖాతాదారు వద్ద ఉంటే బ్యాంకరు రుణదాత, ఖాతాదారు రుణగ్రస్తుడు అవుతాడు. ఖాతాదారు బ్యాంకులో సొమ్ము జమ చేసిన వెంటనే అది బ్యాంక రుకు చెందుతుంది. తాను జమ చేసిన ద్రవ్యంపై హక్కును ఖాతాదారు కోల్పోతాడు. అయితే ఖాతాదారుడు అడిగినప్పుడు అంతే మొత్తంలో సొమ్ము చెల్లించవలసిన బాధ్యత బ్యాంకరు పై

ఉంటుంది. తాను జమ చేసిన కరెన్సీ నోట్లు, నాణేలు తిరిగి ఇవ్వమనే హక్కు ఉండదు. ఆ సొమ్ము ను న్యాయ సమ్మతంగా చెల్లుబాటు అయ్యే ఎటువంటి ద్రవ్య రూపంలో నైనా చెల్లించే అధికారం బ్యాంకరు కు ఉంటుంది. బ్యాంకరుకు ద్రవ్యాన్ని డిపాజిట్ గా ఇచ్చినప్పుడు బ్యాంకు ఆ సొమ్మును తన ఇష్టం వచ్చిన రీతిలో ఉపయోగించుకోవచ్చు. బ్యాంకరు ఖాతాదారు సొమ్ముకు బెయిలీ కాదు. ఖాతాదారుజమ చేసిన సొమ్ము బ్యాంకరుకు రుణంగా ఇచ్చినట్లు భావించాలి. అంటే ఖాతాదారు జమ చేసిన సొమ్ముకు బ్యాంకు ఋణగ్రస్తుడు అవుతుంది. ఆ సొమ్మును తనకు నచ్చిన రీతిలో లాభదాయకంగా ఉపయోగించి ఖాతాదారునికి వడ్డీ చెల్లిస్తుంది ఈ విషయాన్నే **ఫాలీ Vs. హిల్** (1848) కేసు తీర్పు లో వివరించడమైనది. బ్యాంకరు డిపాజిట్లను ఆహ్వానించి, వాటిపై వడ్డీ చెల్లించడానికి సంసిద్ధత వ్యక్తం చేయగానే ఆ సొమ్మును తనకు నచ్చిన రీతిలో ఉపయోగించుకుంటానికి అర్హత పొందుతారు. ఖాతాదారుసోమ్ము పై ఆర్జించిన లాభం అంతా అతనికి ఇవ్వ నవసరం లేదని కోర్టు తీర్పు యిచ్చింది.అకౌంట్లో సరిపడినంత నిల్వ ఉన్నంత మేరకు ఖాతాదారు జారీ చేసిన చెక్కులను బ్యాంకరు ఆదరించవలసి ఉంటుంది.

బ్యాంకరుకు ఖాతాదారుకు ఉండే సంబంధం మామూలుగా ఋణగ్రస్తుడు, రుణదాతకు ఉండే సంబంధం లాంటిదే గాక కొన్ని ప్రత్యేకతలను కలిగి ఉంది ఆ ప్రత్యేకత ఈ క్రింది విధంగా ఉంటుంది.

**1.నగదు తిరిగి చెల్లించమనే ఖాతాదారు ఆదేశం అవసరం** : సాధారణ వ్యాపార రుణాలలో రుణ గ్రస్తుడు ఒప్పందంలోని షరతుల ప్రకారం తాను అప్పు తీసుకొన్న సొమ్మును నిర్ణయించిన తేదీన కానీ లేదా అంతకు ముందుకాని లేదా రుణదాత అడిగినప్పుడు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. కానీ బ్యాంకు డిపాజిట్ల విషయంలో ఋణగ్రస్తుడైన బ్యాంకరు తనంత తానుగా సొమ్ము ను చెల్లించనవసరం

లేదు.ఖాతాదారు చెల్లించమని డిమాండ్ చేసే వరకుసొమ్ము ను చెల్లించవలసి ఉండదు.బ్యాంకరుసాధారణ రుణగ్రస్తుడు కాదు. ఖాతాదారు జారీ చేసిన చెక్కులను ఆదరించే బాధ్యత పైన అతడు డిపాజిట్లను అంగీకరిస్తాడు. అడిగిన తక్షణం ఖాతాదారు అకౌంట్లులో నిల్వ ఉన్న మొత్తాన్ని లేదా అతను కోరిన భాగాన్ని చెల్లించాల్సిన శాసనాత్మక బాధ్యత బ్యాంకరు పై ఉంటుంది.'బ్యాంకింగ్' నిర్వచనం డిపాజిటర్ డిమాండ్ పై తిరిగి చెల్లించాలి. బ్యాంకు సొమ్ము వసూలు చేయడానికి విధిగా ఖాతాదారు డిమాండ్ చేయాలి.

2. **ఖాతా ఉన్న బ్రాంచిలో నే సొమ్ము చెల్లించుట:** ఖాతాదారుడు వ్రాసిన చెక్కులను ఆదరించి సొమ్ము చెల్లించే బాధ్యత బ్యాంకరుకు ఉన్నది. కానీ ఖాతాదారుడు సొమ్ము చెల్లించిన బ్రాంచి మీదనే చెక్కుల ను వ్రాయవలె. అనగా ఏ బ్రాంచి లో ఖాతా ఉన్నదో, ఆ బ్రాంచి పై మాత్రమే చెక్కుల ను వ్రాయవలె. ఏ ఇతర బ్రాంచి మీద చెక్కులను వ్రాసిననూ, వాటిని బ్యాంకు ఆదరించనక్కరలేదు. ఉదాహరణకు రాము అనే వ్యక్తి స్టేట్ బ్యాంక్ఆఫ్ ఇండియా విజయవాడ బ్రాంచి లోఖాతా ఏర్పాటు చేసుకుంటే, గుంటూరు బ్రాంచి మీద చెక్కులు జారీ చేయరాదు.

3. **సరైన కాలంలో డిమాండ్ చేయవలె:** బ్యాంకు పని చేసే గంటలలోనూ, వ్యాపార దినాలలో మాత్రమే సొమ్ము తిరిగి చెల్లించమని ఖాతాదారు కోరవచ్చు.

4. **సరి యైన పద్ధతిలో డిమాండ్:** బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం సెక్షన్ 5 (బి) ప్రకారం డిపాజిట్ ను చెక్కు, డ్రాఫ్ట్, ఆర్డరు లాంటి వాటి ద్వారా మాత్రమే తిరిగి తీసుకోవచ్చు.

5. **లిమిటేషన్ కాలం వర్తించదు:**మామూలు బాకీలలో, బాకీ ఏర్పడిన 3 సంవత్సరాల లోపు ఆ బాకీ వసూలు కాకపోతే. దానికి కాలదోషం పడుతుంది. కాలదోషం పట్టినప్పుడు రుణదాతకు, రుణగ్రస్తుని పై దావా వేసే హక్కు ఉండదు. లిమిటేషన్ కాలం బాకీ ఇచ్చిన తేదీ నుంచి మొదలవుతుంది. కాని లిమిటేషన్ కాలం బ్యాంకు డిపాజిట్లకు ఆ విధంగా వర్తించదు. ఖాతాదారుడు సొమ్ము డిపాజిట్ చేసిన తేదీ నుంచిబాకీ మొదలు కాదు. కాబట్టి లిమిటేషన్ కాలన్ని ఆ తేదీ నుంచి లెక్క కట్టకూడదు. ఖాతాదారుడు తన సొమ్మును తిరిగి ఇచ్చివేయమని అడిగిన తేదీ నుంచి మాత్రమే లిమిటేషన్ కాలం మొదలవుతుంది. లిమిటేషన్ చట్టం ప్రకారం బ్యాంకు ఖాతాల విషయంలో డిపాజిట్ చేసిన సమయం నుండి కాకుండా ఖాతాదారుడు సొమ్ము కోరినప్పటి నుంచి లిమిటేషన్ ప్రారంభమవుతుంది.

B. **ధర్మకర్త- లబ్దిదారు కు గల సంబంధం:** బ్యాంకులో జమ కట్టిన సొమ్ముకు బ్యాంకరు బెయిలీ కాదు. ధర్మకర్త కాదు. అయితే ఒక్కొక్కప్పుడు ఖాతాదారుని తరపున భద్రంగా దాచి పెట్టడం కోసం అతని సెక్యూరిటీలను ఇతర విలువగల వస్తువులను బ్యాంకరు స్వీకరిస్తాడు అట్లాంటి వస్తువుల విషయంలో బ్యాంకురు ఖాతాదారుకు బెయిలీ గాను, ధర్మ కర్త గాను వ్యవహరిస్తాడు. సేఫ్ డిపాజిట్ లాకర్స్ విషయంలో బ్యాంకరు బెయిలీ, ధర్మకర్త అవుతాడు

C. **యజమాని -ఏజెంట్ గల సంబంధం:**ప్రస్తుత కాలంలో బ్యాంకరు ఖాతాదారుకు ఏజెంటుగా అనేక సేవలు అందిస్తాడు చెక్కులు వసూలు చేయటం, ఇన్సూరెన్స్ ప్రీమియములు, టెలిఫోన్ బిల్లులు మొదలైనవి చెల్లించమని బ్యాంకరును కోరినప్పుడు బ్యాంకు ఖాతాదారుకు ఏజెంట్ గా వ్యవహరిస్తుంది ఖాతాదారు తరపున షేర్లు, బాండ్లపై డివిడెండ్లు, వడ్డీలు వసూలు చేసి పెడతాడు. పరపతి పత్రాలను జారీచేస్తాడు. వివిధ

రకాలైన ఏజెన్సీల సేవలు అందించటం వల్ల ఖాతాదారులకు బ్యాంకరుకుఏజెంటుగా వ్యవహరిస్తాడని పేర్కొనవచ్చు.

**4.2. బ్యాంకర్ మరియు ఖాతాదారు మధ్య గల ప్రత్యేక సంబంధం:**

**బ్యాంకు నిర్వచనం:**

**1.బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 1949** బ్యాంకు ను ఈ క్రింది విధంగా నిర్వచించింది "బ్యాంకులో ద్రవ్యం పొదుపు చేసినవారు, రుణాలు తీసుకున్నవారు లేదా డిపాజిట్ చేసి కూడా రుణాలను తీసుకునేవారు బ్యాంకు ఖాతాదారులు అవుతారు. దేశంలో జరిగే ద్రవ్య లావాదేవీలలో ఎక్కువ భాగం వాణిజ్య బ్యాంకుల ద్వారా జరుగుతాయి. అవి పొదుపు చేసేవారికి పెట్టుబడి పెట్టే వారికి మధ్య దళారులు గా పనిచేస్తాయి".

2.డాక్టర్ H. L హార్ట్ మహా శయుని ప్రకారం "తన సాధారణ వ్యాపార సరళిలో తాను ఏ వ్యక్తుల నుంచి, ఏ వ్యక్తుల పేర కరెంట్ ఖాతా మీద ద్రవ్యం స్వీకరించి వారు తనపై జారీచేసే చెక్కులకు ద్రవ్యం చెల్లించే వ్యక్తి బ్యాంకర్ అని చెప్పవచ్చును"

**ఖాతాదారుడు నిర్వచనము**: సాధారణంగా ఏ వ్యక్తి కయినా ఒక బ్యాంకులో ఖాతా ఉంటే అతన్ని ఆ బ్యాంకు ఖాతాదారుగా పరిగణించటం పరిపాటి. కాని పూర్వకాలం బ్యాంకింగ్ నిపుణులు ఒక వ్యక్తికి బ్యాంకులో ఎంతకాలం ఖాతా ఉన్నది అనే దానికి ప్రాముఖ్యత ఇచ్చారు.

**సర్ జాన్ పేజెట్** (Sir John Pajet) అభిప్రాయం ప్రకారం "ఒక వ్యక్తిని ఖాతాదారులుగా పరిగణించాలంటే అతనికి బ్యాంకుకు మధ్యగల బ్యాంకింగ్ వ్యవహారాలు కొంతకాలంగా ఉండవలె."

బ్యాంకుకు ఖాతాదారుకు ఉండే సంబంధం రుణదాతకు రుణగ్రస్తులకు ఉన్న సంబంధం అయినప్పటికీ ఈ సంబంధాల లో కొన్ని ప్రత్యేక అంశాలు ఇమిడి ఉన్నాయి. ఈ ప్రత్యేక సంబంధం లో బ్యాంకరుకు కొన్ని విధులు, బాధ్యతలు మరియు హక్కులు ఇమిడి ఉంటాయి.

**బ్యాంకరు బాధ్యతలు:**

1.**చెక్కులను ఆదరించవలసిన బాధ్యత:** ఖాతాదారు తన మీద రాసిన చెక్కులన్నిటిని బ్యాంకరు ఈ క్రింది నియమాలను పాటిస్తూ ఆధరించాల్సి ఉంటుంది. ఇది శాసనాత్మక విధి.

a. ఖాతాదారు నిల్వ బ్యాంకులో సరిపడ ఉన్నంతవరకు
b. ఖాతాదారు బ్యాంకును ముందుగా కోరిన విధంగా
c. ఖాతాదారు జారీచేసిన చెక్కు జారీ చేసిన తేదీ నుండి 6 నెలల లోపు ( ఇప్పుడు 3 నెలల లోపు చెల్లింపుకు దాఖలు చేసినట్లయితే)
d. ఏ కోర్టు కూడా ఖాతాదారు యొక్క బ్యాంకు నిల్వను స్తంభింప చేయునట్లయితే, ఖాతాదారు రాసే చెక్కులను బ్యాంకులకు ఆదరించవలసిన బాధ్యత ఉంటుంది. అన్యాక్రాంత యోగ్యత చట్టాల ప్రకారం (సెక్షన్ 1) చెక్కును జారీ చేసిన ఖాతాదారు పేరిట అందుకు చెల్లించడానికి సరిపడ నిల్వ ఉన్నట్లయితే, ఆ చెక్కు ను చెల్లింపు కోసం దాఖలు చేసినప్పుడు బ్యాంకరు దానికి సంబంధించిన సొమ్ము చెల్లించవలెన. అట్లా చేయక పోతే దాని వల్ల ఖాతాదారు కలిగె కష్ట నష్టాలకు పరిహారం చెల్లించవలె.

చెక్కుల నుఆదరించ వలసిన విధి ఖాతాదారు అకౌంట్ లో నిల్వ ఉన్నప్పుడే గాక అతనికి మంజూరు చేసిన ఓవర్ డ్రాఫ్ట్ లో షరతు ఉంటే ఈ సదుపాయం కూడా వర్తిస్తుంది.

అయితే న్యాయాధికారులు గల ఏ సంస్థ అయినా " గార్నిషి ఆర్డర్" లేదా అటాచ్ మెంట్ జప్తు ఆర్డర్" జారీ చేసినట్లయితే బ్యాంకరు ఖాతాదారుని చెక్కులను అనాదరించవచ్చును.

ఆదాయపన్ను శాఖ అధికారులు ఖాతాదారు యొక్క బ్యాంకు నిల్వను జప్తు చేయదలచుకొన్నట్లయితే, ఆదాయ పన్ను చట్టం 1961 లోనే సెక్షన్ 226(3) నిబంధనల అనుసారం చేయాల్సి ఉంటుంది. జప్తు చేయడానికి ముందు ఆదాయపన్ను శాఖ అధికారులు ఖాతాదారు యొక్క తమకు తెలిసిన ఆఖరు చిరునామాకు నోటీసుపంపించవలెను.

2.**ఖాతాదారు అకౌంట్ వివరాలను రహస్య పరచవలసిన బాధ్యత**: బ్యాంకరు ఖాతాదారు యొక్క వివరాలను ఇతరులకు తెలియ పరచ కుండా రహస్యంగా ఉంచవలె. లేనట్లయితే కొన్నిసార్లు అది ఖాతాదారు యొక్క వ్యాపారాన్ని దెబ్బతీయగల ప్రభావం చూపవచ్చును, ఈ విధంగా రహస్య పరచవలసిన బాధ్యత ఖాతాదారు తన ఖాతాను మూసివేసిన తర్వాత కూడా వర్తిస్తుంది. అయితే ఈ క్రింది సందర్భాలలో బ్యాంకరు ఖాతాదారు యొక్క వివరాలను వెల్లడి చేయవచ్చును అవి.

a. చట్టపరంగా అవసరమైనపుడు.
b. వెల్లడి చేయడానికి బ్యాంకుకు ఖాతాదారుఅనుమతి ఉన్నట్లయితే లేదా బ్యాంకింగ్ అచరణలో ఒక భాగమైనపుడు.
c. ప్రజా సంబంధమైన వ్యాజ్యాలలో వెల్లడిచేయుట తప్పనిసరి అయినపుడు.

(a) **చట్టపరంగా అవసరమైనప్పుడు:** బ్యాంకరు ఈ క్రింది చట్టాలకు సంబంధించిన వివిధ సందర్భాలలో ఖాతాదారు యొక్క వివరాలు వెల్లడి చేయాల్సివస్తుంది.

i. **ఆదాయ పన్ను చట్టం 1961:** ఆదాయపన్ను శాఖాధికారులు, సెక్షన్ 131 మరియు133 ప్రకారం కోరిన సమాచారం బ్యాంకు నుండి తేప్పించుకోవచ్చు.

ii. **కంపెనీల చట్టం 2013:** కంపెనీ యొక్క లావాదేవీలను తనిఖీ చేయడానికి బ్యాంకు నుండి కావలసిన సమాచారం తెప్పించుకోవచ్చు.

iii. **బ్యాంకు ఖాతా పుస్తకాల సాక్ష్యం చట్టం:** న్యాయస్థానాలు కావాలనుకొ న్నపుడు బ్యాంకరు ఖాతా పుస్తకాలను సాక్ష్యం కై తెప్పించుకొని ఖాతాదారు వివరాలను వెల్లడిచేయవచ్చును.

iv. **భారతీయ రిజర్వు బ్యాంకు చట్టం 1934:** ఈ చట్టంలోని సెక్షన్ 45 ననుసరించి భారత రిజర్వు బ్యాంకు కోరినపుడు ప్రతి బ్యాంకరు తన బ్యాంకు లోని ఖాతాదారుల పరపతి సమాచారాన్ని వెల్లడి చేయవచ్చును

v. **బ్యాంకింగ్ కంపెనీల నియంత్రణ చట్టం 1949:** సెక్షన్ 26 ననుసరించి ప్రతి బ్యాంకు, భారతీయ రిజర్వు బ్యాంకుకు గత 10 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఖాతా వివరాలను ఒక నివేదిక రూపంలో ప్రతి సంవత్సరం దాఖలు చేయాల్సి ఉంటుంది.

vi. **బహుమతి పన్ను చట్టం:** బహుమతి పన్ను చట్టంలోని సెక్షన్36 ప్రకారం, బహుమతి పన్ను అధికారులకు, ఆదాయపన్ను అధికారులకు అన్ని అధికారాలు ఉంటాయి.

vii. **భారతీయ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్:** సెక్షన్ 94 (3) ననుసరించి, పోలీసు శాఖ బ్యాంకరు వద్ద నుండి ఖాతాదారుల వివరాలను పొందవచ్చును

viii. "**బ్యాంకు ఖాతా పుస్తకాల సాక్ష్యం చట్టం**" లోని సెక్షన్ 5 ననుసరించి కూడా పోలీసు శాఖాధికారులు ఖాతా వివరాలను పొందవచ్చును.

ix. **విదేశీ మారక ద్రవ్య నియంత్రణ చట్టం:** సెక్షన్ 43 ననుసరించి, భారతీయ రిజర్వు బ్యాంకు చే అనుమతి పొంది, పనిచేస్తున్న ఏ బ్యాంకు నుండి అయినా ఖాతాదారుల ఆర్థిక పరపతి వివరాలను పొందవచ్చును.

**B) ఖాతాదారుల సమాచార వెల్లడి, బ్యాంకింగ్ ఆచరణ విధాన నిర్ణయమైన పుడు**

1. ఖాతాదారు అనుమతి ముందుగా ఉన్నట్లయితే
2. బ్యాంకరు అవసరం వెల్లడి చేయాల్సి౦దైనప్పుడు
3. ఖాతాదారు యొక్క పరపతి సమాచారం, ఇతర బ్యాంకులు కావాలన్నపుడు

**C) ప్రజా సంబంధమైన వ్యాజ్యాలలో వెల్లడి చేయుట తప్పనప్పడు**

బ్యాంకింగ్ వ్యవహారాల కమిషన్ 1972 ప్రకారం ఈ క్రింది సందర్భాలలో ప్రజా శ్రేయస్సు లేదా ప్రజా ఆసక్తి అనే ఆధారంపై బ్యాంకులు ఖాతాదారుల ఆర్థిక మరియు పరపతి సమాచారాన్నివెల్లడి చేయవలెను.

I. ఏదైనా నేరం జరిగినపుడు నేరస్థుడు పట్టు బడడానికి ఖాతా వివరాలు సహకరించే టట్లుగా ఉంటే

II. దేశ సమగ్రత మరియు ఐక్యతకు భంగం వాటిల్లే సంఘ వ్యతిరేక కార్యకలాపాలలో ఖాతాదారుడు పాల్గొన్నట్లు లేదా ప్రమేయమున్నట్లు కనిపిస్తే

III. భారతదేశంలోని చట్టాలకు వ్యతిరేకంగా ఖాతాదారు ఆర్థిక మరియు పరపతి వ్యవహారాలు కనిపిస్తే

IV. ఏ ఖాతాదారునికైనా విదేశాల నుండి పెద్ద మొత్తంలో నిధులు అందితే కూడా, బ్యాంకు అట్టి ఖాతాదారుల వివరాలు సంబంధిత అధికారులకు తెలియజేయవచ్చును.

**అసత్య /తప్పుడు సమాచారం వెల్లడి వల్ల కలిగే పరిణామాలు**

బ్యాంకరు ఈ క్రింది విధంగా అసత్య సమాచార వెల్లడి వల్ల కలిగే పరిణామాలకు బాధ్యుడౌతాడు.

1. **మూడవ పార్టీ కి బాధ్యత**: బ్యాంకరు ఈ క్రింది సందర్భాలలో మూడవ పార్టీ కి అసత్య సమాచారం వల్ల కలిగిన నష్టానికి బాధ్యుడౌతాడు

   a) బ్యాంకరు కావాలని అసత్య సమాచారాన్ని వెల్లడిస్తే

   b) మూడవ పార్టీ అట్టి సమాచారాన్ని నమ్మి మోసపోయి నష్టపోయినట్లయితే

2) **అ సత్య సమాచార వెల్లడి వల్ల ఖాతాదారు తరఫున బ్యాంకరు బాధ్యత**: బ్యాంకరు తన ఖాతాదారు గురించి చేసిన అసత్య సమాచార వెల్లడివల్ల, తన ఖాతాదారుకు అతని హోదాకు జరిగే పూర్తి నష్టాన్ని భర్తీ చేయాల్సిన బాధ్యత ఉంటుంది.

3. **సక్రమమైన నోటీసు లేకుండా ఖాతాదారు అకౌంట్ ను ముగింపు చేయకూడదు:**ఖాతాదారు అకౌంటును ముగింపు చేయటమంటే బ్యాంకరు దగ్గర ఉన్న నిల్వలను ఖాతాదారు వాపసు తీసుకొని బ్యాంకరు తో సంబంధం తెగతెంపులు చేసుకోవడం అన్నమాట. దీనిని ఖాతాదారు స్వయంగానైన చేసుకోవచ్చు లేదా

బ్యాంకరు కోరిన మీదట చేయవచ్చు. ఖాతాదారు తనంతట తానుగా అకౌంటు ను ముగింపు చేయమని కోరినప్పుడు ముగింపు సులభంగా జరుగుతుంది.ఖాతాదారు తన అకౌంటు లో నిల్వ ఉన్న మేరకు చెక్కు వ్రాసి ఖాతాను ముగింపు చేయవచ్చు. ముందుగా నోటీసు ఇవ్వవలసిన అవసరం లేదు. కానీ బ్యాంకులో కనీస నిల్వ ఉండవలెననే నిబంధన ఉంటే ముందుగా బ్యాంకరుకు నోటీసు ఇవ్వ వలసి ఉంటుంది. తన నిల్వను పూర్తిగా తీసుకుని ఉపయోగించకుండా మిగిలిన చెక్కులను బ్యాంకరుకు తిరిగి ఇచ్చివేయాల్సి ఉంటుంది.

బ్యాంకరు ఖాతాను ముగింపు చేయదలచుకుంటే ఖాతాదారుకు ముందుగా నోటీస్ ఇవ్వవలే. ముందుగా తెలపకుండా ఖాతాను ముగింపు చేసే హక్కు బ్యాంకు కు లేదు.నోటీసు లేకుండా ఖాతాను ముగింపు చేస్తే, ఖాతాదారు అంతకు ముందు జారీ చేసిన చెక్కులను బ్యాంకు ఆదరించడానికి వీలుపడదు ఫలితంగా ఖాతాదారు పరపతికి భంగం వాటిల్లవచ్చు. ఖాతాదారు బ్యాంకరు నుండి నష్ట పరిహారం కోరవచ్చు అందువల్ల ముందుగా నోటీసు ఇవ్వకుండా బ్యాంకరు ఖాతాను ముగింపు చేయకూడదనే నిబంధనుంది. ఖాతాదారు అకౌంటును బ్యాంకరు ముగింపు

చేయదలచినపుడు అకౌంటు లో నిల్వలను తీసుకోవాల్సిందిగా ఖాతాదారును కోరవలే. అట్టి ఖాతాదారు నుండి మరల డిపాజిట్లను స్వీకరించరాదు. బ్యాంకరు కోరినట్లుగా ఖాతాదారు సొమ్మును వాపసు తీసుకోకపోయినప్పటికీ చెక్కులు చెల్లింపు జరుగుతూ ఉంటె కొంతకాలానికి ఖాతాదానంతట అదే ముగిసిపోతుంది. ఖాతాలో నిల్వ ఉన్న సొమ్మును మనీ యార్డరు ద్వారా గాని మరే విధంగానైనా కాని ఖాతాదారుకు పంపటం సక్రమమైన పద్ధతి కాదు .

బ్యాంకరు ఖాతాదారుని అకౌంటు ముగింపు చెయమని ఈ క్రింది సందర్భాలలో అడగవచ్చు

1. అకౌంటు చాలాకాలం వ్యాపార వ్యవహారాలు జరగనప్పుడు.
2. తరచుగా అకౌంటు లోని నిల్వలకంటే ఎక్కువ మొత్తానికి చెక్కులు జారీ చేసినపుడు
3. ముందు తేదీ (post-dated) చెక్కులు జారీ చేసినపుడు
4. కనీస బ్యాలెన్స్ ఉంచనపుడు
5. జారీ చేసిన చెక్కులకు చెల్లింపు నిలిపివేయమని తరచూ కోరుతున్నప్పుడు
6. చెక్కులను సక్రమంగా రాయకపోవటం.

## 4.3. బ్యాంకరుకు సంబంధించిన వివిధ ఖాతాదారులు:

**1. మైనర్లు (Minors)**: భారతదేశంలోని చట్టాలను అనుసరించి 18 సంవత్సరాల లోపు వయస్సున్న వ్యక్తిని మైనరు అంటారు. మైనరు తరఫున లావాదేవీలు జరపడానికి గార్డియన్ను కోర్టు నియమిస్తే 21 సంవత్సరాలు నిండనిదే మైనారిటీ తీరదు. బ్రిటన్ లో ఇంగ్లీషు చట్టాల ప్రకారం 21 సంవత్సరాలు నిండని వ్యక్తులను ఇన్ ఫెంట్స్ (Infants) (బాలుడు లేదా శిశువు) అంటారు.

భారతీయ కాంట్రాక్టు చట్టం ప్రకారం, మైనరు కు కాంట్రాక్టులలోకి ప్రవేశించే అర్హత లేదు. మైనర్లు చేసుకున్న కాంట్రాక్టులు చెల్లనేరవు (Void). కాబట్టి అలాంటి అగ్రిమెంట్లను కోర్టు ద్వారా అమలు జరపడానికి వీలులేదు. కానీ తన అవసరాలకు గాని తన లాభం కోసం గాని మైనరు చేసుకున్న అగ్రిమెంటు సక్రమమైన అగ్రిమెంట్లు (Valid Agreements) ఇలాంటి అగ్రిమెంట్లు ఈ క్రింది రకాలుగా ఉంటాయి.

1. తన అవసరాల నిమిత్తం గాని తన లాభం కోసం గాని మైనరు చేసుకున్న అగ్రిమెంటు సక్రమమైనది (Valid)

2. మైనర్ చేసిన లేదా చేయదలచుకొన్న రుణాల విషయంలో ఎలాంటి బాధ్యత వహించడు.
3. మైనరును భాగస్వామ్య సంస్థలో పూర్తి హోదా కలిగిన భాగస్వామిగా చేర్చుకోవడానికి వీలులేదు. కానీ మైనరు ను భాగస్వామ్య లాభాలకు మాత్రం భాగస్తుని గా చేర్చుకోవచ్చును.

2. **వివాహిత స్త్రీలు** (Married Women):భారతీయ కాంట్రాక్టు చట్టం ప్రకారం వివాహిత స్త్రీలు పురుషులతో సమానంగా కాంట్రాక్టులలోనికి ప్రవేశించే హక్కు మరియు అర్హత కలిగి ఉన్నారు. బ్యాంకులు వివాహిత స్త్రీకి ఓవర్ డ్రాఫ్టు గాని లేదా అప్పు గాని ఇచ్చేటప్పుడు ఈ క్రింది విషయాలు గుర్తించుకోవలెను.

1. భార్య(వివాహిత స్త్రీ) చేసే అప్పులు గృహావసరాలకు సంబంధించిన వైతేనే, భర్తకు వాటిని చెల్లించే బాధ్యత ఉంటుంది .గృహావసరాలకు సంబంధించివి కాకపోతే, బాధ్యత ఉండదు .
2. భార్యకు స్వంత ఆస్తి (స్త్రీ ధనం) ఉందా లేదా గమనించి, ఉంటే దానిపై ఆమెకు కేవలం జీవితకాలం అనుభవించే హక్కు ఉందా లేక అమ్ము కోవడానికి కూడా సర్వ హక్కులు ఉన్నయా గమనించవలెను.
3. వివాహిత స్త్రీ అనుచిత ప్రభావానికి లొంగి రుణం తీసుకుంటున్నదేమో కూడా గమనించవలె.
4. భార్య భర్త ల పేరిట జాయింట్ ఖాతా వుంటే ఒకరు మరణిస్తే ఇంకొకరి పేరు మీదకి నిల్వ వచ్చేటట్లు వుంటే బ్యాంకరు వసూలుకి ఎలాంటి ప్రమాద ముండదు.

పై విషయాలలో బ్యాంకరు తగు జాగ్రత్తలు తీసుకోనట్లయితే, సొమ్ము వసూలు అసాధ్యమవుతుంది.

**3.పరదా నశీన్ స్త్రీలు (Parada Nashin Women):**మనదేశంలోని కొన్ని ప్రాంతాలలోని ఆచారాలు, సంప్రదాయాల ననుసరించి జీవితకాలం అవివాహితులుగా ఉండి సంఘానికి దాసోహం అనే జాతి స్త్రీలను పరదా నశీన్ స్త్రీలు అంటారు. పరదా నశీన్స్త్రీలతోకాంట్రాక్టు లోనికి ప్రవేశించడం అంటే కేవలం అనుచిత ప్రభావం ద్వారాననే కోర్టు భావిస్తుంది.కావున బ్యాంకరు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకొనవలెను.

1. కాంట్రాక్టలోని షరతులన్ని ఎలాంటి విమర్శలకు తావులేకుండా ఉండాలి.
2. లావాదేవీలన్నీ నిజమైనవి అని రుజువు చేయగల్గాలి.
3. లావాదేవీలలో ఆ స్త్రీ అన్ని రకాలుగా స్వతంత్రంగా వ్యవహరించిందని రుజువు చేయగల్గాలి
4. కాంట్రాక్టు ఒప్పందంలోని అంశాలు ఆమెకు ముందే చెప్పడం జరిగిందని నిరూపించాలి.
5. కాంట్రాక్టు ఒప్పందంలోని అంశాలు ఆమె పూర్తిగా అర్థం అయినాయని నిరూపించాలి.

పై అంశాలు పూర్తిగా బ్యాంకరు నిరూపించగల్గితేనే అతని బాకీ వసూలు సులభతర మౌతుంది. సాధారణంగా ఇలాంటి స్త్రీలకు సంఘంలో గుర్తింపు ఉండదు.కాబట్టి బ్యాంకులు వీరి పేరు మీద ఖాతాలు తెరవవు.

**(నిరక్షరాశ్యు డైన ఖాతాదారు పేరున ఖాతా తెరుచునపుడు బ్యాంకు రు తీసుకోవలసి జాగ్రత్తలు)**

**4.నిరక్షరాస్యులు (Illiterates):** బ్యాంకర్ నిరక్షరాస్యుల తో వ్యవహారాలను జరపవచ్చు. నిరక్షరాస్యులు బ్యాంకులో ఖాతా ప్రారంభించేటప్పుడు క్రింది జాగ్రత్తలు తీసుకోవాలి.

1. **బొటనవేలి ముద్ర (Thump Impression)** : బ్యాంకు అధికారి నిరక్షరాస్యుల ఖాతా ప్రారంభించేటప్పుడు ఆ వ్యక్తి యొక్క బొటనవేలి ముద్రను దరఖాస్తు ఫారం మీద మరియు నమూనా సంతకం భద్రపరిచే పత్రంమీద తీసుకోవాలి.
2. **గుర్తింపు చిహ్నాలు (Identification Marks):** కనీసం ఒకటి లేదా రెండు గుర్తింపు **చిహ్నాలు** సేకరించి ఖాతా ప్రారంభించే దరఖాస్తు ఫారం మీద మరియు నమూనా సంతకం భద్రపరిచే పత్రం మీద వ్రాసి పెట్టాలి.
3. **ఫోటోలు**: ఖాతా తెరిచే వ్యక్తి యొక్క 2 పాస్ పోర్టు సైజు ఫోటోలను సేకరించి వాటిలో ఒక దానిని ఖాతా దరఖాస్తు ఫారంపైననూ, మరియుమరొకటి నమూనా సంతకంభద్రపరిచే పత్రం పైన అంటించాలి.
4. **నిర్వహణ పద్ధతులు**: నిరక్షరాస్యులైన వ్యక్తి ఖాతా ప్రారంభించిన తరువాత ఖాతాకు సంబంధించిన వ్యవహారాలు మరియు నిర్వహణ పద్ధతులను బ్యాంకరు ఖాతాదారునికి తెలియపరచాలి .
5. **విత్ డ్రా ఫామ్ (Withdrawal Form)** : ఖాతాదారు సొమ్మును బ్యాంకులో తన ఖాతా నుంచి తీసుకొన దలచినప్పుడు విత్ డ్రా రసీదు ఉంటుందనే విషయాన్ని ఖాతాదారునికి బ్యాంకరు తెలియపరచాలి.

**5.ట్రస్టీలు (Trustees):**ఏ వ్యక్తిపైనైతే విశ్వాసంపునరుద్ఘాటించబడుతుందో, ఆ వ్యక్తిని ట్రస్టీ అంటారు.ఉదాహరణకు ట్రస్టీలు చనిపోయిన వ్యక్తుల యొక్క ఆస్తుల నిర్వహణను, వారి పిల్లలు పెద్దవారయ్యేంతవరకు చేసి, వాటిని తిరిగి ఆ పిల్లల మైనార్టీ తీరిపోగానే వారికి ధారాదత్తం చేయాల్సి ఉంటుంది. ఎవరి లాభం కోసం అయితే ట్రస్టు సృష్టించబడిందో ఆ వ్యక్తిని లబ్ధిదారుడు (Beneficiary) అంటారు. ట్రస్టును సృష్టించడానికి తయారుచేసిన అధికారిక పత్రాన్ని ట్రస్టు ఒప్పందం (Trust Deed) అంటారు.

ట్రస్టీల తో వ్యాపార లావాదేవీలు నిర్వహించేటప్పుడు బ్యాంకరు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవలెను.

1. బ్యాంకరు ట్రస్టు ఒప్పందాన్ని (Trust Deed) పూర్తిగా చదవవలెను. ఆ తర్వాత, వాటిలోని అంశాలను పూర్తిగా అవగాహన చేసుకోవలెను.
2. ఒకవేళ ట్రస్టు ఒప్పందం ప్రకారం, ట్రస్టీలుఎక్కువమంది వుంటే, అంతా కలిసి సమిష్టిగా బ్యాంకు ఖాతాను నిర్వహించవలెను. అయితే ట్రస్టీలంతా కలిసి ఏ ఒక్క సభ్యునికో(ట్రస్టీకో) అధికారాలు కట్టబెడితే అతను మాత్రమే నిర్వహించగలడు.
3. ట్రస్ట్ అధికారాలు మరియు నిర్వహణా బాధ్యత ఏ ఒక్క సభ్యునికో ఇస్తే, అతను మాత్రమే చెక్కు పై సంతకం చేస్తాడు. లేకపోతే ట్రస్టీలంతా చెక్కుపై సంతకం చేయాలి.

**6.ఖాతాదారు యొక్క అటార్నీ లు (Customer's Attorneys)**: బ్యాంకరు యొక్క ఏ ఖాతాదారుడు అయినా ఇంకొక వ్యక్తిని నామమాత్రంగా గాని లేదా వ్రాత పూర్వకంగా గాని మూడవ వ్యక్తి (Third Party) తో తన తరపున లావాదేవీలు జరపడానికి నియమిస్తే అలాంటి వ్యక్తిని ఖాతాదారు తరఫున అటార్నీ అంటారు

ఒకే రకమైన లావాదేవీలు కాకుండా ఎక్కువ రకాల లావాదేవీలు నిర్వహించుటకు అధికారం దారదత్తం చేస్తే. ఆ వ్యక్తిని జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (General Power of Attorney- G.P.O)అంటారు. అయితే ప్రత్యేక అటార్నీ మాత్రం ఒకే లావాదేవీని నిర్వహించడానికి ఉపయోగపడతాడు. చెక్కు మీద సంతకం చేసే అధికారం మాత్రం జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ కి మాత్రమే ఉంటుంది

బ్యాంకరు అటార్నీలతో లావాదేవీలు జరిపేటప్పుడు, అటార్నీ ధృవ పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉంటుంది. బ్యాంకురు ఈ పత్రం యొక్క ఒక కాపీని తన దగ్గర ఉంచుకోవాలి.

**7.ఉమ్మడి ఖాతాలు (జాయింట్ ఖాతాలు)** (Joint Accounts) :ఇద్దరు కానీ, అంతకంటే ఎక్కువమంది అయినా గాని ఖాతాదారుల పేరిట బ్యాంకు ఖాతా ఏర్పాటు చేస్తే, అట్లాంటిఖాతాను జాయింట్ ఖాతా అంటారు. ఖాతాదార్లు భాగస్వామ్య సంస్థలో భాగస్వాములు కాని, జాయింట్ వారసులు కాని, జాయింట్ ట్రస్టీలు కాని కాకుండా ఉన్నప్పుడు వారు ఏర్పాటు చేసుకొన్న ఖాతాలను గురించి మాత్రమే కింద వివరించడం జరిగింది.

జాయింట్ ఖాతా ఏర్పాటు చేసేటప్పుడు బ్యాంకరు ఖాతాదార్ల నుంచి సమగ్రమైన అధికారమైన ఆదేశం పొందవలె. ఎందువల్లనంటే ఖాతా నిల్వల నుంచి చెక్కుల వ్రాసి డబ్బు తీసుకోవడానికి జాయింట్ ఖాతాదార్లలో ఒకరికి అధికారం ఇచ్చినంత మాత్రాన, అట్లాంటి అధికారం ఇతర విషయాలకు వర్తించదు. జాయింట్ ఖాతాదారు ఏర్పాటుచేసిన ఓవర్ డ్రాఫ్టుకు ఇతర జాయింట్ ఖాతాదార్లకు బాధ్యత ఉండదు.

**8.సమిష్టి హిందూ కుటుంబ వ్యాపార సంస్థలు**(Joint Hindu Family Business Firms): సమిష్టి హిందూ కుటుంబ వ్యాపారసంస్థమనదేశంలో ఉన్న విశిష్ట లక్షణాలు కలిగిన వ్యాపార సంస్థ. ఈ సంస్థ నిర్వహణ భారం "కర్త" వహిస్తాడు. ఈ వ్యాపారం కూడా కర్త మరణించినప్పుడు ఇతర ఆస్తుల వలెనె వారసులకు సంక్రమిస్తుంది. ఇందులో మగ శిశువు పుట్టగానే జన్మతః కలిగిన అధికారం చేత సంస్థలో భాగస్వామి అవుతాడు. సంస్థ భాగస్వాములను 'కో పార్ట్ నర్స్' అంటారు. ఈ సభ్యులు హక్కులు హిందూ ధర్మ శాస్త్రాన్ని అనుసరించి నిర్ణయిస్తాడు.

సమిష్టి హిందూ కుటుంబసంస్థ పేరిట బ్యాంకు ఖాతా ఏర్పాటు చేయమని కర్త కోరినప్పుడు సంస్థ లోని ఇతర సభ్యుల పేర్లు, వివరాలు బ్యాంకు తెలుసుకోవలె. దీనికి సంబంధించిన డిక్లరేషన్ (Declaration) కర్త మెజారిటీ వచ్చిన సభ్యులు చేస్తారు. పుట్టిన తేదీలను బట్టి మైనర్లయిన సభ్యులు ఎప్పుడు మేజర్లవుతారో నిర్ణయించి అప్పుడు

బ్యాంకు పత్రాల మీద వారి సంతకాలు కూడా చేయించవలె. అంతేకాకుండా వారు మైనర్లుగా ఉన్నప్పుడు జరిగిన వ్యవహారాలను ఆమోదించవలసింది గా కోరవలెను.

బ్యాంకు ఖాతా వ్యవహారాలు సంస్థ తాలూకు ఇతర వ్యవహారాలు చేయడానికి కర్త కు మాత్రమే హక్కు ఉన్నది. ఇతర చోట్ల కూడా సంస్థ వ్యాపారం చేస్తూ ఉంటే, మేజరయిన ఇతర సభ్యులు కూడా ఇలాంటి వ్యవహారాలు చేయవచ్చు. మూడు నెలలకోసారి బ్యాంకు ఖాతాలోని నిల్వను వారందరికీ తెలియజేసి దానిని ధృవీకరించవలసినదిగా కోరడం మంచిది.

**9.జాయింట్ స్టాక్ కంపెనీలు (Joint Stock Companies):**

జాయింట్ స్టాక్ కంపెనీలలో మూలధనాన్ని వాటాల కింద విభజిస్తారు. ఆ వాటాలను కొన్న వాటాదార్లు కంపెనీ యజమానులు, కాని కంపెనీకి వాటాదార్ల కంటే భిన్నమైన వ్యక్తిత్వముంటుంది. వాటాదార్లు మారినా, అందులో కొందరు మరణించిన, దివాలా తీసినా కంపెనీ మనుగడకు భంగం రాదు.

వాటాదార్ల రుణబాధ్యత పరిమితం, వాటాదారులు తాను తీసుకొన్న వాటాలు ముద్రిత మూల్యం (Face Value) కంటే ఎలాంటి పరిస్థితులలోనూ ఎక్కువ సొమ్ము చెల్లించనవసరం లేదు. కంపెనీ బాకీలు తీర్చడానికి కంపెనీ ఆస్తులు చాలకపోతే వాటాదార్ల సొంత ఆస్తులు మీద దావా వేసి వసూలు చేయడానికి వీలులేదు. కంపెనీల నిర్వహణ వాటాదార్లు ఎన్నుకొన్న డైరెక్టర్ల చేతిలో ఉంటుంది .

**10.భాగస్వామ్య సంస్థ (Partnership Firm):**

భారత భాగస్వామ్య చట్టం 1932 లోని సెక్షను 4 భాగస్వామ్య సంస్థ ను నిర్వచిస్తుంది. వ్యాపారం చేసే భాగస్వామ్య సంస్థ రుణానికి దరఖాస్తు పెట్టినప్పుడు బ్యాంకు రెండు మూడు సంవత్సరాల ఆస్తి అప్పుల పట్టిలను తెప్పించి పరిశీలించవలె. అలా

చేసినందువల్ల ఆ సంస్థ కు ఎంత వరకు రుణం ఇవ్వవచ్చునో తెలుసుకోవడమే కాకుండా ఆ వ్యాపార సంస్థకు ఇతర భాగస్వాములు ఉన్నారేమో తెలుస్తుంది.

వ్యాపారం చేసే భాగస్వామ్య సంస్థలో ఒప్పందం లో వేరే విధంగా ఉంటే తప్ప ప్రతి భాగస్వామికి సంస్థ, ఆస్తులు తాకట్టు పెట్టడానికి, అమ్మడానికి రుణాలు చేయ్యడానికి, బిల్లు వ్యవహారాలు చేయడానికి అధికారం ఉంటుంది. వ్యాపార సంస్థ కాని భాగస్వామ్యంలో అలాంటి అధికారం ఉండదు. కానీ బ్యాంకులు అన్ని భాగస్వామ్య సంస్థల విషయంలోనూ, అందరి భాగస్తుల నుంచి అధికారమైనా ఆదేశం పొందటం పరిపాటి, ముఖ్యంగా సంస్థ ఆస్తులు హామీగా ఇచ్చినప్పుడు అందరు భాగస్తులు సంతకం చేయ్యవలె. స్థిరాస్తులు తనఖా పెట్టినప్పుడు అందరు భాగస్వాములు విధి గా సంతకం చేయ్యవలె. ఒకే భాగస్వామి బ్యాంకు వ్యవహారాలు చేస్తున్నప్పుడు అతనికి ఉన్న అధికారాలు, ముఖ్యంగా బ్యాంకు నుంచి ఓవర్ డ్రాఫ్టులు పొందడానికి ఉన్న అధికారాలు నిర్ధారణగా తెలుసుకోవలె. అలాంటి అధికారాలు **సంస్థ** ప్రయోజనం కోసం ఉపయోగించు కోకూడదు. కాబట్టి బ్యాంకు వ్యవహారాలు చేసే భాగస్వామి చర్యలు ఎప్పటికప్పుడు బ్యాంకు జాగరూకతతో పరిశీలిస్తూ ఉండవలెను.

## 4.4. మైనర్ పేరుతో ఖాతాను తెరిచినప్పుడు బ్యాంకర్ తీసుకోవలసిన జాగ్రత్తలు

**పరిచయం:**మైనరును 'బాలుడు లేదా శిశువు' అని కూడా అంటారు. మేజరు కానటువంటి వ్యక్తి మైనరు. ఇంగ్లాండు లో 21 సంవత్సరాలు వయస్సు పూర్తి కాని వ్యక్తిని 'మైనరు' అంటారు. భారత దేశంలో సాధారణంగా 18 సంవత్సరాల వయస్సు పూర్తి కాని వ్యక్తిని 'మైనరు' అంటారు. అయితే భారతదేశంలో మైనరు ఆస్తి కోర్టు అఫ్ వార్ట్స్ సంరక్షణలో ఉంటే 18 సంవత్సరాల వయస్సు పూర్తి అయినప్పుడే మైనారిటీ

తీరుతుంది. అట్లాగే మైనరుకు, అతని ఆస్తికి న్యాయస్థానము నియమించిన గార్డియన్ ఉంటే కూడా 18 సంవత్సరాల వయస్సు పూర్తి అయినప్పుడే మైనారిటీ తీరుతుంది.

**మైనరు- నాయాత్మక స్థితి**: మైనరుకు చట్టరీత్యా కాంట్రాక్టులో ప్రవేశించే హక్కు లేదు. ఇండియన్ కాంట్రాక్టు చట్టం సెక్షన్ 11 ప్రకారం మైనరుకు కాంట్రాక్టు అర్హత లేదు. అందుచే మైనరు తో చేసుకున్న కాంట్రాక్టులు పూర్తిగా చెల్లని కాంట్రాక్టులు. వాటిని న్యాయస్థానాలలో అమలు పరచుటకు వీలు లేదు. మైనరు హక్కులు, లాభాలు కల్పించే కాంట్రాక్టులను మైనరు అమలు పరచవచ్చు. అత్యవసర వస్తువులకు, సేవలకుగాను ఏర్పడిన కాంట్రాక్టులకు కూడా అమలు జరపవచ్చును. అట్లాంటి కాంట్రాక్టులకు మైనరు ఆస్తి బాధ్యత కలిగి ఉంటుంది. కానీ మైనర్ వ్యక్తిగతంగా బాధ్యుడు కాడు. భారతీయ న్యాయశాస్త్రం మైనర్లకు కొన్ని ప్రత్యేక రక్షణలను, సదుపాయాలను హక్కులను కలగజేసింది. మైనరు ఇతరులను కాంట్రాక్టుచే బంధించవచ్చునే గాని, ఇతరులు మైనరును బంధించలేరు. మైనరు చేసిన రుణాలను అతని దగ్గర నుంచి వసూలు చేసుకోవడానికి వీలులేదు. మైనరు రుణానికి హామీగా సెక్యూరిటీలు తీసుకున్నప్పటికీ, ఆ సెక్యూరిటీలను మైనరుకు వాపసు చేయవలసి ఉంటుంది. కాబట్టి మైనరు పేరిట ఖాతా ఏర్పాటు చేయునప్పుడు బ్యాంకురు సరియైన, వివేకవంతమైన పలు జాగ్రత్తలు తీసుకోవలెను.

**బ్యాంకురు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:** మైనరు ఖాతాను ప్రారంభించునప్పుడు, నిర్వహించునప్పుడు బ్యాంకరు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకొనవలెను .

1. **ఖాతా ఏర్పాటు**: మైనరు, బ్యాంకులో కరెంట్ ఖాతా ఏర్పాటు చేసుకోదలుచుకొంటే బ్యాంకరుకు ఎటువంటి అభ్యంతరం ఉండనవసరం లేదు. బ్యాంకరు మైనరు పేరిట ఖాతా ఏర్పాటుచేసి, అతడు వ్రాసిన చెక్కులను ఆచరించవచ్చును. కానీ మైనరుకు అప్పుగాని, ఓవర్ డ్రాఫ్టు గాని ఇచ్చుట

బ్యాంకరకు శ్రేయస్కరం కాదు. మైనరు బ్యాంకుకు బాకీ పడితే, ఆ బాకీని వసూలు చేసుకోవడం దుర్లభమవుతుంది. కాబట్టి ఎలాంటి పరిస్థితుల్లోనూ మైనరును తన నిల్వకు మించి డబ్బు తీసుకోవడానికి అనుమతించకూడదు. ఈ కారణం చేత మైనరు పేరిట కరెంట్ ఖాతా ఏర్పాటు చేయటం బ్యాంకరుకు శ్రేయస్కరం కాదు. అతని గార్డియన్ పేరిట చేయుట మంచిది. మైనరు పేరిట సేవింగ్స్ ఖాతా ఏర్పాటుకుఅనుమతించడం అన్నివిధాల మంచిది.సేవింగ్స్ ఖాతాను ఈ క్రింది విధంగా ఏర్పాటు చేయవచ్చును.

a. మైనరు సొంత పేరు మీద, లేదా
b. మైనరు మరియు అతని గార్డియన్ ఉమ్మడి పేర్ల మీద, లేదా
c. మైనరు గార్డియన్ పేరుమీద

2. **మైనరు పుట్టిన తేదీ నమోదు**: బ్యాంకరు మైనరు ఖాతా తెరచునప్పుడు మైనరు నుండి గాని లేదా అతని గార్డియన్ నుండి గాని మైనర్ పుట్టిన తేదిని అతని అధికారిక రికార్డుల ద్వారా పొందాలి. ఆ పుట్టిన తేదీని తన రికార్డులలో బ్యాంకరు నమోదు చేసుకొనవలెను. పుట్టిన తేదీని బట్టి మైనరు ఎప్పుడు మేజరు అయ్యేది బ్యాంకరుకు తెలుస్తుంది.

3. **ఏజెంట్ గా మైనరు ఉన్నప్పుడు**: మైనరుకు కాంట్రాక్టులు చేసుకోవడానికి అర్హత లేదు కానీ, ఇంకొకరి ఏజెంట్ లేదా ప్రతినిధిగా వ్యవహరించడానికి మాత్రం అర్హత ఉన్నది. మైనరు తన ప్రిన్సిపల్ లేదా యజమాని తరపున వ్యవహరించవచ్చు. యజమాని తరపున చెక్కులు, బిల్లులు జారీ చేయ్యడానికి, వాటిమీద ఎండర్స్ మెంట్ చేయడానికి మైనరుకు హక్కు ఉన్నది. అయితే అట్లాంటి ఎండర్స్ మెంట్ వల్ల మైనరుకు ఎటువంటి బాధ్యత ఏర్పడదు. యజమానికి మాత్రమే బాధ్యత ఏర్పడుతుంది. మైనరు ఏజెంట్ గా బ్యాంకు తో

జరిపిన వ్యవహారాలకు యజమాని బాధ్యత వహించవలసి ఉంటుంది. మైనరు తప్పులు వల్ల, నిర్లక్ష్యం వల్ల సంభవించే నష్టాలను, బాధ్యతలను యజమాని భరించవలసి ఉంటుంది. కాబట్టి యజమాని లేదా ప్రిన్సిపల్ నుండి వ్రాతపూర్వకంగా ఏజెంట్ గా వ్యవహరించుటకు మైనరుకు హక్కులు ఇవ్వడమైనదనే సర్టిఫికెట్ను బ్యాంకు పొందుట అవసరం.

4. **మైనర్-గ్యారెంటీ:** మైనరు చేసిన ఋణాలను అతని దగ్గర నుంచి వసూలు చేసుకోవడానికి వీలులేదు. మైనరు రుణానికి హామీగా సెక్యూరిటీలు తీసుకొన్నప్పటికీ, ఆ సెక్యూరిటీలను మైనరుకు వాపసు చేయవలసి ఉంటుంది. మైనరు రుణాలకు ఇతరులు ఇచ్చే గ్యారెంటీ లేదా హామీలను అమలు జరపడానికి వీలులేదు. కాబట్టి ఇతరుల హామీతో కూడా బ్యాంకరు మైనరుకు రుణాలు ఇవ్వరాదు. మైనరు ఇచ్చే గ్యారెంటీని కూడా బ్యాంకరు అంగీకరించరాదు. మైనారిటీ తీరిన తర్వాత కూడా మైనారిటీ కాలంలో ఇచ్చిన హామీ చెల్లదు. కాబట్టి మైనరు ఇచ్చే గ్యారెంటీని బ్యాంకరు సమ్మతించదు.

5. **భాగస్తుని గా మైనర్**: మైనరుకు కాంట్రాక్టు అర్హత లేదు. కాబట్టి భాగస్వామ్య సంబంధాన్ని సృష్టించేందుకు మైనరు అర్హుడు కాడు. మైనరు భాగస్తునిగా భాగస్వామ్యమును ప్రారంభించుటకు వీలులేదు. కానీ అదివరకే ఏర్పడి కొనసాగుతున్న భాగస్వామ్య సంస్థలో, లాభాలలో భాగం పంచుకోవడానికి, మైనరు ను భాగస్తుని గా చేర్చుకోవచ్చు. కాని మేజరు భాగస్తునికి ఉన్న హక్కులు, బాధ్యతలు అన్నీ మైనరు భాగస్తునికి ఉండవు. భాగస్వామ్య సంస్థ చేయు అప్పులకు మైనరు ఆస్తిని రుణదాతలు స్వాధీనం చేసుకునే హక్కులేదు. మైనరు ఋణబాధ్యత భాగస్వామ్య **సంస్థ** లో అతనికి ఉన్న వాటాకు మాత్రమే పరిమితమై ఉంటుంది. మైనరుకు వ్యక్తిగతంగా కూడా బాధ్యత లేదు. మైనరు

మైనారిటీ తీరిన 6 నెలల లోపు సంస్థ లో కొనసాగేది, లేనిది తెలియజేయవలెను. అతడు సంస్థ నుండి వైదొలగ నిశ్చయించుకొంటే, అతడు మైనరుగా ఉన్నప్పుడు సంస్థ చేసిన అప్పులకు అతని వ్యక్తిగత బాధ్యత ఉండదు. కాబట్టి మైనరు భాగస్తునిగా ఉన్న భాగస్వామ్య సంస్థ పేరిట తాను ఏర్పాటు చేయ్యవలెనన్న, రుణాలు మంజూరు చేయ్యవలెనన్న, బ్యాంకు చాలా జాగ్రత్త వహించవలెను.

6. **మైనరు లేదా గార్డియన్ మరణం:** మైనరు సొంత పేరు మీద ఖాతా ఉండి, మైనరు మరణించినచో, ఆ ఖాతా నిల్వను మైనరు గార్డియన్ కు చెల్లించాలి. మైనరు గార్డియన్ పేరుమీదఖాతా ఉండి, గార్డియన్ మరణించినచో, ఆఖాతా నిల్వను మైనారిటీ తీరిన తర్వాత మాత్రమే సొమ్ము చెల్లించవలెను. కోర్టు ఇంకొక గార్డియన్ ను నియమిస్తే ఆ కొత్త గార్డియన్ కు చెల్లించవలెను.

చట్టబద్ధంగా మైనరు తరపున వ్యవహరించే గార్డియన్లు మూడు రకాలుగా ఉంటారు.

- ప్రకృతి సిద్ధంగా పుట్టుకతో లభించే గార్డియన్.
- హిందూ మైనారిటీ మరియు గార్డియన్ షిఫ్ చట్టం 1956 ద్వారా నియమితమైన గార్డియన్
- సంరక్షకులు మరియు పిల్లల చట్టం ప్రకారం కోర్టు ద్వారా నియమితమైన గార్డియన్.

పైన వివరించిన ఇబ్బందులు, చిక్కులు, ప్రమాదాలు ఉన్నందువలన మైనరు పేరిట ఖాతాను ప్రారంభించేటప్పుడు బ్యాంకరు అసాధారణమైన జాగ్రత్తలు తీసుకోవలెను. మైనరు పేరిట ఖాతా ఏర్పాటు చేసి ఉండిన యెడల, అతనికి మైనారిటీ తీరిపోయిన

తరువాత కొత్త ఖాతా ఏర్పాటు చేసుకోవలసిందిగా బ్యాంకరు కోరడం మంచిది. శ్రేయస్కరం.

**4.5. గా ర్నిషి ఆర్డరు:**

రుణగ్రస్తుడు, రుణదాతకు బాకీ ఉన్న రుణ సొమ్ము చెల్లించనపుడు రుణదాత కోర్టును ఆశ్రయించి, రుణగ్రస్తుని బ్యాంకులో ఉన్న నిల్వను స్తంభింప చేయవచ్చును. కోర్టు ఈ విధంగా రుణగ్రస్తుని ఖాతా నిల్వను స్తంభింపచేస్తూ జారీ చేసిన ఉత్తర్వునే "గా ర్నిషిఆర్డర్"అంటారు. గార్నిషి ఆర్డర్ ఏ రుణదాత కోరికపై జారీ చేయబడిందో అతనిని "జడ్జిమెంట్ రుణదాత" అనియు మరియు ఏ రుణగ్రస్తుని ఖాతాను స్తంభింపచేయబడిందో అతనిని "జడ్జిమెంట్ రుణగ్రస్తుడు" అని అంటారు అలాగే ఖాతాదారు ఏ బ్యాంకులో ఖాతాను నిర్వహిస్తాడో ఆ బ్యాంకును గా ర్నిషిఅంటారు. కోర్టు జారీ చేసే గార్నిషి ఆర్డర్ రెండు భాగాలలో ఉంటుంది

1. ఆర్డర్ నిషి (Order Nisi) మరియు
2. పూర్తిస్థాయి ఆర్డర్ (Order Absolute)

**1.ఆర్డర్ నిషి (Order Nisi)**: తక్షణమే ఈ క్రింది చర్యలు తీసుకోమని కోర్టు బ్యాంకరును ఈ ఉత్తర్వుల ద్వారా ఆదేశించును.

a) రుణగ్రస్తులు ఖాతాను స్తంభింపచేయడం
b) స్తంభింపజేసిన రుణగ్రస్తుని ఖాతాలోని నిల్వను, రుణదాతకు చెల్లించమని
c) పై ఆర్డర్ బ్యాంకుకు రాగానే, ఖాతాదారునికి ఈ విషయాన్ని బ్యాంకరు తెలియజేయవలెను దాంతో వెంటనే ఖాతాదారుడు కావలసిన నిధులను సేకరించి రుణవిముక్తుడవటానికి ప్రయత్నిస్తాడు.

**2. పూర్తిస్థాయి ఆర్డర్ (Order Absolute):** జడ్జిమెంట్ రుణగ్రస్తుని యొక్క బ్యాంకరును, అతని ఖాతాలో గల మొత్తం సొమ్మును గాని లేదా కొంత సొమ్మును గాని జడ్జిమెంట్ రుణదాతకు చెల్లించమని తెలిపే ఆర్డర్ 'పూర్తిస్థాయి ఆర్డర్' అంటారు.

గార్నిషి ఆర్డర్ గూర్చి ఈ క్రింది విషయాలు ఇంకా విపులంగా తెలియజేస్తాయి

**1.సొమ్ము అటాచ్ మెంట్**: గార్నిషి ఆర్డర్ ద్వారా ఖాతాలోని సొమ్మును స్తంభింప చేసిన తర్వాత బ్యాంకరు ఎలాంటి చెల్లింపులు చేయరాదు. ఒకవేళ బ్యాంకరు, కోర్టు ఉత్తర్వును పాటించకపోతే, తన చర్యకు పూర్తిస్థాయిలో తానే బాధ్యత వహించ వలెను.

గార్నిషి ఆర్డర్ రాకముందు ఉన్న తేదీలు గల చెక్కులు, ఆర్డర్ రాకముందు తేదీలో చెల్లింపుకు దాఖలయినవి మాత్రమే చెల్లింపు చేయబడతాయి. చెక్కుపై తేదీ గార్నిషి ఆర్డర్ రాక పూర్వముదైననూ చెల్లింపుకు ఆర్డర్ వచ్చిన తర్వాత దాఖలు చేస్తే దానిపై సొమ్ము చెల్లించ బడదు.

**2.గార్నిషి ఆర్డర్ కేవలం బాకీ ఉన్న సొమ్ము మొత్తానికి మాత్రమే వర్తిస్తుంది**: గార్నిషి ఆర్డర్ ద్వార రుణం చెల్లింపు కు అవసరమైన సొమ్మును మాత్రమే స్తంభింప చేయవచ్చును. అయితే బ్యాంకరు వద్ద గల ఖాతాదారుని ఖాతాలో నిల్వ లేనట్లయితే, ఆర్డర్ ప్రభావం ఏమీ ఉండదు.

**3.ఖాతాదారుని వద్ద నుండి రావలసిన మొత్తాన్ని బ్యాంకరు రాబట్టుకోనే హక్కు**: గార్నిషి ఆర్డర్ బ్యాంకు చేతికి అందగానే, మొదట బ్యాంకరు తనకు ఖాతాదారుని వద్దనుండి ఏమైనా సొమ్ము రావలసి ఉంటే వెంటనే ఆ మొత్తాన్ని డెబిట్ చేసి మిగతా ఖాతా నిల్వకు గార్నిషి ఉత్తర్వులు వర్తింపజెస్తాడు.

**4.గార్నిషి ఉత్తర్వుపరిధిలోనికి రాని నిల్వ మొత్తం**: జడ్జిమెంటు రుణగ్రస్తుని ఖాతాలోని నిల్వకు మాత్రమే గార్నిషి ఆర్డర్ నిర్వర్తిస్తుంది ఈ క్రింది ఖాతా నిల్వల విషయాలకు గార్నిషి ఆర్డర్ నిరుపయోగం

a) జడ్జిమెంటు రుణగ్రస్తుని ద్వారా వాసులుకై దాఖలు చేయబడిన చెక్కులు మరియు వసూలు బిల్లులు

b) సెక్యూరిటీలు అమ్మగా వసూలు కావలసిన సొమ్ము.

c) గార్నిషి ఆర్డర్ అమలుజరిపిన తర్వాత బ్యాంకు కు వచ్చే డిపాజిట్లకు గార్నిషి ఆర్డర్ నిర్వర్తించదు.

d) గార్నిషి ఆర్డర్ జారీ చేయకముందు బ్యాంకరు చేసిన చెల్లింపులకు కూడా ఈ ఉత్తర్వులు వర్తించవు.

e) జడ్జిమెంట్ రుణ గ్రస్తుడు ఇతర దేశాలలో బ్యాంకు ఖాతాలు మరియు వాటిలో నిల్వలు కల్గియుంటే

f) బ్యాంకర్ వద్ద గల సేఫ్ డిపాజిట్ లాకర్లలో ఉండే ఇతర ఆస్తులకు కూడా ఈ ఆర్డర్ వర్తించదు

**5.గార్నిషి ఆర్డర్ అందజేయుట:** జడ్జిమెంట్ రుణదాత కోర్టు ద్వారా గార్నిషి ఆర్డర్పొంది, అట్టి ఉత్తర్వును కోర్టు ద్వారా బ్యాంకరు యొక్క హెడ్ ఆఫీస్ ఇప్పిస్తాడు. అపుడు హెడ్ ఆఫీసు తన యొక్క అన్ని బ్రాంచీలకు కాపీలను అందజేస్తుంది. ఏ బ్రాంచిలోనైనా కోర్టు ఉత్తర్వు అందక పూర్వం సొమ్ము చెల్లించబడితే అది ఈ గార్నిషిఆర్డర్ ద్వార ఏ విధంగానూ ప్రభావితం కాదు.

## 4.6. బ్యాంకర్ ఏ పరిస్థితులలో చెక్కులను అనాదరించవచ్చును:

పరిచయం:ఖాతాదారు కరెంట్ అకౌంట్ లేదా సేవింగ్స్ అకౌంట్ లో నిల్వ ఉన్నంత కాలం బ్యాంకరు ఖాతాదారు చెక్కులను ఆదరించ వలసిన బాధ్యతఉంది. నెగోషియబుల్ ఇన్ స్ట్రుమెంట్స్ చట్టంలో సెక్షన్ 31 ఈ విధంగా చెపుతున్నది "చెక్కును జారీ చేసిన ఖాతాదారు పేరిట అందుకు ఉపయోగించటానికి నిల్వ ఉన్నట్లయితే ఆ చెక్కును చెల్లింపు కోసం దాఖలు చేసినపుడు బ్యాంకరు దానికి సంబంధించిన సొమ్ము చెల్లించవలెను.అట్ల చేయ్యకపోతే దాని వల్ల ఖాతాదారు కలిగే కష్టా నష్టాలకు పరిహారం చెల్లించవలెను.

ఈ క్రింది సందర్భాలలో బ్యాంకరు చెక్కులను నిరాకరించవచ్చు.

1. **ఖాతాదారు చెల్లింపును నిలిపివేయమని ఆదేశించినప్పుడు:** ఖాతాదారు నుండి చెక్కుకు సంబంధించిన పూర్తి సమాచారంతో ఆ చెక్కు పై చెల్లింపును నిలిపివేయవలసినదిగా ఖాతాదారు నోటీసు యిచ్చినపుడు ఈ చెక్కుపై సొమ్ము చెల్లించనవసరం లేదు. ఇట్లా చెక్కు జారీ చేసిన తర్వాత అది చెల్లింపు కోసం బ్యాంకులో దాఖలు చేసే లోపల ఖాతాదారు తాము ఇచ్చిన చెక్కును ఉపసంహరించుకోవచ్చును.
2. **ఖాతాదారు మరణం**: ఖాతాదారు మరణించినట్లు తెలిసినపుడు అతడు జారీచేసిన చెక్కులపై సొమ్ము చెల్లించనక్కర లేదు. కాని ఖాతాదారు మరణానికి ముందు జారీచేసినచెక్కు మరణాంతరం దాఖలయినా మరణం గురించి నోటీసు అందేవరకు బ్యాంకరు సొమ్ము చెల్లించి ఖాతాలో ఖర్చు వ్రాయవచ్చు. బ్యాంకింగ్ చట్టాలు నామినేషన్ వెసులుబాటు కలిగించటం వల్ల ఖాతాదారు మరణానంతరం నామినీకి ఖాతాలో నిల్వ సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది.

నామినేషన్ లేనిపక్షంలో వారసత్వపు సర్టిఫికేట్ వారసులు సమర్పించినట్లయితే వారికి నిల్వ సొమ్ము చెల్లించవచ్చు.

3. **ఖాతాదారుకు పిచ్చి పట్టటం:** ఖాతాదారు మతిభ్రమించి నా పిచ్చి ఎక్కినా బ్యాంకుకు నోటీసు అందిన వెంటనే ఖాతాలో ఆ విషయం నమోదు చేసిన చెక్కు చెల్లించనవసరం లేదు. అట్లాంటి నోటీసు కోర్టు నుంచి వచ్చినట్లయితే కోర్టు విధించిన షరతుల ప్రకారం బ్యాంకరు నడుచుకోవాలి అనాదరించిన చెక్కు పైన ఖాతాదారుకు పిచ్చి ఎక్కిందని వ్రాయకుండా రెఫర్ డ్రాయర్ (Refer Drawer) అని వ్రాయాలి.
4. **ఖాతాదారు దివాలా తీయడం:** ఖాతాదారు దివాలా తీసినట్లుగా నోటీసు వ్రాతపూర్వకంగా బ్యాంకుకు అందినట్లయితే చెక్కును నిరాకరించవచ్చు. ఖాతాదారు దివాలా తీసిన సమాచారం ఎంతవరకు విశ్వసించదగినదో బ్యాంకరు స్వయంగా తెలుసుకుని నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.
5. **గార్నిషి ఆర్డర్** : నిర్దేశించిన ఖాతాదారు తన నిల్వను మరొక వ్యక్తి బాకీ చెల్లించడానికి కేటాయించడం జరిగింది. కాబట్టి అట్లాంటి నిల్వలో నుండి ఖాతాదారు జారీచేసిన చెక్కులు చెల్లించవద్దని కోర్టు బ్యాంకుకు యిచ్చిన ఆదేశం గార్నిషి ఆర్డర్.

**అనాదరించిన చెక్కుల పైన బ్యాంకులు కారణం వివరించే విధానం:** నిరాదరణ చెందిన చెక్కులకు ఒక కాగితం జతచేసి, ఆ కాగితం పైన ముద్రించిన కారణాలలో ఒకదాని వద్ద గుర్తు పెట్టడం బ్యాంకుల సంప్రదాయం. చెక్కులకు జతచేసినకాగితంపైన వివరించిన కారణాలు.ఈ క్రింది విధంగా ఉంటాయి.

1. (Refer to Drawer – R/D) - చెక్కు వ్రాసిన వ్యక్తి ని కలవండి. అని దీని అర్థము.

2. (Not Sufficient funds – NIS) - తగినంత నిల్వ లేదు.

3. (No Effects – (N/E), NF (No Funds) - నిల్వలు లేవు.

4. (Effects Not Cleared – ENC) - ఖాతాదారు జమ చేసిన చెక్కులు, బిల్లులు వసూలుకానందున అకౌంట్లోలో జమ చేయ లేదు.

5. (Words and Figures Differ – W & FD) - అక్షరాలలోను, అంకెల లోను వ్రాసిన సొమ్ములో తేడాలు.

6. (Discharge Required – D/R) - పరిష్కారము అవసరము.

## 4.7. కస్టమర్ గురించి తెలుసుకో (know your customer- KYC):

**పరిచయం:**బ్యాంకు తమ కస్టమర్లను గుర్తించే ప్రక్రియ నే KYC అంటారు. కస్టమర్లను గుర్తించడం లేదా ధృవీకరించడానికి సంబంధించిన నియమ నిబంధనల బ్యాంకు రెగ్యులేషన్ కూడా KYC గా పేర్కొంటారు. KYC ప్రక్రియను బ్యాంకులు మాత్రమే కాకుండా కార్పొరేట్ సంస్థలు కూడా తమ ప్రతిపాదిత ఏజెంట్లు, కన్ సల్ టేంట్లు మరియు పంపిణీదారులు గురించి తెలుసుకోవడానికి ఉపయోగిస్తున్నారు. KYC ప్రక్రియను ఆధారంగా చేసుకొని ప్రపంచవ్యాప్తంగా వివిధ వ్యాపార కార్యకలాపాలకు సంబంధించిన ఖాతాదారు యొక్క గుర్తింపు, తప్పులు, అక్రమ ద్రవ్య ఆర్జన, తీవ్రవాద కార్యకలాపాలకు విత్తన్ని అందచేయటం అనే అంశాలను పరిశీలించడం జరుగుతుంది.

### KYC - ఉద్దేశాలు:

KYC మార్గదర్శ కాలు రూపొందించడంలోని ప్రధాన ఉద్దేశం ఏమనగా బ్యాంకులను ఉద్దేశపూర్వకంగా లేదా ఉద్దేశరహితంగా మోసాలకు గురి చేయాలనే క్రిమినల్ ఆలోచన తో ఉన్న వ్యక్తులను గుర్తించి, వారిని దూరంగా ఉంచడం.దీనివలన

బ్యాంకింగ్ కార్యకలాపాలు ఎలాంటి మోసాలకు తావు లేకుండా నిజాయితీగా జరుగుతాయి, బ్యాంకులు తమ కస్టమర్ల ఆర్థిక వ్యవహారాలను సక్రమంగా అర్థం చేసుకోగలుగుతారు తద్వారా నష్ట భయాలను ముందుచూపుతో, మెలకువతో సక్రమంగా నిర్వహించుకోగలుగుతారు.

**KYC – ప్రామాణికాలు:** బ్యాంకులు సాధారణంగా KYC పాలసీలను రూపొందించేటప్పుడు ఈ దిగువ పేర్కొన్న నాలుగు అంశాలను పరిగణలోకి తీసుకుంటారు.

1. వినియోగదారుని విధానలు
2. వినియోగదారు గుర్తింపు ప్రక్రియ
3. కార్యకలాపాల పర్యవేక్షణ మరియు నియంత్రించడం.
4. నష్టభయాన్ని మేనేజ్ చేయడం

**KYC నియంత్రణలు:** KYC నియంత్రణలు ప్రధానంగా క్రింది విధంగా ఉంటాయి

1. ఖాతాదారుడికి సంబంధించిన ముఖ్యమైన గుర్తింపు సమాచారాన్ని సేకరించి, విశ్లేషణ జరపడం.
2. లిస్టులో ఉన్న ప్రముఖ వ్యక్తుల పేర్లతో సదరు ఖాతాదారు పేరును పోల్చటం.
3. విత్తపరమైన అనేక మోసాల లోనూ, టెర్రరిస్ట్ కార్యకలాపాలకు విత్త సహాయం చేయడంలో, దొంగతనం గురించి ఖాతాదారులకు వచ్చే నష్టాలు.
4. ఖాతాదారుల వ్యవహారాల ప్రవర్తన ఎలా ఉంటుందో ముందుగా ఊహించుకో గలగాలి.
5. కస్టమర్ల వ్యక్తిగత అంశాల దృశ్యం (Profile) ఆధారంగా లేదా అతని సమీప బంధువుల నుండి కస్టమర్ల ప్రవర్తన ఎలా ఉంటుందనే విషయాలు అంచనా వేసి అతని చర్యలు నియంత్రిస్తూ ఉండాలి.

మనదేశంలో కస్టమర్లను గుర్తించడానికి సంబంధించి KYC మార్గదర్శకాలను RBI 2002లో ప్రవేశపెట్టినది.ఈ మార్గదర్శకాలు అన్ని బ్యాంకులు విధిగా పాటించాలి. 2004 సంవత్సరంలో RBI అన్ని బ్యాంకులు కూడా తమ కస్టమర్లను గుర్తింపు, ధృవీకరణ కార్యకలాపాలను డిసెంబర్ 31 2005 లోపు పూర్తి చేయాలని నిర్దేశించినది. ఇందుకుగాను అన్ని బ్యాంకులు కూడా సరైన గుర్తింపు చర్యలు పూర్తి కాకుండా అతని పేరిట ఖాతా తెరవడానికిగాని, ఇతర వ్యవహారాలు చేపట్టడానికి గాని ముందుకు రావడం లేదు. కొత్త వ్యక్తి పేరిట ఖాతాను తెరవడానికి చట్టపరమైన లాంఛనాలు పరిపూర్ణంగా బ్యాంకులు పూర్తి చేయవలసి ఉంటుంది.

భారత ప్రభుత్వం కస్టమర్ల గుర్తింపును ధృవీకరించు టకు గాను 6 పత్రాలను ఉపయోగించవచ్చునని సూచించింది.అవి పాస్ పోర్ట్ , డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ గుర్తింపు కార్డు, పాన్ కార్డ్, ఆధార్ కార్డ్, నేషనల్ రూరల్ ఎంప్లాయ్ మెంట్ గ్యారెంటీ కార్డ్ . వీటిలో ఏ ఒక్క దానినైన వ్యక్తి గుర్తింపు కోసం ఉపయోగించుకోవచ్చు.దానిని బ్యాంకరు ఆమోదిస్తాడు.

## ప్రశ్నలు

I. సంక్షిప్త సమాధాన ప్రశ్నలు

1. గా ర్నిషి ఆర్డర్ అనగానేమి.

2. కస్టమర్ గురించి తెలుసుకో

3. ఉమ్మడి ఖాతాలు (జాయింట్ ఖాతాలు).

4. నిరక్షరాశ్యు డైన ఖాతాదారు పేరున ఖాతా తెరుచునపుడు బ్యాంకు రు తీసుకోవలసి జాగ్రత్తలు ఏవి?

5. వివిధ రకాల ఖాతాదారులు.

6. మైనరు బ్యాంక రు సంబంధాలు.

7. గా ర్ని షి ఆర్డర్ అనగానేమి.

8. కాలక్రమ హోల్డరు విధులు తెలుపుము.

II. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1. బ్యాంకరు మరియు ఖాతాదారు మధ్యగల సాధారణ సంబంధమును వ్రాయము.

2.బ్యాంకర్ మరియు ఖాతాదారు మధ్య గల ప్రత్యేక సంబంధం వ్రాయము.

3. బ్యాంకరుకు సంబంధించిన వివిధ ఖాతాదారుల గురించి వ్రాయుము.

4. మైనర్ పేరుతో ఖాతాను తెరిచినప్పుడు బ్యాంకర్ తీసుకోవలసిన జాగ్రత్తలు ఏవి?

5. బ్యాంకర్ ఏ పరిస్థితులలో చెక్కులను ఆనాదరించ వచ్చెను.

6. ఏ పరిస్థితులలో బ్యాంకరు తన ఖాతాదారు ఖాతాను మూసివేస్తాడు చర్చించుము.

7. బ్యాంకరు మరియు ఖాతాదారుడు వారి మధ్య ఉండే సాధారణ మరియు ప్రత్యేక సంబంధాన్ని గురించి వివరించుము .

# UNIT – V

## వసూలు బ్యాంకరు మరియు చెల్లింపు బ్యాంకరు

**5.1వసూలు బ్యాంకరు:**

పరిచయం: ఖాతాదారుల తరపున వచ్చిన చెక్కులు, బిల్లులు మరియు డ్రాఫ్ట్ లపై సొమ్ము వసూలు చేసి ఖాతాదారుని ఖాతాకు జమకట్టవలసినదిగా బ్యాంకును ఖాతాదారు కోరుతాడు. ఖాతాదారు తరఫున వసూలు నిమిత్తం పత్రాలను ఇచ్చిన బ్యాంకరును వసూలు బ్యాంకురు అంటారు.ఆ పత్రం పై సొమ్ము వసూలు కాగానే బ్యాంకరు ఖాతాకు జమచేస్తాడు. ఖాతాదారు తరఫున చెక్కులు, బిల్లులు వసూలు చేసేటప్పుడు బ్యాంకరు ఏజెంట్ గా వ్యవహరిస్తాడు. కొన్ని సందర్భాలలో సొమ్ము వసూలు కాకుండానే ఖాతాదారుని ఖాతాలో జమ చేయవచ్చు. అటువంటి సందర్భంలో బ్యాంకరు పత్రానికి హోల్డరు అవుతాడు.

**వసూలు బ్యాంకరు విధులు:**వసూలు బ్యాంకరు విధులను ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు.

1. **చెక్కులను ఎండార్స్ మెంట్ ను పరీక్షించడం:** కస్టమర్ యొక్క ఏజెంట్ గా వసూలు బ్యాంకరు సముచితమైన శ్రద్ధను, తెలివితేటలను చెక్కులను వసూలుచేసేటప్పుడు ప్రదర్శించాలి. ఇందుకుగాను వసూలుకయి వచ్చిన చెక్కులను పరీక్షించాలి. వసూలుకయి చెల్లింపు బ్యాంకరుకు పంపేటప్పుడు, సొమ్మును స్వీకరించేటప్పుడు కస్టమర్ ఖాతాకు ఆ మొత్తంను జమ చేసేటప్పుడు అవసరమైన శ్రద్ధాసక్తులు కలిగి ఉండాలి. వసులు బ్యాంకరు అశ్రద్ధ వలన ఖాతాదారుడు నష్టపోతే నష్టపోయిన మేరకు వసూలు బ్యాంకరు ఖాతాదారునకు బాధ్యత వహించాల్చి ఉంటుంది. కావున వసూలు బ్యాంకరు తాను సర్వసాధారణంగా పాటించాల్సిన నియమాలు వసూలు చేసేటప్పుడు అనుసరించాలి.

2. చెక్కులను వసూలు కయి పంపేటప్పుడు ఖాతాదారునికి ఆ చెక్కుపై ఉన్న యాజమాన్యపు హక్కును పరిశీలించాలి. అలాగే ఎండార్స్ మెంట్ అయిన చెక్కు వసులుకయి వస్తే, ఆ ఎండార్స్ మెంట్ క్రమపద్ధతిలో ఉందా? లేదా అనేది గమనించాలి.
3. **చెక్కులను** వసూలు **కయి సమర్పించడం:**చెల్లింపు బ్యాంకరు సరైన కాలంలో వసూలు కయి వచ్చిన చెక్కులను సమర్పించాలి. ఒక వేళ వసూలు బ్యాంకరు, చెల్లంపు బ్యాంకరులు ఒకే ప్రదేశంలో ఉన్నట్లయితే, చెక్కు వసూలు కయి వచ్చిన తేదీ తర్వాత రోజులోపుగానే వసూలు కయి బ్యాంకరుకు సమర్పించాలి. ఒకవేళ వేరువేరు ప్రదేశాలలో ఉన్నట్లయితే ఆ చెక్కులను వసూలు కయి వచ్చిన తర్వాత రోజుననే ఆ ప్రదేశానికి పంపే ఏర్పాట్లు పూర్తి చేసి పంపాలి. సముచిత కాలంలో చెక్కులు వసూలు కయి సమర్పించబడకుంటే, అవి అనాధారణ చెందే అవకాశాలు ఉన్నాయి తద్వారా ఖాతాదారుడు నష్టపోతాడు. కావున వసులు బ్యాంకరు ఆ నష్టానికి బాధ్యత స్వీకరించాల్సి ఉంటుంది. ఇందుకుగాను వసులు బ్యాంకరు చెక్కులను సరైన కాలంలో సమర్పించే విధిని సమర్ధవంతంగా నిర్వహించాలి.
4. **చెక్కు వసూలు సమాచారాన్ని ఖాతాదారునికి ఇవ్వడం:**వసూలు నిమిత్తం వచ్చిన చెక్కులను చెక్కు మొత్తం వసూలు కాగానే అతని ఖాతాకు జమచేసి, అవసరమైన సమాచారాన్ని ఖాతాదారునకు చేరవేయాలి. ఖాతాదారుడు ఈ విషయంలో నిర్దిష్టమైన సూచనలు ఏమైనా చేస్తే, వాటిని వసులు బ్యాంకరు తప్పక పాటించాలి.
5. **అనాదరణ నోటీసును ఇవ్వడం:** ఒకవేళ చెక్కు అనాధరించబడితే వసులుబ్యాంకరు అనాదరణ విషయాన్ని ఖాతాదారునకు వెంటనే సమాచారాన్ని

చేరవేయాల్సి ఉంటుంది. ఒక కవరింగ్ లెటర్ వ్రాస్తూ అనాదరణ చెందిన చెక్కు జతపరిచి ఖాతాదారునకు బ్యాంకరు పంపిస్తాడు. దీనివలన ఖాతాదారుడు ఆ మొత్తంను చెక్కు సంబంధిత వ్యక్తి నుండి వసూలు చేసుకుంటాడు. ఒకవేళ బ్యాంకరు అనాదరణ నోటీసును ఖాతాదారునకు ఇవ్వకుంటే తద్వారా ఖాతాదారునకు వాటిల్లే నష్టానికి వసులుబ్యాంకరు బాధ్యత వహించాల్సి ఉంటుంది.

6. **మార్పిడి వలన పరిణామాలు**: బ్యాంకరు, మూడవ పార్టీల మధ్య ఎలాంటి ఒప్పందపు సంబంధం లేకున్నను వసూలు బ్యాంకరు చెక్కు జారీచేసిన యజమాని యొక్క ఆసక్తికి భంగం కలుగకుండా వ్యవహరించాలి. ఒకవేళ ఖాతాదారుడు చెక్కుపై నిజమైన హక్కును కలిగి ఉండకపోతే, బ్యాంకరుకు కూడా ఏజెంటుగా సరైన హక్కులు సంక్రమించవు. కావున వసూలు కయి వచ్చిన చెక్కు ఖాతాదారునికి సంబంధించినది అవునా? కాదా? అని నిర్ధారించుకున్నాకే ఆ సొమ్ము వసూలుకయి చర్యలు చేపట్టాలి. ఒక వేళ చెక్కు మార్పిడి జరిగి ఒకరికి బదులుగా వేరొకరికి చెల్లింపు జరిగితే, చెక్కుజారీ చేసిన మూడవ వ్యక్తి వసూలుబ్యాంకరు పై చర్యలు తీసుకుంటాడు. నష్టపరిహారాన్ని క్లెయిమ్మేస్తాడు. కావున చెక్కులు వసూలుకయి ఖాతాదారు నుండి రాగానే, ఆ చెక్కు సరైన వ్యక్తి పేరిటనే వసులుకయి చెల్లింపు బ్యాంకరుకు పంపించవలసిన విధి వసూలుబ్యాంకరుకు ఉంటుంది.

**<u>వసూలు బ్యాంకరు బాధ్యతలు:</u>** వసూలు బ్యాంకరు ఖాతాదారు తరఫున చెక్కులు వసూలు చేసేటప్పుడు రెండు రకాలగా వ్యవహరిస్తాడు

1. విలువ నిమిత్తం పత్రం పొందిన వానిగా
2. వసూలు బ్యాంకరు ఏజెంట్ గా వ్యవహరించడం

**1.విలువ నిమిత్తం పత్రం పొందిన వానిగా**: ఈ క్రింది సందర్భాలలో బ్యాంకరు విలువ నిమిత్తం పత్రం పొందిన వారిగా పరిగణించబడతాడు.

a) చెక్కు వసూలు కాకముందేబ్యాంకరు వేరే బ్యాంకు పై రాసిన చెక్కు మొత్తాన్ని ముందుగానే ఖాతాదారునికి చెల్లించినపుడు .

b) చెక్కు ఆధారంగా మరి కొంత సొమ్మును అప్పుగా ఇచ్చినప్పుడు.

c) వసూలుకయి పంపిన చెక్కు మొత్తం, చెల్లింపు బ్యాంకరు నుండి వసూలు కాకముందే, ఆ మొత్తంను బ్యాంకు నుండి తీసుకోవడానికి అనుమతించినప్పుడు. వసులు బ్యాంకరు విలువ నిమిత్తం పత్రం పొందిన వానిగా పరిగణించబడతాడు.

d) d.ఖాతాదారుడు బాకీ పడిన మొత్తమును తగ్గించుకోవడానికి గాను, వసూలు కయి చెక్కు బ్యాంకుకువస్తే బ్యాంకరు విలువ నిమిత్తం పత్రం పొందిన వానిగా మారుతాడు.

e) బ్యాంకరు చెక్కు పై లీను అధికారాన్ని కలిగి ఉన్నప్పుడు విలువ నిమిత్తం పత్రం పొందిన వారిగా భావించబడాతాడు.

బ్యాంకరు విలువ నిమిత్తం పత్రం పొందిన వానిగా పరిగణించబడితే, బ్యాంకు చెక్కు మొత్తంను వసూలు చేసుకోవడానికి అన్ని అధికారాలు సంక్రమిస్తాయి. చెక్కు అనాదరణ చెందినప్పుడు డ్రాయి నుండి లేదా ఎండార్స్ ర్ నుండి ఆ పత్రంలోని మొత్తంను వసూలు చేసుకునే బాధ్యతను బ్యాంకు కలిగి ఉంటుంది.

**2.వసూలు బ్యాంకరు ఏజెంట్ గా వ్యవహరించడం**: చెల్లింపు బ్యాంకరు నుండి చెక్కు సొమ్ము వసూలయినపుడు మాత్రమే బ్యాంకరు ఖాతాదారునికి ఖాతాను క్రెడిట్ చేస్తే, వసులుబ్యాంకరు ఏజెంటుగా వ్యవహరించినట్లు అవుతుంది. అప్పుడు ఖాతాదారుడు తన ఖాతా నుండే సొమ్మును తీసుకోవాల్సి ఉంటుంది. ఏజెంట్

గా వ్యవహరించినందుకు ఖాతాదారు నుండి బ్యాంకరు కొంత కమీషన్ వసూలు చేయవచ్చు. ఏజెంట్ గా వ్యవహరించే వసూలుబ్యాంకరుకు ఖాతాదారుని కంటే చెక్కు మీద ఎక్కువ హక్కులు కలిగి ఉండడు.కావున బ్యాంకరు ఏజెంటుగా వ్యవహరిస్తే అతని బాధ్యత సొమ్ము వసూలు చేయగానే తీరిపోకుండా, ఆ సొమ్ము వసూలును తిరిగి ఖాతాదారుకు తెలిపేంత వరకు ఉంటుంది. ఓవర్ డ్రాఫ్టు సౌకర్యం ఉన్న కరెంట్ ఖాతాదారులు వసులుకై చెక్కులను బ్యాంకులో డిపాజిట్ చేస్తే, ఆ వసూలైన మొత్తాన్ని మొదట ఓవర్ డ్రాఫ్టు లో నుంచి మినహాయించడం జరుగుతుంది.

**చెక్కులపై సొమ్ము వసూలు చేయడంలో RBI నిబంధనలు:**చెక్కులపై సొమ్ము వసూలు చేసేటప్పుడు RBI సూచించిన నిబంధనలను బ్యాంకర్లు పాటించాలి అవి.

1. ఖాతాదారు డిపాజిట్ చేసిన వేరే పట్టణాల నుంచి వసూలు చేయాల్సి ఉంటే చెక్కు విలువ 2,500/- వరకు వెంటనే ఖాతాదారుని ఖాతాకు క్రెడిట్ చేయవచ్చు.
2. ఒకే రాష్ట్రంలోని చెక్కులు విషయంలో వసూలకు 10 రోజులు గడువు ఉంటుంది.
3. 3.వివిధ రాష్ట్రాల మధ్య అయితే చెక్కు వసూలులో బ్యాంకుకు 14 రోజులు గడువు ఉంటుంది.
4. గడువు తేదీ లోపు సొమ్ము వసూలు చేయకపోతే 5 శాతం వడ్డీని చెక్కు విలువపై ఖాతాదారునికి చెల్లించాలి.

**5.2వసూలు బ్యాంకరుకు గల చట్టబద్ధమైన రక్షణ:**

పరిచయం:ఇతర బ్యాంకుల మీద వ్రాసిన చెక్కులు తమకు వచ్చినప్పుడు ఖాతాదారులు వాటిని తమ బ్యాంకులో దాఖలు చేసి, ఆ చెక్కుల సొమ్ము వసూలు చేసి తమ ఖాతాలో జమ కట్టవలసిందిగా బ్యాంకును కోరుతాడు. అలాంటి సందర్భాలలో ఆ చెక్కులను వసూలు చేసే విధి బ్యాంకుకు ఉంది. ఖాతాదారు డిపాజిట్ చేసిన చెక్కులను వసూలు చేయడానికి స్వీకరించినపుడు బ్యాంకరు ఖాతాదారు ఏజెంటుగా వ్యవహరిస్తాడు. ఒక్కొక్కపుడు డిపాజిట్ చేసిన చెక్కు సొమ్ము వసూలు కాకుండానే ఖాతాదారునికి సొమ్ము చెల్లించిననూ, లేదా అతని ఖాతాలో జమ చేసిననూ బ్యాంకరు ఆ చెక్కు తాలూకు హోల్డర్ అవుతాడు. ఆ చెక్కు అనాదరణ పొందితే బ్యాంకరు దానికి సంబంధించిన పార్టీలందరనీ బాధ్యులుగా చేయవచ్చు. చెక్కు వసూలు కోసం స్వీకరించిన నాటి నుంచి ఆ సొమ్ము ఖాతాదారు ఖాతాలో జమ కట్టే నాటి వరకు బ్యాంకరు అలక్షం లేకుండా సదుద్దేశ్యంతో మెలగవలెను.

**వసూలు బ్యాంకరుకు చట్టం కల్పించిన రక్షణ:**బ్యాంకరు అందించే సేవలకు గల ప్రాధాన్యత దృష్ట్యా నెగోషియబుల్ ఇన్ స్ట్రుమెంట్ చట్టంలో సెక్షన్ 131 ప్రకారం ఖాతాదారు తరఫున క్రాస్ చేసిన చెక్కులను వసూలు చేసిన వసూలు బ్యాంకరుకు రక్షణ కలగజేసింది. క్రాసింగ్ లేని చెక్కులను నేరుగా రక్షణ ఉండదు . ఈ చట్టం సెక్షన్ 131 ప్రకారం "సాధారణ క్రాసింగ్ లేదా స్పెషల్ క్రాసింగ్ కాని చెక్కును సదుద్దేశంతోనూ, సంపూర్ణ విశ్వాసంతోనూ, అలక్ష్యం లేకుండా వసూలు చేసిన బ్యాంకురుకు, అలాంటి చెక్కుకు సంబంధించిన లోపం ఉంటే వసూలు చేసిన కారణంగా అసలు హక్కుదారిని పట్ల బాధ్యత ఉండదు.

నెగోషియబుల్ ఇన్ స్ట్రుమెంట్ చట్టంలో సెక్షన్ 131 ప్రకారం ఈ క్రింది పరిస్థితులలో వసూలు బ్యాంకరుకు రక్షణ ఉంటుంది.

1. **బ్యాంకరు సదుద్దేశంతోనూ, ఆలక్ష్యం లేకుండానూ వ్యవహరించినప్పుడు**: చెక్కులను వసూలు కోసం స్వీకరించడం జరిగిన నాటి నుంచి ఆ సొమ్ము ఖాతాదారు ఖాతాలో జమకట్టే నాటి వరకు బ్యాంకరు ఆలక్ష్యం లేకుండా, సదుద్దేశంతో మెలగవలె. ఖాతాదారు ఇచ్చిన ఆదేశాలను బ్యాంకు పాటించవలే. ఎండార్స్ మెంట్లు సక్రమంగా ఉన్నవో లేవో బ్యాంకురు పరిశీలించివలె. అప్పుడు వసూలు బ్యాంకరుకు శాసనాత్మకమైన రక్షణ ఉంటుంది.
2. **ఖాతాదారు ప్రతినిధిగా (ఏజెంటుగా) వ్యవహరించుట**: చెక్కు వసూలు చేయడంలో ఖాతాదారు ఏజెంటుగా లేదా ప్రతినిధిగా బ్యాంకరు వ్యవహరించవలె. అట్లాంటప్పుడే చట్టరీత్యారక్షణ లభిస్తుంది. కానీ బ్యాంకు కాలక్రమేణా హోల్డర్ అయ్యే పక్షంలో ఈ రక్షణ ఉండదు.
3. **క్రాస్ చేసిన చెక్కు విషయంలో బ్యాంకరుకు రక్షణ**: వసూలు నిమిత్తం బ్యాంకు స్వీకరించిన చెక్కుకుక్రాసింగ్ జరిగి ఉండవలె. క్రాసింగ్ లేని చెక్కుల విషయంలో బ్యాంకుకు సెక్షన్ 131 ప్రకారం రక్షణ ఉండదు. దీనికి కారణం క్రాసింగ్ లేని చెక్కులను నేరుగా బ్యాంకుకు దాఖలు చేసి సొమ్ము తీసుకోవచ్చు. ఈ సెక్షన్ కింద రక్షణ ఉండాలంటే వసూలు కోసం చెక్కు బ్యాంకు దగ్గరకు వచ్చే ముందుగా క్రాసింగ్ జరిగి ఉండవలె. బ్యాంకు క్రాసింగ్ చేస్తే సెక్షన్ 131 ప్రకారం రక్షణ లభించదు.
4. **ఫోర్జరీఅయిన చెక్కుల విషయంలో రక్షణ**:సెక్షన్ 85 ప్రకారం ఆర్డర్ చెక్కులో పేయీ సంతకం ఫోర్జరీ అయినప్పుడు బ్యాంకరకు రక్షణ ఉంటుంది. అయితే సెక్షన్ 16(2) ప్రకారం ఎండార్స్ ర్ సంతకం ఫోర్జరీ అయినప్పుడు కూడా బ్యాంకరుకు రక్షణ లభిస్తుంది. సెక్షన్ 85(A) ప్రకారం చట్టరీత్యా రక్షణ

ఖాతాదారులు వ్రాసే చెక్కుల విషయంలోనే కాకుండా బ్యాంకర్లు ఒకరి మీద ఇంకొకరు వ్రాసే డ్రాఫ్టుల కు కూడా వర్తిస్తుంది. బ్యాంకుకు ఈ సెక్షన్ల క్రింద రక్షణ లభించాలంటే బ్యాంకరు చేసిన చెల్లింపు సక్రమమైన చెల్లింపు అయి ఉండవలెను.

## 5.3 చెల్లింపు బ్యాంకరు (OR) ఖాతాదారు చెక్కును ఆదరించునపుడు చెల్లింపు బ్యాంకరు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

పరిచయం:ఖాతాదారుని ఖాతాలో తగినంత నగదు నిల్వ ఉండి, చెక్కును సవ్యంగానే రాసి, చెల్లింపుకు దాఖలు చేస్తే, చట్ట పూర్వకమైన ఆంక్షలేవి లేనప్పుడు బ్యాంకరుకు ఖాతాదారులు తనపై రాసిన చెక్కులను ఆదరించాల్సిన శాసనాత్మక బాధ్యత ఉంది. నెగోషియబుల్ ఇంస్ట్రుమెంట్ చట్టం, 1881 సెక్షన్ 31 కూడా ఆ విషయాన్నే ఉద్ఘాటిస్తుంది. అందువల్ల బ్యాంకరు చెక్కులను ఆదరించేటప్పుడు గాని, అనాధరించేటప్పుడు గాని ఎంతో జాగరూకతతో వ్యవహరించాల్సి ఉంటుంది. ఖాతాదారుని ఖాతాలో తగినంత నిల్వ లేనప్పుడు చెక్కును ఆదరిస్తే బ్యాంకరు నష్టపోతాడు.

**చెల్లింపు బ్యాంకరు బాధ్యతలు**:వ్యాపార లావాదేవీలలో తన హోదా మరియు తన ఖాతాదారు యొక్క హోదాకు భంగం వాటిల్లకుండా ఉండడానికి బ్యాంకరు చెక్కుల విషయంలో లో ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవలెను

1. **చెక్కు నమూనా విషయంలోతీసుకోవాల్సిన జాగ్రత్తలు:**చెక్కు సరయిన ఆకారంలో ఉండాలి.నెగోషియబుల్ ఇంస్ట్రుమెంట్ చట్టం చెక్కు ఎలా ఉండాలో స్పష్టంగా చెప్పలేదు. ప్రతి బ్యాంకు తన నియమావళిలో చెక్కు యొక్క ఆకారాన్ని స్పష్టంగా చూపిస్తుంది. ప్రతి బ్యాంకు చెక్కులను తమకు అనుగుణంగా ఉండేటట్లుగా రూపొందించుకొని, వాటిని తామే ముద్రించి ఖాతాదారులకు

అందజేస్తాయి. బ్యాంకరకు చెక్కుల విషయంలో లో ఎలాంటి నియమాలు లేనట్లయితే, అది ఏ రూపంలో ఖాతాదారుడు చెల్లింపుకు దాఖలు చేసిన తప్పనిసరిగా ఆదరించవలెను.

2. **తేదీల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు**: చెక్కులను ఖాతాదారుడు చెల్లింపుకై దాఖలు పరిచినపుడు తేదీ వేయడం మరిచిపోతే బ్యాంకరు సొమ్ము చెల్లించడానికి వీలులేదు. ఒకవేళ చెక్కుపై వేయబడిన తేదీలు భవిష్యత్ కాలానికి సంబంధించినట్లయితే వాటికి తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అదేవిధంగా కాలం చెల్లిన చెక్కు అయినట్లయితే వాటిని ఆదరించడానికి బ్యాంకరుకు అవకాశం లేదు .

3. **చెక్కులపై వ్రాయబడిన సొమ్ముకు సంబంధించిన జాగ్రత్తలు:** చెక్కులపై వ్రాయబడిన సొమ్మును అంకెలు మరియు అక్షరాలలో పోల్చినప్పుడు తేడాలు ఉన్నట్లయితే, బ్యాంకరు అక్షరాలలో వ్రాసిన మొత్తాన్ని ఆధారంగా చేసుకొని సొమ్ము చెల్లిస్తాడు. చాలా వరకు ఇలాంటి సందర్భాలలో బ్యాంకరు చెక్కును వెనక్కి తిప్పి పంపుతాడు. అయితే నగదును కేవలం అక్షరాలలోని వ్రాసి అంకెలలో వ్రాయకుండా వదిలేస్తే బ్యాంకరు ఆ మొత్తానికి సొమ్ము చెల్లిస్తాడు. అలాగే నగదును అంకెలలో మాత్రమే వ్రాసి అక్షరాలలో వ్రాయకుంటే చెక్కును వెనక్కి తిప్పి పంపాలి.

4. **ఖాతాదారుని ఖాతాలో నిల్వకు సంబంధించిన జాగ్రత్తలు**: ఖాతాదారునికి ఖాతాలో నిల్వ ఉంటేనే చెక్కు చెల్లించబడుతుంది. నిల్వ లేకుంటే అనాధరించబడుతుంది. చెక్కుపై సొమ్మును పూర్తిగా చెల్లించాలి కానీ వాయిదాలలో చెల్లించకూడదు, కావున పూర్తి నిల్వ ఉంటేనే ఆదరించబడుతుంది. ఖాతాదారుడు ఒకటి కన్నా ఎక్కువ చెక్కులు వ్రాసినప్పుడు బ్యాంకరు తగిన నిల్వ

ఉంటే చెల్లిస్తాడు లేదా ఆనాదరిస్తాడు. అలాగే, బ్యాంకరుపై ఖాతాదారుడు సమాన విలువ గల రెండు లేదా మూడు చెక్కులను వ్రాసినప్పుడు ఏ చెక్కు ముందు చెల్లింపుకు దాఖలైతే దానిపై చెల్లించి, మిగతావి ఆనాదరిస్తాడు.

5. **చెక్కులపై మార్పులు మరియు చేర్పులకై సంబంధించిన ముందు జాగ్రత్తలు**: చెక్కులపై కొట్టివేతలు, చేర్పులు, మార్పులు ఉంటే వాటిని బ్యాంకరు అనాధరించకుండా, వాటిపై సొమ్ము చెల్లిస్తే బ్యాంకరు బాధ్యత వహించాల్సి ఉంటుంది. అయితే చెక్కులపై అంకెల మార్పిడి గాని మరే విధమైన మార్పులు గాని గుర్తించడానికి వీలు లేకపోతే దానికి బ్యాంకరు బాధ్యుడు కాడు.
6. **ఖాతాదారు నమూనా సంతాకానికి సంబంధించిన జాగ్రత్తలు**: బ్యాంకరు చెక్కు పైనున్న ఖాతాదారు సంతకాన్ని మరియు తన వద్దనున్ననమూనా సంతకాన్ని పోల్చి చూడవలెను. ఫోర్జరీ చెక్కులపై సొమ్ము చెల్లించకుండా నిలిపివేయవలెను. ఉమ్మడి ఖాతాల విషయంలో ఉమ్మడి ఖాతాదారులు అందరి చెక్కులపై సంతకాల నమూనాలను సరిచూడవలెను. ఏ ఒక్క సంతకం తేడా వున్నను చెల్లింపులు నిలిపివేయవలసి ఉంటుంది.
7. **చెడిపోయిన చెక్కుకు సంబంధించిన జాగ్రత్తలు**: చలామణిలోకానీ, కాలవ్యవధిలో కాని, చిరిగిపోయిన లేదా నలిగిపోయిన చెక్కును చెడిపోయిన చెక్కు అంటారు. చెడిపోయిన చెక్కులపై బ్యాంకరు సొమ్మును చెల్లించరాదు. అట్లాంటి చెక్కును వాపసు చేసి, చెక్కును వ్రాసిన వ్యక్తి దానిని రద్దు చేసే ఉద్దేశం ఉందో లేదో తెలుసుకొనవలెను.
8. **బ్యాంకు పనివేళలకు సంబంధించిన జాగ్రత్తలు**:ఖాతాదారుడు జారీ చేసిన చెక్కులను బ్యాంకు వ్యాపార పనివేళలలో దాఖలు చేస్తేనే చెల్లింపు జరుపవలెను.

బ్యాంకు పని వేలకు ముందు గాని తర్వాత కాని చెక్కును దాఖలు చేస్తే చెక్కులపై సొమ్ము చెల్లించరాదు.

౯. **చెక్కుల ఎండార్స్ మెంట్ విషయం లో తీసుకోవలసిన జాగ్రత్తలు:** చెల్లింపుకు వచ్చిన చెక్కులపైన ఎండార్స్ మెంట్ ఉన్నట్లయితే ఆ ఎండార్స్ మెంట్ సక్రమంగా ఉన్నదా లేదా పరిశీలించి, సొమ్ము చెల్లించాలి. ఎండార్స్ మెంట్ బాల్ పాయింట్ పెన్నుతో గాని, సిరాతోగాని చేయవచ్చు. పెన్సిల్ ఉపయోగించరాదు.బ్యాంకరు చెల్లింపు సమయంలో పూర్తి విశ్వాసంతో, ఆలక్ష్యం లేకుండా చెక్కు తెచ్చిన వ్యక్తికి సొమ్ము తీసుకునే హక్కు ఉందనే నమ్మకంతో చేసిన చెల్లింపు సక్రమమైన చెల్లింపుగా పరిగణించవలె. అట్టి పరిస్థితులలో ఎండార్స్ మెంట్ లో సంతకం ఫోర్జరీ అయినా బ్యాంకరుకు రక్షణ ఉంటుంది

**10.చెక్కులో ముఖ్యమైన మార్పుల విషయంలో జాగ్రత్తలు:**చెక్కు తారీఖు మార్చటం, స్థలాన్ని మార్చటం, చెల్లించవలసిన సొమ్మును మార్చటం లాంటివి ముఖ్యమైన మార్పులు, చేక్కుపై ముఖ్యమైన మార్పులు జరిగినప్పుడు బ్యాంకరు తగిన విచారణ చేయాలి.

**11.చెక్కుల క్రాసింగ్ విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు** : క్రాసింగ్ చేయబడిన చెక్కులపై సొమ్ము బ్యాంకులో కౌంటరు వద్ద చెల్లింపు చేయకుండా, ఖాతాదారుని ఖాతానుండి చెక్కు ఎవరి పేరుమీద్దైతే జారీ చేయబడిందో అతని ఖాతాకు నేరుగా బదిలీ చేయబడుతుంది.

పై విషయాలలో చెల్లింపు బ్యాంకరు తగు జాగ్రత్తలు తీసుకోనవలెను. చెక్కులు పైన పేర్కొనబడిన అన్ని లక్షణాలన్నీ ఉన్నట్లయితే బ్యాంకు తప్పనిసరిగా ఖాతాదారుని సొమ్మును చెల్లింపు బ్యాంకరు చెల్లించవలసి ఉంటుంది. ఒకవేల

అకారణంగా బ్యాంకరు చెక్కును నిరాదరిస్తే, దాని ద్వారా ఖాతాదారుకు ఏర్పడిన పూర్తి నష్టాన్ని బ్యాంకరే భరించవలసి ఉంటుంది.

## 5.4 అన్యాక్రాంత యోగ్యత పత్రాల చట్టం (Negotiable Instruments Act) ప్రకారం చెల్లింపు బ్యాంకరు కు గల చట్ట రక్షణ (or) చెక్కు క్రాసింగ్ రకములు:

పరిచయం:చెక్కుపై సొమ్ము చెల్లించవలసిన బ్యాంకరు ఆ చెక్కు చట్టపరంగా సక్రమమైనదని భావించినప్పుడు మాత్రమే సొమ్ము చెల్లించవలె. చెక్కు సక్రమంగా వ్రాయబడినప్పటికి సొమ్ము చెల్లించవలసిన వ్యక్తికి గాక వేరొక వ్యక్తికి చెల్లింపు జరిగినా లేదా ఆ చెక్కు లో ముఖ్యమైన మార్పులు జరిగినా, ఫోర్జరీకి గురి అయినా చెక్కుపై సొమ్ము చెల్లించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోన్నప్పటికీ ఖాతాదారు అకౌంటులో డెబిట్ వ్రాయలేడు.

చెల్లింపు బ్యాంకరుకు ఈ క్రింది రకాల రక్షణ లభిస్తుంది

**1.ఓపెన్ చెక్కుల విషయంలో రక్షణ (Protection in case of open cheque)**: క్రాస్ చేయబడని చెక్కును ఓపెన్ చెక్కుగా పరిగణించవలె. సెక్షన్ 85 ప్రకారం చెల్లింపు బ్యాంకరుకు ఓపెన్ చెక్కు చెల్లింపుల విషయంలో ఈ క్రింద పేర్కొన్న రక్షణ లభిస్తుంది.

A. **ఆర్డర్ చెక్కు:** ఏ చెక్కు పైన అయితే ఆర్డరు పొందినవారికి చెల్లింపు చేయమని కోరబడుతుందో మరియు అది పేయీ చేతగాని లేదా వారి తరపున గాని ఎండార్స్ చేయబడినట్లయితే సక్రమంగా చెల్లింపు చేసినట్లయితే బ్యాంకరుకు రక్షణ ఉంది. బేరర్ చెక్కుఅయినా, బ్లాంక్ ఎండార్స్ మెంటు చేయబడిన చెక్కు అయినా, చెల్లింపు సక్రమంగా జరిగినట్లయితే బ్యాంకరుకు రక్షణ ఉంటుంది.

B. **బేరర్ చెక్కు**: section 82 (C) ప్రకారం బేరర్ చెక్కులపైన లేదా చిట్టచివరి ఎండార్స్ మెంట్ బ్లాంక్(Blank) అయిన చెక్కు పైన బ్యాంకరు

సక్రమంగా(In-due-course) చెల్లింపు చేసినట్లయితే అతడికి రక్షణ ఉంటుంది.

౽. **క్రాస్ చెక్కుల విషయంలో రక్షణ (Protection in case of crossed cheque):**

A. **క్రాస్ చెక్కులు**: section 128 క్రాస్ చెక్కుల విషయంలో రక్షణ ఈ క్రింది విధంగా కల్పిస్తుంది.బ్యాంకరు క్రాస్ చెక్కుపై పేయీకి సక్రమంగా చెల్లింపు జరిపినప్పుడు, బ్యాంకరు, చెక్కు వ్రాసిన డ్రాయరు చెక్కు యజమానికి సొమ్ము చెల్లించినప్పుడు ఉండే స్థితిని పొందుతాడు. ఈ సెక్షన్ క్రింద రక్షణ పొందడానికి ముఖ్య నిబంధన చెల్లింపు సక్రమమైనదై ఉండాలి.

ఈ క్రింది సందర్భాలలో చెల్లింపు బ్యాంకరుకు చట్ట రక్షణ ఉండదు.

1. చెక్కు పోస్టు డేటెడ్ చెక్కు అయితే, చెల్లింపు సక్రమమైనది కాదు
2. ఏ వ్యక్తి చేతులోనైతే ఆ చెక్కు ఉందో అతడు సక్రమమైన హక్కుదారు కాదని నమ్మడానికి తగిన ఆధారాలు ఉంటే, అతనికి చెక్కుపై సొమ్ము చెల్లిస్తే బ్యాంకరుకు రక్షణ ఉండదు.

B. **డ్రాయర్ సంతకం ఫోర్జరీకి గురిఅయిన క్రాస్ చెక్కు**: డ్రాయర్ సంతకం ఫోర్జరీ అయినప్పుడు క్రాస్ చెక్కును బ్యాంకు అంగీకరించరాదు. చెల్లింపు చేసినప్పటికీ ఖాతాదారు అకౌంటులో డెబిట్ చేయరాదు. ఎందువల్లనంటే ఆ చెక్కు సక్రమమైనది కాకపోవటమే. అదీగాక చెక్కు పైన ఉన్న ఖాతాదారు సంతకాన్ని తన వద్ద నున్న నమూనా సంతకంతో పోల్చి చూసుకోవాలసిన బాధ్యత బ్యాంకరు పై ఉన్నది.

C. **ఫోర్జరీ చేసిన లేదా అనుమతిలేని ఎండార్స్ మెంట్**: ఎండార్స్ అయినా చెక్కుల విషయంలో ఎండార్స ర్సు అందరి సంతకాలు సరిచూసుకునే అవకాశం బ్యాంకుకు ఉండదు. ఎండార్స్ చేసిన వ్యక్తులందరూ బ్యాంకు ఖాతాదారులు

అవ్వకపోవచ్చు అందువల్ల ఫోర్జరీచేసిన ఎండార్స్ మెంట్స్ ను గుర్తించడం కష్టం కాబట్టి బ్యాంకరుకు రక్షణ ఉంది.

D. **ముఖ్యమైన మార్పులకు గురి అయిన చెక్కులు:** ముఖ్యమైన మార్పులకు గురి అయిన చెక్కుల విషయంలో ఈ కింది సందర్భాలలో చెల్లింపు బ్యాంకరుకు రక్షణ ఉంటుంది.

1. మార్పులు తెలుసుకొనటానికి వీలులేనప్పుడు.
2. సక్రమంగా ఆ చెక్కు పై చెల్లింపు జరిపినప్పుడు.

చెక్కు ముఖ్యమైన మార్పులకు గురి అయిందా లేదా అన్న విషయం కోర్టు పరిధిలో ఉంటుంది.

బేరర్ చెక్కుల విషయంలో సొమ్మును కాలక్రమేణా హోల్డర్ కాని, పత్రము యొక్క హోల్డరు కు కాని చెల్లింపు వల్ల బ్యాంకరు బాధ్యత తీరుతుంది. ఖాతాదారు చెక్కు వ్రాసినప్పుడు ఏ వ్యక్తికి చెల్లించమని ఆర్డరు వేస్తాడో ఆ వ్యక్తి చెక్కును కౌంటర్ లో దాఖలు చేసినప్పుడు బ్యాంకురు సొమ్ము చెల్లించవలసి ఉంటుంది. ఆ చెక్కును దాఖలు చేసిన వ్యక్తి యజమాని అవునా కదా అనే విషయం బ్యాంకరుకు అవసరం లేదు. బేరర్ చెక్కును  తదుపరి ఆర్డరు కు చెల్లించమని ఎండార్స్ మెంట్ జరిగినా దానిని లెక్కలోకి తీసుకోకుండా చెక్కుపై బ్యాంకరు సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది.ఆర్డరుకు చెల్లించమని ఎండార్స్ మెంట్ ఉన్నప్పటికీ అది బేరరు చెక్కు గానే పరిగణించబడుతుంది. ఇట్లా ఒకసారి "బేరరు చెక్కు అయితే అది ఎల్లప్పుడూ బేరర్ చెక్కే"

## 5.5 వివిధ రకాల ఎండార్స్ మెంట్ లు:

**పరిచయం:** నెగోషియబుల్ పత్రాలను ఒకరి నుంచి మరొకరికి స్వేచ్ఛగా బదలాయింపు చేసుకోవచ్చు. ఈ బదలాయింపు చెక్కుల విషయంలో ఎక్కువగా జరుగుతూ ఉంటుంది. బదలాయింపు ఎండార్స్ మెంట్ లేదా పీటి లేఖనము ద్వారా చేయవచ్చు. బదలాయింపు నిమిత్తం నెగోషియబుల్ పత్రం వెనుక లేదాముందు, పత్రం దారుడు సంతకం చేయడాన్ని 'ఎండార్స్ మెంట్' అంటారు. ఎండార్స్ మెంట్ చేసే వ్యక్తిని ఎండార్సర్అంటారు. ఎవరికైతే ఎండార్స్ మెంట్ చేయడం జరుగుతుందో ఆ వ్యక్తిని 'ఎండార్సీ' అంటారు. ఈ ఎండార్స్ మెంట్ జరిగిన తరువాత నెగోషియబుల్ పత్రం మీద ఎండార్సర్ కు గల హక్కులన్నీ ఎండార్సీకి బదిలీ అవుతాయి.

**ఎండార్స్ మెంట్ —నిర్వచనం:**నెగోషియబుల్ ఇంస్ట్రుమెంట్ చట్టం1881 సెక్షన్ 15 ప్రకారం నెగోషియబుల్ పత్రం వ్రాసిన వ్యక్తిగాని, అట్లాంటి పత్రం ఉన్న వ్యక్తిగాని, డ్రాయర్ హోదాలో కాకుండా, ఇతరులకు బదిలీ చేసే నిమిత్తం, ఆ పత్రం మీదగాని, వెనక గాని దాన్ని అంటించి వేరే కాగితం మీద గాని సంతకం చేస్తే, దానిని అతడు ఎండార్స్ చేసినాడు అని అంటారు.

సాధారణంగా నెగోషియబుల్ పత్రాలు బేరర్ పత్రాలో లేదా ఆర్డర్ పత్రాలో అయి ఉంటాయి. బేరర్ పత్రాన్ని ఎండార్స్ చేయడానికి, దానికి వెనక సంతకం చేసి ఇస్తే సరిపోతుంది. ఆర్డర్ పత్రాన్ని బదలాయింపు చేయవలెనంటే, ఆ పత్రం వెనుక ఎవరికి బదలాయింపు చేస్తున్నామో ఆ వ్యక్తి పేరు సూచించి, సంతకం చేసి పత్రాన్ని అందజేయవలసి ఉంటుంది.

**ఎండార్స్ మెంట్ పద్ధతులు లేక రకాలు**: క్రింద పేర్కొన్న పద్ధతులలో ఎండార్స్ మెంట్ చేయవచ్చు

1. **సాధారణ ఎండార్స్ మెంట్:** దీనినే 'ఖాళీ ఎండార్స్ మెంట్' అని కూడా అంటారు. పరపతి సాధనాన్ని పొందిన లేదా వ్రాసిన వ్యక్తి దానిని బదిలీ చేసే ఉద్దేశంతో ఆ పత్రం వెనుక కేవలం సంతకం చేసి మరొకరికి ఇస్తే, దానిని సాధారణ ఎండార్స్ మెంట్ అంటారు. ఆ పత్రంపైన ఎండర్స ర్ సంతకం పైభాగాన పత్రం పుచ్చుకున్న వ్యక్తి తన పేరును గానీ, ఇంకో పేరును గాని వ్రాస్తే, ఆ పేరు గలవారు ఆ పత్రానికి హక్కుదారు అవుతారు. అది బేరరు చెక్కు అయితే, ఏపేరు లేకుండా చెక్కును చెల్లింపుకు సమర్పిస్తే ,ఆ వ్యక్తికే సొమ్ము చెల్లించడం జరుగుతుంది. అది ఆర్డర్ చెక్కు అయితే, సొమ్ము వసూలు చేసుకునేందుకు అనుమతి పొందిన వ్యక్తి పేరును వ్రాయువలె. కాళీ ఎండార్స్ మెంట్ కు సెక్షన్ 49 ప్రకారం పూర్తి ఎండార్స్ మెంట్ గా పత్రం హోల్డర్ మార్చవచ్చు.
2. **ప్రత్యేక ఎండార్స్ మెంట్**: దీనిని 'పూర్తి ఎండార్స్ మెంట్' అని కూడా అంటారు. చెక్కు మీద హక్కులను ఎవరికి బదిలీ చేస్తారో వారి పేరును పేర్కొని, దాని క్రింద ఎండార్స్ ర్ సంతకం చేస్తే, దానిని ప్రత్యేక ఎండార్స్ మెంట్ అంటారు. దీనిని మరొకరికి బదిలీ చేయవలెనంటేఎండా ర్సి సంతకం చేయవలసి ఉంటుంది.

ఉదాహరణలు 1. రాముకు చెల్లించు

సంతకం: కృష్ణ

2. రాముకు గాని అతని అనుమతి పొందిన వారికి గాని చెల్లించు.

సంతకం: కృష్ణ

3. **పరిమిత ఎండార్స్ మెంట్**: పత్రం పొందిన వ్యక్తి, నిర్ణీత వ్యక్తికి మాత్రమే పైకం చెల్లించవలసినదిగా రుణగ్రస్తున్ని ఆదేశిస్తూ పత్రం వెనుక సంతకం చేసి బదలాయింపు చేసిన ఎడల దానిని 'పరిమిత ఎండార్స్ మెంట్' అంటారు. పరిమిత ఎండార్స్ మెంట్ పత్రం తాలూకు బదలాయింపు అవకాశాన్ని పరిమితం చేస్తుంది. అంటే ఎండర్సి ఆ పత్రాన్ని మరెవ్వరికి తిరిగి ఎండార్స్ చేయడానికి వీలులేదు.

ఉదాహరణకు: రాము కు మాత్రమే చెల్లించడం

సంతకం: కృష్ణ

**4.ఐచ్చిక ఎండార్స్ మెంట్**: చట్ట ప్రకారం బిల్లు అనాదరణ పొందిన దానిపై బాధ్యులైన వారి అందరికీ అనాదరణ పొందినట్లు అనాధరణ నోటీసు ఇవ్వవలసి ఉంటుంది. ఈ నోటీసు ఇవ్వనిదే ఎవరినీ బాధ్యులు చేయరాదు. కాని ఈ విధమైన నోటీసు ఇవ్వకుండా బాధ్యతగల వారందరినీ బాధ్యులను చేయడానికి అవకాశం కల్పించే ఎండార్స్ మెంట్ ను 'ఐచ్చిక ఎండార్స్ మెంట్' అంటారు.

ఉదాహరణకు: రాముకు గాని, అతని అనుమతి పొందిన వారికి గాని చెల్లించండి. బిల్లు అనాదరణ పొందే నోటీసు వదులుకోవడమైనది.

సంతకం: కృష్ణ

**5.పూచీ లేని ఎండార్స్ మెంట్**: ఇది ఒక రకమైన షరతు పూర్వక ఎండార్స్ మెంట్.ఎండార్స ర్ తాను ఎండార్స్ మెంట్ చేసిన పత్రం పట్ల తనకు పూచి లేకుండా చేసుకునే ఎండార్స్ మెంట్ ను 'పూచీ లేనిఎండార్స్ మెంట్' అంటారు. సాధారణంగా ఇట్లాంటి ఎండార్స్ మెంట్ ను యజమాని తరఫున ఏజెంట్లు చేస్తారు. దీనినే 'బాధ్యతను తప్పించుకుంటూ చేసిన ఎండార్స్ మెంట్' అంటారు .

ఉదాహరణకు రాముకు గాని అతని అనుమతి పొందిన వారికి గాని చెల్లించండి. పూచి లేదు.

సంతకం: కృష్ణ

6. **షరతులతో కూడిన ఎండార్స్ మెంట్**: దీనినే 'క్వాలిఫైడ్ ఎండార్స్ మెంట్' అని కూడా అంటారు. ఎండార్స్ మెంట్ కొన్ని షరతులతో కూడినదైనా లేదా ఒకానొక సంఘటన జరిగినప్పుడు మాత్రమే సొమ్ము చెల్లించవలెననే నిబంధనతో కూడినదైనా షరతులతో కూడిన ఎండార్స్ మెంట్ అవుతుంది.

ఉదాహరణకు రాము కాలేజీలో ప్రవేశిస్తే అతనికి చెల్లించండి అని గానీ, ఎండార్స్ మెంట్ లో ఉంటే, అది షరతులతో కూడిన ఎండార్స్ మెంట్ అవుతుంది. ఈ షరతుకు లోబడి చెల్లింపు జరపవలసి ఉంటుంది.

## 5.6 బ్యాంకరు ఏ పరిస్థితులలో చెక్కులను అనాధరించవచ్చును. (OR) చెక్కు చెల్లింపును నిరాకరించడం:

ఈ క్రింది సందర్భాలలో ఖాతాదారుని చెక్కులను చెల్లించడానికి బ్యాంకరు తిరస్కరించాల్సి ఉంటుంది.

1. **ఖాతాదారు చెక్కు ఉపసంహరణ**: చెక్కు మీద చెల్లింపును ఆపుతూ ఖాతాదారు నుండి ఆదేశం వస్తే, అలాంటి చెక్కును బ్యాంకరు అనాదరణ చేయాల్సి ఉంటుంది చెక్కు బ్యాంకరుకు ఖాతాదారుని బేషరతు ఉత్తర్వు దానికి ఖాతాదారు చెల్లింపు ముందు ఎప్పుడైనా సరే ఉపసంహరించుకోవచ్చు.
2. **ఖాతాదారుని మరణం:** ఖాతాదారు చనిపోయిన విషయం బ్యాంకరుకు తెలిస్తే ,ఆ తర్వాత చెల్లింపుకు దాఖలైె ఖాతాదారుని చెక్కులు అన్ని బ్యాంకరు అనాదరణ చేయాల్సి ఉంటుంది. ఖాతాదారుని మరణం తోనే అతని ఖాతా వ్యవహారాలు

స్తంభింపచేయడం జరుగుతుంది. అయితే ఖాతాదారుకు ఏ బ్రాంచీలో ఖాతా ఉందో, ఆ బ్రాంచికి మాత్రమే అతని మరణ వార్త నోటీసును పంపాల్సి ఉంటుంది.

3. **ఖాతాదారు దివాలా**: ఖాతాదారు గాని, అతనికి ప్రతికూలంగా మరొకరు గాని దివాలా అర్జీ దాఖలు పరిచినట్లు బ్యాంకరు దృష్టికి సమాచారం వస్తే, ఖాతాదారుని ఖాతా నుండి చెల్లింపులను ఆపివేసి, తన ఆసక్తిని కాపాడుకోవాల్సి ఉంటుంది.
4. **ఖాతాదారు మతిస్థిమితం కోల్పోవడం**: ఖాతాదారు మతిస్థిమితం కోల్పోయి పిచ్చివాడుగా అతని పిచ్చి విషయమై బ్యాంకరుకు నోటీసు అందితే, అలాంటి ఖాతాదారు జారీ చేసిన చెక్కులను చెల్లించకుండా ఆపాల్సి ఉంటుంది. అయితే ఖాతాదారు హేతుబద్ధంగా వ్యవహరిస్తూ తన ఆసక్తిని సవ్యంగా అర్థం చేసుకున్నంతకాలం, అతని చెక్కులను అనాదరణ చేయకూడదు.
5. **గార్నిషి ఆర్డరు**: ఒక ఖాతాదారుని బ్యాంకు నిల్వను "జప్తు" చేస్తూ కోర్టువారు గార్నిషి ఆర్డరు జారీ చేస్తే, ఆ ఖాతాదారు జారీ చేసిన చెక్కులను బ్యాంకరు చెల్లించకూడదు. అయితే ఖాతాదారుని క్రెడిట్ నెలలో కొంత భాగానికి మాత్రమే ఆ జప్తు పరిమితమైన యడల, మిగతా నిల్వ ను వాడుకోవడానికి ఖాతాదారు జారీ చేసిన చెక్కులను మాత్రం బ్యాంకరు ఆదరించాల్సి ఉంటుంది.
6. **అసైన్ మెంట్ నోటీసు**: ఆస్తి బదిలీ చట్టం 1882 సెక్షన్ 13 క్రింద ఖాతాదారుని ఖాతాలోని క్రెడిట్ నిల్వను అతడు మరో వ్యక్తికి బదిలీ చేయవచ్చు.ఖాతాలోని నిధులపై ఖాతాదారు హక్కు గతించి పోతుంది కాబట్టి అలాంటి బదిలి నోటీసును అందుకోగానే బ్యాంకరు అట్టి ఖాతాదారు జారీచేసిన చెక్కులను ఆదరించకూడదు.

7. **నమ్మక ద్రోహం:** ట్రస్టు ఖాతాను నిర్వహించే వ్యక్తి ట్రస్టు సొమ్మును దుర్వినియోగం చేస్తున్నట్లు బ్యాంకరుకు అనుమానం కలిగితే, ట్రస్టు ఖాతాపై రాసిన చెక్కులను బ్యాంకరు నిరభ్యంతరంగా అనాదరించవచ్చు.
8. **పార్టీ హక్కు అపసవ్యంగా ఉండటం:** చెల్లింపుకు చెక్కును దాఖలు చేసిన పార్టీ హక్కు సందేహాస్పదంగా ఉన్నట్లు బ్యాంకరు దృష్టికి వస్తే, అట్టి చెక్కును బ్యాంకరు చెల్లించకుండా తిరస్కరించవచ్చు.

**ఇతర సందర్భాలు:** క్రింది సందర్భాలలో కూడా బ్యాంకరు ఖాతాదారు జారీ చేసిన చెక్కులను అనాదరిస్తాడు.

a. ముందు తేదీ వేసిన చెక్కు లేదా కాలదోషం పట్టిన చెక్కును చెల్లింపుకు దాఖలు చేసినప్పుడు .
b. అదే బ్యాంకుకు చెందిన మరో బ్రాంచి పై రాసిన చెక్కును ఈ బ్రాంచిలో చెల్లింపుకు దాఖలు చేసినప్పుడు.
c. చెక్కు లపై ప్రధాన మార్పు చేసి, దానిని ధృవీకరిస్తూ ఖాతాదారు సంతకం చేసినప్పుడు.
d. ఖాతాదారుని సంతకం ఫోర్జరీ చేయబడినప్పుడు లేదా నమూనా సంతకం ప్రస్తుత సంతకంతో సరిపోనప్పుడు.
e. చెక్కు చెల్లింపుకు సరిపడేంత నగదు నిల్వ ఖాతాలో లేనప్పుడు, అలాంటి చెక్కు చెల్లింపుకై వినియోగించుకోవడానికి వీలు లేనప్పుడు.
f. బ్యాంకులు పని చేసే సమయం దాటిన తర్వాత చెక్కు దాఖలైన ప్పుడు.

## 5.7 కాలక్రమ గ్రహీతకు ఉండే హక్కులు:

అరువు పై జరిపిన వ్యవహారాల పట్ల కొనుగోలుదారుడికి రక్షణ కల్పించే ఒక సూత్రం Holder in due cours .ఈ సిద్ధాంతం ప్రకారం ఒక రుణాన్ని వసూలు చేసుకునే అధికారం గల కొనుగోలుదారులకు రక్షణ కల్పిస్తుంది. నెగోషియబుల్ ఇంస్ట్రుమెంట్ చట్టం సెక్షన్ 9 ఈ విధంగా పేర్కొంది “ఏ వ్యక్తి నుండి తాను పత్రాల ద్వారా హక్కులు సంపాదిస్తాడో అటువంటి వ్యక్తి  హక్కులు లోపభూయిష్టమైన వని భావించడానికి సహేతుకమైన కారణాలు లేని సందర్భంలో ప్రతిఫలం చెల్లించి, బేరరు పత్రం అయితే దానిపై సొమ్ము చెల్లించవలసిన తేదీకి ముందు గానే పత్రంలోని హక్కును పొందినా, అటువంటి వ్యక్తి  కాలక్రమేణా హోల్డర్ అవుతాడు”

**కాలక్రమేణా హోల్డర్ అవటానికి షరతులు**:

1. పత్రంలో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించవలసిన గడువు తేదీలోగా పత్రాన్ని పొంది ఉండాలి.
2. పత్రాన్ని ప్రతిఫలాన్ని ఇచ్చి ఉండాలి.
3. పత్రాన్ని జాగ్రత్తగా పరిశీలించి ,ఆపత్రం హక్కులలో దోషాలు ఏవీ లేవని నమ్మకం కలిగినప్పుడు ఆ పత్రాన్ని తీసుకోవాలి

**కాలక్రమేణా హోల్డర్ ప్రత్యేక హక్కులు:**

1. అంతకుముందున్న హోల్డర్ల హక్కు లోని లోపాలు లేకుండా హక్కు
2. అంతకు ముందున్న పార్టీ లందరు సొమ్ము చెల్లింపులకు బాధ్యులు
3. కృత్రిమ పేరుతో బిల్లు రాసినప్పుడు కూడా స్వీకర్త ఆ బిల్లు కృత్రిమ పేరుతో వ్రాయబడిందని చెప్పి బాధ్యత నుండి తప్పించుకోలేడు.
4. షరతులపై స్వాధీనం చేసినట్లుగా అంతకు ముందు ఉన్నవారు బాధ్యత నుండి తప్పించు కోలేరు.

5. పత్రం మొదటి వ్రాసినప్పుడు కృత్రిమ పేరుతో వ్రాయబడినదని స్వీకర్త వాదించి తన బాధ్యత నుండి విముక్తి పొందలేడు.

## 5.8 చెక్కునుఅనాదరించుట:

సాధారణంగా ఒక బ్యాంకు, ఖాతాదారునికి ఖాతాలోని మొత్తం సొమ్ము, ఖాతాదారు ఖాతాపై జారీ చేసిన చెక్కులోని సొమ్ము మొత్తానికి తగినంతగా లేకపోతే ఆ స్థితిని చెక్కు అనాదరణ పొందినట్లుగా చెప్పవచ్చు. అయితే బ్యాంకరు ఖాతాదారు జారీ చేసిన చెక్కులను క్రింది పరిస్థితులలో అనాదరణ చేయవచ్చు.

1. చెక్కు లోని సొమ్ముకు తగిన మొత్తం ఖాతాదారుని ఖాతా లో లేకపోవడం.
2. ఖాతాదారుని ఖాతాలోని సొమ్ముకు తగిన విధంగా బ్యాంకరుకు ఖాతాదారు ఆదేశాలు ఇవ్వక పోవడం.
3. చెక్కు లోని పేరు, చెక్కును బ్యాంకుకు అందచేసే వ్యక్తి పేరులో లోపాలు ఉండడం.
4. ఖాతాదారు మరణించినట్లుగా బ్యాంకర్ దృష్టికి వచ్చినప్పుడు.

## 5.9 పేమెంట్ గేట్వే(Payment gateways) అను భావన :

పేమెంట్ గేట్వే (Payment gateways)అను భావన ఈ కామర్స్ కు(E-commerce)సంబంధించిన ఒక అప్లికేషను. ఈ భావన ద్వారా E-businessఆన్లైన్ రిటైలర్(online retailers)కార్యకలాపాలు సమర్థవంతంగా చేపట్టవచ్చును. ఈ భావన ద్వారా ఈ బిజినెస్ కు సంబంధించిన వ్యాపార కార్యకలాపాలను మరియు సమాచార విభాగం నుంచి వేరొక విభాగానికి ఎలక్ట్రానిక్ పద్ధతిలో బదిలీ చేయడానికి ఉపయోగపడుతుంది. అనగా వ్యాపార కార్యకలాపాల లోని అమ్మకాలు, కొనుగోలు

జరిగినప్పుడు దానికి సంబంధించిన చెల్లింపులు ఈ పేమెంట్ గేట్వే అనే మార్గంలో website, మొబైల్ ఫోన్, IVRS(Interactive voice responsive) పద్ధతి మొదలగు వాటిని ఉపయోగించి చేయడం జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు ౯౦౦ Payment provider ఉన్నాయి. అయితే వాటిలో సుమారు 300 Payment provider లు యూరప్, ఉత్తర అమెరికాలో పనిచేస్తున్నాయి. ఒక ఖాతాదారు పేమెంట్ గేట్వే ద్వారా అనుసంధానించబడిన వ్యాపారస్తుని దగ్గర ఏదైనా ఒక వస్తువు లేదా సేవను ఆర్డర్ చేసినప్పుడు ఈ కార్యక్రమాల ప్రక్రియ ఈ క్రింది విధంగా జరుగుతుంది.

1. ఒక ఖాతాదారు Submit అనే బటన్ Press చేయడం ద్వారా తనకు కావలసిన ఆర్డర్ ను ఇస్తాడు.
2. ఈ సమాచారం వెబ్ సైట్ ద్వారా ఖాతాదారువెబ్ బ్రౌజర్ ద్వారా వ్యాపారస్తుని వెబ్ సర్వర్ కు అందించబడుతుంది.
3. వ్యాపారస్తులు ఈ సమాచారాన్ని Secure socket layer ద్వారా payment server ద్వార పేమెంట్ గేట్వే కి పంపబడుతుంది.
4. ఈ సమాచారాన్ని పేమెంట్ గేట్వే, payment processor ద్వారా వ్యాపార స్తుడికి సంబంధించిన బ్యాంకు పంపడం జరుగుతుంది.
5. అదే విధంగా ఈ Transaction సమాచారాన్ని payment processor కు పంపడం జరుగుతుంది.
6. క్రెడిట్ కార్డ్ జారీ చేసే బ్యాంకుకు సంబంధిత కార్యకలాపాలు (అమ్మకాలు, కొనుగోలుకు సంబంధించిన నగదు బదిలీ)కుసంబంధించిన సమాచారం అందించడం జరుగుతుంది. అదే విధంగా ఏదైనా కారణాల వలన బ్యాంకు ఖాతాలో ట్రాన్సాక్షన్ కు తగిన మొత్తం ఖాతాదారుని ఖాతాలో లేకపోతే ఆ విషయాన్ని కూడా Provider కు తెలియజేస్తుంది.

7. అలాగే Processor, authorisation response ను పేమెంట్ గేట్వే కి తెలియజేస్తుంది.
8. ఈ విధంగా వచ్చిన Response ను Websit ను పేమెంట్ గేట్వే వెబ్ సైట్ ద్వారా తిరిగి సమాచారాన్ని Merchantకు మరియుCustomer కు (కస్టమర్) పంపించడం జరుగుతుంది.
9. ఈ Process మొత్తం సుమారు 2 నుండి 3 సెకండ్లలో జరుగుతుంది.
10. ఈ కార్యక్రమం అనంతరం వ్యాపారస్తుడు వెబ్ ఆధారంగా తనకు వచ్చిన ఆర్డర్ ను ఖాతాదారునికి పంపిణీ చేస్తాడు. అదేవిధంగా వ్యాపారస్తుడు తనకు రావలసిన నగదును ఎలక్ట్రానిక్ పద్ధతిలోనే బ్యాంకు ద్వారా పొందుతాడు.
11. అలాగే అనంతరం అనగా తర్వాత రోజు క్రెడిట్ కార్డు ద్వారా జరిగిన నగదు బదిలీ వ్యవహారాలు కూడా acquiring బ్యాంకు అందించడం జరుగుతుంది. అనంతరం acquiring బ్యాంకు ఈ సమాచారం ఆధారంగా వ్యాపారస్తునికి చెందవలసిన మొత్తం అతని ఖాతాకు ఎలక్ట్రానిక్ మార్గంలో అందజేస్తుంది.

## ప్రశ్నలు

### I. సంక్షిప్త సమాధాన ప్రశ్నలు

1. వసూలు బ్యాంకరు అనగానేమి?

2. చెల్లింపు బ్యాంకు చట్ట రక్షణఅనగానేమి?

3. చెక్కు క్రాసింగ్ రకములు వ్రాయుము.

4. బ్యాంకరు ఏ పరిస్థితులలో చెక్కులను అనాదరించవచ్చును

5. Holder in due course అనగానేమి?

### II. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1.వసూలు బ్యాంకరు యొక్క విధులు మరియు బాధ్యతల గురించి వివరించండి.

2.వసూలు బ్యాంకరుకుగల చట్టబద్ధమైన రక్షణ ఏది?చర్చించుము.

3. అన్యాక్రాంత యోగ్యత పత్రాల చట్టం (Negotiable Instruments Act) ప్రకారం చెల్లింపు బ్యాంకరు కు గల చట్ట రక్షణ ఏది?

4. ఎండార్స్ మెంట్ అనగానేమి? ఏమి వివిధ రకాల ఎండార్స్ మెంట్ లను చర్చించుము.

5. ఏ పరిస్థితులలో బ్యాంకులు చెక్కును నిర్ధారిస్తాడు.

6.బ్యాంకరు ఏ పరిస్థితులలో చెక్కులను అనాదరించవచ్చును.

7. .కాలక్రమ గ్రహీత అనగా ఎవరు? కాలక్రమ గ్రహీతకు ఉండే హక్కులు తెలియజేయండి?

REFERENCE:

1. Hawtrey, the Art of Central Banking, Sugustus M Kelley Publishers, 1970, New York.

2. Narendra Kumar, Bank Nationalism of India – A Symposium, Lalvani Publishing House, 1969, Mumbai.

3. Pal Panadlkar & N.C.Mehra, Rural Banking, National Institute of Bank Management, Mumbai.

4. Vasant Desai, Indian Banking-Nature and Problems, Himalaya Publishing House, Mumbai.

5. Benjamin H Bankhurt, Money Banking System, Times of India Press, Mumbai.

6. Charless L Prather, Money & Banking, Richard Inc., Illinois.

7. K P M Sundram and V L Varsheney, Banking Theory: Law & Practice.

8. A.V. Ranganadha Chary and Rudra Sai Baba, Banking Theory and Practice

9. Jagroop Singh and Seema and Ghosh , Banking Theory and Practice

10. Dr.P. Madhavi and Sri K.E. Prasad et.al, Vitta seevalu – Banaking, biimaa, Telugu Academy.

11. Banking Theory and Practice : KSR Publishers

12. B. Santhanam, Banking Theory, Law and Practice, Margam Publications.

13. Aryasri, Banking and Financial Systems

14. Vijaya Raghavan, Introduction to Banking

15. M.Y.Khan, Indian Financial System

16. Murthy & Venugopal, Indian Financial System

17. Www. Banking Theory and Practice.com